నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

సంపుటి 11 | సంచిక 115

సోమవారం | 19 ఫిబ్రవరి 2018 | విజయవాడ | పేజీలు 12+12 | వెల: రూ. 5.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిర రుతువు, ఫాల్గుణ మాసం, శుక్ల పక్ష తిథి : చవితి తె.3.44, ఉత్తరాభాద్ర మ.12.41, వర్జ్యం రా.12.44 నుంచి 2.20 వరకు,
రాహుకాలం: ఉ.7.30 నుంచి 9.00 వరకు; దుర్ముహూర్తం: మ.12.24 నుంచి 1.12 వరకు, తిరిగి మ.2.46 నుంచి 3.34 వరకు సూర్యోదయం : ఉ.6.45 గం; సూర్యాస్తమయం: సా. 6.16 గం.

సందర్శనం



తాజ్‌మహల్ ముందు భార్యా బిడ్డలతో కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో

ప్రారంభం



ముంబైలో రెండో ఎయిర్‌పోర్టుకు శంకుస్థాపన చేసిన సందర్భంగా మోడీ, విద్యాసాగర్‌రావు

విజయం



దక్షిణాఫ్రికాపై విజయానంతరం భారత ఆటగాళ్ల ఆనందం

చంద్రబాబు నిజం చెప్పాలి



- నాడు తీపి - నేడు చేదు
- టీడీపీ పై స్వరం పెంచుతున్న బీజేపీ నేతలు
- చంద్రబాబు చెప్పేవన్నీ అబద్ధాలేనన్న హరిబాబు, పురంధేశ్వరి
- బీటలు వారుతున్న టీడీపీ -బీజేపీ బంధం
- విజయవాడలో బీజేపీ నేతల సమావేశం

విజయవాడ,సూర్యప్రతినిధి: ఇటీవల కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టడంతో ఏపీలో రాజకీయాలు వెడెక్కాయి. ఏపీకి బడ్జెట్ కేటాయించడంలో అన్యాయం జరిగిందని ఏపీకి చెందిన రాజకీయ నాయకులు మూకుమ్మడి కంఠంతో ధ్వజమెత్తారు. నాడు తీపి నేడు చేదుగా టీడీపీ-బీజేపీ బంధం మారింది. అధికారపార్టీ టీడీపీ కూడా ఏపీకి బడ్జెట్ విషయంలో అన్యాయం జరిగిందని సీఎం చంద్రబాబు నాయుడు స్వరం పెంచగా, టీడీపీ ఎంపీలు పార్లమెంట్‌లో నిరసనలు,ధర్నాలు చేశారు. మార్చి 5లోపు ప్రత్యేకహోదా, ప్రకటన రాని సందర్భంలో రాజీనామాలు చేయడానికి సిద్దం అయ్యారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు హరిబాబు రాష్టానికి న్యాయం చేశామన్నారు. ఏపీ విభజనచట్టం 2014 అమలు చేయడంలో కేంద్రం చిత్తశుద్ధితో పని చేస్తోందని 10 ఏళ్ళ లోపు ఏపీ చట్టం కేంద్రం మాత్రం నాలుగేళ్లలో ఏపీ అభివృద్ధికి కృషి చేసిందని, ఏపీ విభజన చట్టం కేంద్రం రాష్ట్రానికి ఏమి ఇచ్చిందో యదార్ధంగా ఒప్పుకోవాలని, ప్రజలు యదార్ధాలు తెలుసుకో వాలని ఇంకా కేంద్రం నుంచి కావాలంటే అడుగుదామని అలాగే ఏపీ సర్కారు కేంద్రంతో సహకరించకుంటే ఏపీ అభివృద్ధి సాధ్యం అవుతుందా అని ఆయన ప్రశ్నించారు. ఏపీలో అభివృద్ధి సాధ్యమైందంటే మీడియా సమావేశంలో తెలిపారు. అదేవిధంగా మిగతా 6లో

జాగ్రోస్ పర్వతాల్లో కూలిన విమానం

ఇరాన్‌లో ఘోర దుర్ఘటన - 66 మంది మృతి

టెహ్రాన్ నుంచి యూసూజ్‌కు వెళుతున్న ఫ్లయిట్



టెహ్రాన్ : ఇరాన్‌లో ఆదివారం ఘోర ప్రమాదం జరిగింది. 66 మంది ప్రయాణికులతో రాజధాని టెహ్రాన్ నుంచి యాసూజ్ నగరానికి వెళుతున్న విమానం జాగ్రోస్ పర్వతాల్లో కుప్పకూలింది. ఈ ఘటనలో విమానంలో ప్రయాణిస్తున్న 66 మంది ప్రాణాలు కోల్పోయారు. ఏస్‌మ్యాన్ విమాన యాన సంస్థకు చెందిన విమానం 66 మందితో టెహ్రాన్ మిగతా 6లో

ఏపి బీజేపీ మంత్రుల రాజీనామా?



- బిజెపి పదాధికారుల సమావేశంలో సంచలన నిర్ణయాలు
- మిత్ర ధర్మానికి టిడిపి తూట్లు పొడిచింది
- ఎపిలో బిజెపిని ముద్దాయిని చేసింది
- టిడిపి వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి
- ఎపిలో ఉన్న రెండు మంత్రి పదవులకు రాజీనామా చేయాలని నిర్ణయం
- అధిష్ఠానం ఓకే చెప్పగానే స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా

7లో



బడ్జెట్‌లో బడుగులకు న్యాయం జరిగేనా?

బీసీల సబ్-ప్లాన్ అమలుకు నోచుకునేనా?

- ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న అధికారులు
- నవ్యాంధ్ర నిర్మాణానికి ప్రత్యేక నిధులు
- బీసీ సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ చూపేనా
- బడుగులకు బడ్జెట్‌పై ఎన్నో ఆశలు
- బీసీ సబ్‌ప్లాన్‌కు అదనపు నిధులు
- పదోసారి బడ్జెట్ పెట్టనున్న ఆర్థిక మంత్రి యనమల
- జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ల పెంపుపై చిత్తశుద్ధి లేదా?
- సుప్రీం ఆదేశాలు జారీ చేసినా సంకోచం ఎందుకు?
- అరకొర నిధులతో బీసీల సంక్షేమం ఎలా సాధ్యం?
- అధికారం చేపట్టి నాలుగేళ్లైనా బీసీల జనగణన ఎప్పటికి పూర్తవుతుంది?
- బిసి కార్పొరేషన్, ఫెడరేషన్ల పరిస్థితి ఏమిటి?



(అమరావతి నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి): నవ్యాంధ్రలో ఈ ఏడాది బడ్జెట్‌లోనైనా ఆశించిన ఫలితాలు దక్కుతాయా? లేదా? అని ఎదురుచూస్తున్నారు. కోట్ల రూపాయలను బడ్జెట్‌లో అంకెల రూపంలో ప్రకటిస్తు న్నా నిధుల విడుదల మాత్రం ఆచరణలో అమలు కాకపోవడంతో ఇప్పటికే బీసీలు ప్రభుత్వంపై ఆగ్రహంతో ఉన్నారు. మరోవైపు ఈ ఏడాది బడ్జెట్ తరువాత సార్వత్రిక ఎన్నికలకు సమయం సమీపిస్తున్న వేళ బడుగులను ప్రసన్నం చేసుకునేలా ప్రభుత్వం బీసీ సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతుందన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌ను 2018-19 ఆర్థిక



సంవత్సరానికి గాను ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు శాసనసభలో ప్రవేశపెట్టనున్నారు. నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో నూతనంగా నెలకొల్పిన శాసనసభలో తొలిసారి గత ఏడాది యనమల బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. యనమల బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం ఇది పదోసారి. గత ఆర్థిక సంవత్సరానికి రూ. 1,56,999.4 కోట్లతో బడ్జెట్‌ను రూపొందించారు. ఈఏడాది ఈ బడ్జెట్ అంచనాలు మరింత పెరిగే అవకాశాలున్నాయి. గత ఏడాది మొత్తం బడ్జెట్ రూ. 1,56,999.4 కోట్లు కాగా ఇందులో నిర్వహణ వ్యయం రూ. 31,087 కోట్లు, ఆర్థిక లోటు రూ. 23,054 కోట్లు, రెవెన్యూ మిగతా 6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

నాటకమంతా జైరాం రమేశ్‌దే

ఏపీ ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు



అమరావతి, సూర్య ప్రతినిధి : మాజీ కేంద్ర మంత్రి జైరాం రమేశ్‌పై ఆంధ్రప్రదేశ్ ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పోలవరం ప్రాజెక్టుపై జైరాం రమేశ్ చేసిన ఆరోపణలను యనమల ఖండించారు. తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని, ఆధారాలుంటే బయటపెట్టాలని సూచించారు. రాష్ట్ర విభజనలో జైరాం రమేశ్ ఆడిన డ్రామా ప్రజలు మరిచిపోలేదని, విభజన కపట నాటక సూత్రధారి ఆయనేనని దుయ్యబట్టారు. విభజన చట్టంలో మార్చలేనన్ని తప్పులు చేసి ఇప్పుడు మార్చండి అనడాన్ని తప్పుబట్టారు. కాంగ్రెస్ డ్రామాలు ఆడినందువల్లే రెండు తెలుగు రాష్ట్రాలలో ఆ మిగతా 6లో

అంతా ఇంతే!



ఎంచక్కా వర్మ తీసిన 'జీఎస్టీ' చూడొచ్చు సార్

పవన్‌కు జగన్ సవాల్

కేంద్రంపై అవిశ్వాసానికి టిడిపి మద్దతు ఇప్పించాలన్న వైఎస్ఆర్‌సిపి అధినేత

- టిడిపి అవిశ్వాస తీర్మానం పెడతామన్నా మద్దతు ఇస్తాం
- ఏప్రిల్ 6న వైసిపి ఎంపిల రాజీనామా
- మోసాలు, అబద్ధాలు చెప్పేవారికి ఓట్లు వేయకండి
- ప్రకాశం జిల్లాలో కరవు ప్రాంతాలను ప్రకటించడంలో ప్రభుత్వం వైఫల్యం
- అధికారంలోకి రాగానే రామాయపట్నం పోర్టు



(కందుకూరు, మేజర్‌న్యూస్) : అవిశ్వాసానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సిద్ధమని పవన్ కళ్యాణ్ చంద్రాబాబుతో మాట్లాడి అవిశ్వాసానికి వారి ఎంపిలచేత అవిశ్వానానికి సిద్దంగా ఉండేలా చేయగలారా అని వైకాపా అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత జగన్ ప్రశ్నించారు. ప్రకాశం జిల్లా కందుకూరు నియోజకవర్గంలో జరుగుతున్న ప్రజా సంకల్ప యాత్ర 91 వ రోజున కందుకూరుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో జగన్ చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్‌పై నిప్పులు చెరిగారు. జగన్ మాట్లాడుతూ ప్రత్యేక హోదా కోసం తమ పార్టీ ఎంపిల చేత రాజీనా మా చేయిస్తామని అందుకు మీపార్టీ ఎంపిల చేత రాజీనామాలు చేయిస్తారని చంద్రబాబును ప్రశ్నిస్తే ఆయన ముఖం చాటేశారని అన్నారు. పవన్‌కు మిగతా 6లో

రజనీ ఇంటికి కమల్

- కమల్‌ను ఆప్యాయంగా ఆహ్వానించిన రజనీకాంత్
- సినిమాలు, రాజకీయాల్లో మా ఇద్దరి దారులు వేరు
- ప్రజలకు మంచి చేయాలని రాజకీయాల్లోకి వస్తున్నాం : రజనీ
- తమిళనాడులో నా పర్యటనను ప్రారంభిస్తున్నట్టు రజనీకి చెప్పా: కమల హాసన్
- రజనీకాంత్ నివాసానికి వెళ్లిన కమలహాసన్
- నా పర్యటనకు ముందు అందరినీ ఓసారి కలవాలనుకున్నా
- అందుకే, రజనీని కలిశా ఆయన నా ప్రాణమిత్రుడు: కమల్



చెన్నై : తమిళనాడులో త్వరలో తన పర్యటన ప్రాంభించనున్న ప్రముఖ నటుడు కమలహాసన్ ఆదివారం రజనీకాంత్‌ను ఆయన నివాసంలో కలిశారు. తన నివాసానికి వచ్చిన కమల్‌ను ఆప్యాయంగా రజనీకాంత్ ఆహ్వానించారు. త్వరలో పర్యటన ప్రారం ంచనున్న కమల్‌ను రజనీ అభినందించారు. సమావేశానంతరం మీడియాతో రజనీ కాంత్ మాట్లాడుతూ, మిగతా 6లో

విభజన చట్టంలో ఉన్న హామీలన్నీ నెరవేరుస్తున్నాం

విజయవాడ, సూర్య ప్రతినిధి : విభజన చట్టంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామని, చట్టంలో చెప్పనివి కూడా కొన్ని చేశామని, అన్నీ చేసినా మాపై విమర్శలు చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, విశాఖ ఎంపీ హరిబాబు పేర్కొన్నారు. ఆదివారం విజయవాడలో బీజేపీ రాష్ట్రస్థాయి పదాధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న హరిబాబు మాట్లాడుతూ మనం ఏం చేశామో ప్రజలకు వివరించాల్సిన అవసరముందని, బీజేపీపై వస్తున్న విమర్శలకు గట్టిగా సమాధానం ఇవ్వాలని పార్టీ శ్రేణులకు సూచించారు. అలాగే పోర్టు, రైల్వేజోన్, ఉక్కు పరిశ్రమ ఏర్పాటును పరిశీలించాలని విభజన చట్టంలో ఉందని, చట్టంలో చెప్పిన విద్యాసంస్థలన్నీ ఏపీకి వచ్చాయన్నారు. రైల్వేజోన్ విషయంలో అభ్యంతరాలు వస్తున్నాయని, అభ్యంతరాలు తెలిపినవారితో కేంద్రం చర్చిస్తోందని హరిబాబు పేర్కొన్నారు. మెట్రో ప్రాజెక్టుల విషయంలో కేంద్రం సానుకూలంగా ఉందని, వ్యవసాయరంగానికి బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించారన్నారు. ఇబ్బందుల్లో ఉన్న రైతులను ఆదుకునేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్ని చర్యలు తీసుకుంటున్నారని, రెవెన్యూలోటు విషయంలో స్పష్టత లేదన్నారు. రెవెన్యూ లోటు భర్తీకి ఇప్పటివరకు రూ. 4వేల కోట్లు కేంద్రం ఇచ్చిందన్నారు. రెవెన్యూలోటుపై స్పష్టత రాగానే భర్తీ చేస్తామన్నారు. విభజన సమయంలో ఏపీ ప్రయోజనాల కోసం పోరాడింది బీజేపీనేనని, నాడు ఏం మాట్లాడని పార్టీలు ఇప్పుడు ప్రత్యేక హోదా అంటున్నాయని హరిబాబు అన్నారు. సమైక్య రాష్ట్రంలో హైదరాబాద్ కేంద్రంగానే అభివృద్ధి జరిగిందని, పాస్‌పోర్టు ఆఫీసు, దూరదర్శన్ ఏర్పాటూ అభివృద్ధేనా అని చులకనగా మాట్లాడటం శోచనీయమన్నారు. ఏపీకి వస్తే హక్కు, రాకుంటే మోదీ పాపం అన్నట్టు మాట్లాడటం సరికాదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమన్నారు. రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్రం సహకరిస్తుందన్నారు. హోదాతో వచ్చే ప్రయోజనాలన్నీ సమకూరుస్తూ ప్రత్యేక సాయం పేరుతో ఏపీకి కేంద్రం నిధులు ఇస్తోందన్నారు. పారిశ్రామిక రాయితీలిస్తున్నామని, ఈఏపీ ప్రాజెక్టులు ఆమోదిస్తు న్నామని హరిబాబు పేర్కొన్నారు. ఈ సమావేశంలో పురందేశ్వరి, మంత్రి కామినేని శ్రీనివాసరావు, ఎంపీ గోకరాజు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ్ వర్సెస్ కేటీఆర్

• సవాళ్లు- ప్రతి సవాళ్లు • వేడెక్కుతున్న రాజకీయ వాతావరణం • కాంగ్రెస్‌ను లక్ష్యంగా చేసుకుని కేటీఆర్ ఘాటైన విమర్శలు • దీటుగా తిప్పికొట్టే ప్రయత్నం చేస్తున్న ఉత్తమ్, పార్టీ నేతలు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: టీ–పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర మున్సిపల్, ఐటీశాఖల మంత్రి కేటీఆర్ అదను దొరికిందంటే ఢీ అంటే ఢీ అన్నట్లు మాటలయుద్ధంతో తలపడుతున్నారు. తరుచూ సవాళ్లు, ప్రతిసవాళ్లు చేసుకుంటూ రాజకీయవాతావరణాన్ని వేడెక్కిస్తున్నారు. ఇటీవల గద్వాల్‌లో ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ రానున్నా ఎన్నికల్లో మరోసారి టీఆర్ఎస్ అధికారం చేజిక్కించుకోవడం ఖాయమని పేర్కొన్నారు. అంతటితో అగకుండా రానున్నా ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ప్రస్తుతమున్న స్థానాల్లో గెలిస్తే చాలంటూ ఎద్దేవా చేశారు. టీ–పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ చెబుతున్నట్లుగా 70 స్థానాలు గెలిస్తే తాను రాజకీయసన్యాసం చేస్తానని, లేకపోతే ఉత్తమ్ రాజకీయసన్యాసం చేస్తారా? అంటూ సవాల్ విసిరారు. కేటీఆర్ సవాల్‌కు ఉత్తమ్ స్పందిస్తూ రానున్నా ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రాకపోతే, తాను మాత్రమే కాదని తన కుటుంబసభ్యులు కూడా రాజకీయసన్యాసం చేస్తారని, కేటీఆర్‌తో పాటు కేటీఆర్ కుటుంబసభ్యులంతా రాజకీయసన్యాసం చేసేందుకు సిద్ధమేనా? అంటూ ప్రతి సవాల్ విసిరారు. కేటీఆర్, ఉత్తమ్‌లు ఇప్పటికే పలు మార్లు సవాళ్లు, ప్రతిసవాళ్లు చేసుకోవడం పరిపాటిగా మారింది. ఉత్తమ్ సవాల్‌పై కొన్నాళ్లపాటు మౌనం వహించిన కేటీఆర్ ఇటీవల మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ తన రాజకీయజీవితాన్ని ఫణంగా పెట్టి సవాల్ విసిరితే, ఉత్తమ్ స్పందించలేదని విమర్శించారు. తాను సూటిగా విసిరిన సవాల్‌కు ఆయన కుటుంబం మాటున దాక్కుని స్పందించడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. కేటీఆర్ మరోమారు చేసిన సవాల్‌పై సీఎల్పీ ఉపనేత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందిస్తూ రానున్నా ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రాకపోతే ఉత్తమ్ మాత్రమే కాదని తాను రాజకీయసన్యాసం చేస్తానని అన్నారు. మండలి విపక్షనేత షబ్బీర్ అలీ సైతం రాజకీయ సన్యాసం చేయడానికి సిద్ధపడ్డారు. కేటీఆర్ తనదైనశైలిలో ప్రధానప్రతిపక్షంపై విరుచుకుపడుతూ, మరొకవైపు ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు కృషి చేస్తున్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే క్రమంలో ఆయన విపక్షాలపై చేస్తున్న విమర్శలు హాట్‌టాఫిక్‌గా మారుతున్నాయి. ముఖ్యంగా కాంగ్రెస్‌పార్టీపై కేటీఆర్ చేస్తున్న విమర్శలను ఆపార్టీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. బంగారు తెలంగాణ సాధించుకోవాలంటే కాంగ్రెస్‌ను పాతర వేయాల్సిందేనంటూ కేటీఆర్ చేసిన విమర్శలు సైతం పెద్ద దుమారాన్నే రేపాయి. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌పార్టీని ఎందుకు పాతర వేయాలో మంత్రి సమాధానం చెప్పాలంటూ ఆపార్టీ నేతలు డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌పార్టీని లక్ష్యంగా చేసుకుని మంత్రి కేటీఆర్

చేస్తున్న విమర్శలను ఉత్తమ్‌తోపాటు ఆపార్టీ నేతలు ఎప్పటికప్పుడు ధీటుగా తిప్పికొట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

బీసీలకు 50 శాతం సీట్లు కేటాయించాల్సిందే

• కాంగ్రెస్ వైపు ఇప్పుడిప్పుడే మొగ్గు చూపుతున్న బడుగులు • జనాభా దామాషా ప్రకారం బీసీలకు సీట్లు కేటాయిస్తే సరే • లేకపోతే రానున్న ఎన్నికల్లో తగిన సమాధానం చెప్పడం ఖాయం • అర్హులైన బీసీ నేతలకు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ, పార్లమెంట్ టికెట్లివ్వాలి

హైదరాబాద్, మేజర్‌న్యూస్: బడుగు, బలహీనవర్గాలను తమవైపు తిప్పుకోవడం ద్వారా రానున్నా ఎన్నికల్లో అధికారాన్ని చేజిక్కించుకోవాలని భావిస్తోన్న కాంగ్రెస్‌పార్టీ నాయకత్వం, బీసీలకు జనాభా దమాషా ప్రకారం సీట్లను కేటాయించాలన్న డిమాండ్ సర్వత్రా వినిపిస్తోంది. బీసీలకు కేవలం ఓటుబ్యాంకుగానే పరిగణించాలని చూస్తే, రానున్నా ఎన్నికల్లో బడుగులు సైతం ఆపార్టీకి తగినరీతిలో సమాధానం చెప్పే అవకాశాలున్నాయంటూ బీసీ సంఘాల నేతలు హెచ్చరిస్తున్నారు. ఇప్పుడిప్పుడే బీసీలు కాంగ్రెస్‌వైపు ఆకర్షితులవుతున్నారని, బడుగులను ఓటుబ్యాంకుగానే పరిగణించకుండా, రాజ్యాధికారంలో జనాభా ప్రాతిపదికన వారికి సమానమైన వాటా కల్పించేందుకు కృషి చేయాలని కోరుతున్నారు. ఇన్నాళ్లూ బీసీలను అన్ని రాజకీయపార్టీలు మోసం చేస్తూ వస్తున్నాయని, ఇకపై రాజకీయపార్టీలు చేసే మోసాన్ని సహించేందుకు బడుగులెంత మాత్రం సిద్ధంగా లేరంటున్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి డీసీసీ అధ్యక్షుడు క్యామ మల్లేశంకు ఇప్పటికే టికెట్ ఖరారు చేసినట్లుగా ప్రచారం జరుగుతోన్న నేపథ్యంలో, రానున్నా ఎన్నికల్లో అదే నియోజకర్గ టికెట్‌ను దక్కించుకునేందుకు మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చేస్తున్న ప్రయత్నాలు చూస్తుంటే, బీసీలకు మరోసారి అన్యాయం జరుగుతుందెమో నన్న ఆందోళన బడుగుల్లో వ్యక్తమవుతుందంటున్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ టికెట్‌ను తనదేనని



మల్‌రెడ్డి ఇప్పటికే ప్రచారం చేసుకుంటున్నారని, ఈ పరిణామాన్ని పార్టీ అగ్రనేతలు గమనించి, ముందస్తుగానే బీసీ నాయకుడైన మల్లేశంకు పార్టీ టికెట్ ఖరారు చేయాలని కోరుతున్నారు. బీసీ అభ్యర్థులు టికెట్లు ఆశిస్తున్న పలు నియోజకవర్గాల్లో అగ్రవర్గాలకు చెందిన నేతలు పార్టీ నాయకత్వం వద్ద తమకున్న పలుకుబడిని ఉపయోగించుకుని రానున్నా ఎన్నికల్లో టికెట్లు దక్కించుకునేందుకు పావులు కదుపుతున్నారని బీసీ సంఘాల నేతలంటున్నారు. డబ్బు, పలుకుబడికి లొంగిపోయి రానున్నా ఎన్నికల్లో బీసీ నేతలకు అన్యాయం చేయాలని చూస్తే, బడుగులు సహించే పరిస్థితి లేదన్నారు. రానున్నా ఎన్నికల్లో బీసీలకు 50 శాతం టికెట్లను కేటాయిస్తామని కాంగ్రెస్‌పార్టీ నాయకత్వం ముందస్తుగానే ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. బీసీలకు మెజార్టీ టికెట్లను కేటాయించడం ద్వారా రానున్నా ఎన్నికల్లో రాష్ట్ర జనాభాలో సగానికిపైగానున్న బడుగులను తమవైపు తిప్పుకోవచ్చునని సూచిస్తున్నారు. రానున్నా ఎన్నికల్లో టికెట్ల కేటాయింపులో బీసీలకు ఏపార్టీ పెద్దపీట వేస్తే, ఆపార్టీ వైపు బడుగులు మళ్లే అవకాశాలున్నాయని పేర్కొంటున్నారు. బీసీల్లోను రాజకీయచైతన్యం వెల్లివిరుస్తోందని, రానున్నా ఎన్నికల్లో అన్ని రాజకీయపార్టీలకు తమ రాజకీయచైతన్యాన్ని రుచిచూపించేందుకు రెడీ అవుతున్నారని బీసీ సంఘాల నేతలంటున్నారు. కాంగ్రెస్‌లో బీసీ నేతలకు కొదవ లేదని, అర్హత కలిగిన ప్రతి నాయకునికి టికెటిచ్చి ప్రోత్సాహించాలంటున్నారు. బీసీలను తమవైపు తిప్పుకుని ఓటుబ్యాంకుగా ఉపయోగించుని ఇంకా ఎంతోకాలం అగ్రవర్గాలు రాజ్యాధికారాన్ని చేజిక్కించుకోవాలని చూస్తే సహించేదిలేదని, రానున్నా ఎన్నికల్లో జనాభా ప్రాతిపదికపై టికెట్లు కేటాయించని ఏ రాజకీయపార్టీకైనా తగిన గుణపాఠాన్ని నేర్పేందుకు బడుగులు సిద్ధమవుతున్నారని బీసీ సంఘాల నేతలంటున్నారు.

సమరానికి రాములమ్మ 'సై'

• గులాబీ దళపతిపై పోటీ • కాంగ్రెస్ పార్టీ తరఫున బరిలోకి • సర్కారుపై సమరానికి సిద్ధం • విజయశాంతి




హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: సినిమాల్లో మధ్యతరగతి ప్రజల జీవితగాథలను తెరపైచూపెట్టి..బడుగు, బలహీనవర్గాల అభిమానాన్ని చూరగొన్న నటి విజయశాంతి ఎన్నికల బరిలోకి దిగేందుకు సై అంటోంది. గతంలో టీఆర్ఎస్‌పార్టీ తరపున మెదక్ పార్లమెంట్ నుంచి ఎంపీగా గెలిచిన రాములమ్మ(విజయశాంతి) చాలా గ్యాప్ తర్వాత మీడియా ముందుకొచ్చి ఎన్నికల సమరానికి సిద్ధం అంటూ ప్రకటించింది. ముఖ్యంగా గులాబీ బాస్‌పై సమరానికి కాలుదువ్వుతోంది. రాహుల్ ఆదేశిస్తే.. పార్టీ కోసం దేనికైనా సిద్ధమంటోంది. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా కేసీఆర్ పాలన సాగుతుందని... గులాబీ బాస్‌ను గద్దె దించేందుకు ఊరూరా తిరిగేందుకు కాలికి గజ్జకట్టుకొని ప్రచారం నిర్వహిస్తానని ప్రకటించింది. విజయశాంతి అలియాస్ రాములమ్మ. 20 ఏళ్ల రాజకీయ ప్రస్తానం పూర్తయిన సందర్భంగా... చాలారోజుల గ్యాప్ తర్వాత మీడియా ముందుకు వచ్చి వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తాననంటూ సంకేతాలు ఇచ్చారు. గత నెలలో ఆమే తన రాజకీయ జీవితం, ప్రస్తానంపై మీడియాకు స్పష్టం చేసిన విషయం తెలిసిందే !. ప్రస్తుత రాజకీయ పరిణామాలపై తనదైన శైలిలో స్పందించారు. ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వ తీరుతో పాటు ముఖ్యమంత్రి కేసీఆర్‌పైనే ఆమే గురిపెట్టారు. తెలంగాణ కోసం పోరాడిన తనకు ప్రస్తుత పాలన చూస్తుంటే బాధేస్తుందని, ప్రజాభిప్రాయానికి భిన్నంగా ప్రభుత్వం నడుస్తుందని ఆరోపించడంతో ఇక ఆమే కాంగ్రెస్‌పార్టీ నుంచి పోటీ చేస్తారని చెప్పకనే చెప్పారు. నాడు తెలంగాణ కోసం ఉద్యమించినవారిపై నిర్బంధాలు కొనసాగుతున్నాయని, ప్రభుత్వ తప్పులను ప్రశ్నిస్తున్నందుకే కోదండరామ్, మందకృష్ణ మాదిగలను అక్రమ అరెస్టులు చేస్తున్నారంటూ ఓ పక్క మాదిగలు, మరో పక్క మేధావులు, ప్రభుత్వ ఉద్యోగులను తమవైపు తిప్పుకొనే ప్రయత్నం చేశారు. ఉద్యమంలో కీలకభూమిక పోషించిన కోదండరామ్ రాష్ట్రంలో రైతుల సమస్యలు తెలుసుకునేందుకు పర్యటిస్తానని అందుకు అనుమతి ఇవ్వాలని కోరగా, అనుమతివ్వని సర్కార్... పవన్‌కల్యాణ్ టూర్‌కు ఎలా అనుమతిచ్చారని ప్రశ్నిస్తూ పవన్ ఆంధ్రప్రాంత నేత అని ప్రజల్లోకి తీసుకెళ్లారు. రాష్ట్రం బంగారు తెలంగాణ కాదు... కేసీఆర్ ఇత్తడి తెలంగాణగా మార్చారని నేరుగా గులాబిదళపతినే టార్గెట్ చేశారు.

పవన్‌పై రాములమ్మ ఫైర్ : సామాజిక న్యాయం కోసం పార్టీని స్థాపించాన ని, వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానంటూ ప్రకటించిన జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాన్‌ను సైతం రాములమ్మ టార్గెట్ చేశారు. పవన్‌కల్యాన్ పోటీ చేయడం అధికారపార్టీకి లాభం చేకూరుతుందన్న వాదనను ప్రజల్లోకి తీసుకెళ్లగలిగారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌తరపున పోటీ చేయడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల పర్యటన చేయాలని రాములమ్మ నిర్ణయించారు. అయితే కాంగ్రెస్‌పార్టీ జాతీయ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ ఆదేశం కోసం ఆమే ఎదురుచూస్తున్నట్లు సమాచారం. రాజీవ్‌గాంధీ నుంచి రాములమ్మకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన వెంటనే గాంధీభవన్ వేదికగా తెలంగాణ సర్కార్‌పై సమరం చేస్తారని ఆమే అనుచరులు పేర్కొంటున్నారు. రాములమ్మ తిరిగి రాజకీయ అరగ్రేటం చేస్తానని ప్రకటించడంతో టీఆర్ఎస్‌నేతల్లో ఆందోళన చెలరేగుతోంది.

జనంలోకి జనసేనాని

• మార్చి 14న గుంటూరులో జనసేన సభ?
• గుంటూరు నాగార్జున యూనివర్సిటీ వేదిక
• తెలుగు రాష్ట్రాల్లో పార్టీ పటిష్ఠతపై దృష్టి
• అసలు సిసలు రాజకీయానికి కార్యాచరణ

(అమరావతి నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి): సార్వత్రిక ఎన్నికలకు ఏడాది సమయం ఉండగానే జనంలోకి వెళ్లాలని జనసేన యోచిస్తోంది. వచ్చే మార్చి 14 నాటికి జనసేన పార్టీ ఆవిర్భవించి నాలుగేళ్లవుతుంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజల సమస్యలపై స్పష్టమైన విధివిధానాలతో ముందుకు వెళ్లాలని ఆ పార్టీ యోచిస్తోంది. తమ పార్టీ ఐదో వార్షిక ఆవిర్భావ వేడుకలను వచ్చే నెల 14వ తేదీన గుంటూరు జిల్లా నాగార్జున వర్సిటీ సమీపంలో నిర్వహించాలని పవన్ భావిస్తున్నారని సమాచారం. అయితే, ఈ సందర్భాన్ని ప్లీనరీ నిర్వహణ రూపంలో జరుపుకోవాలా లేక భారీ బహిరంగ సమావేశం ఏర్పాటుచేయాలా అనేదానిపై ఆయన ఇంకా నిర్ణయం తీసుకోలేదని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే భారీ బహిరంగ సభ ఏర్పాటుకే పవన్ ఎక్కువగా మొగ్గు చూపుతారని భావిస్తున్నారు. భిన్నమైన రాజకీయ సంస్కృతికి నాంది పలుకుతానంటున్న పవన్ కల్యాణ్ రాజకీయ పార్టీగా జనసేన నిలబడాలనుకుంటే ఇప్పటివరకూ తను చెప్పిన కొద్ది సిద్ధాంతాలను పక్కన పెట్టక తప్పదన్న అభిప్రాయానికి వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. జనసేనకు అండగా ఉండే వర్గాలకు ముందుగా భరోసా కల్పించడం, ఆ తర్వాత సీనియర్ రాజకీయ నేతలను పార్టీలోకి తీసుకుని, వారి సలహాలు, సూచనలతో ముందుకెళ్లడం కూడా పవన్ వ్యూహాల్లో భాగంగానే భావిస్తున్నారు. ఇదే నిజమైతే త్వరలోనే జనసేన పార్టీలో చేరికల పర్వం ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ప్లీనరీ తర్వాత జనసేన నుంచి అసలు సిసలు రాజకీయం వెల్లడయ్యే సూచనలున్నాయి. జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ రాజకీయాలపై పూర్తి స్పష్టత ఇస్తున్నారు. కొండగట్టు ఆలయం నుంచి రాజకీయ యాత్ర నిర్వహించారు. కొండగట్టు ఆంజనేయస్వామి తమ కుటుంబానికి ఇలవేల్పు అని, అక్కడ నుంచే .తాను యాత్రను ప్రారంభిస్తానని ఆయన తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లోని 42 నియోజకవర్గాల్లో ఆయన యాత్రను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఆయన రాజకీయ యాత్ర ఎలా చేస్తారనే దానిపై స్పష్టత రావడం లేదు. పాదయాత్ర నిర్వహిస్తారా ? లేక బస్సుయాత్ర చేస్తారా ? అనే దానిపై జనసేన వర్గాలు పెదవి విప్పడం లేదు. పాదయాత్ర చేస్తే చాలా ఇబ్బందులు ఉంటాయని, ఆయనను చూడడానికి తండోపతండాలుగా ప్రజలు వస్తారని, దీంతో శాంతిభద్రతల సమస్య ఉత్పన్నం అవుతుందని దీనికి పోలీసులు అనుమతి ఇవ్వరని ఆ వర్గాలు అంటున్నాయి. పాదయాత్ర కాకపోతే ఆయన బస్సుయాత్ర నిర్వహిస్తారని కూడా వారు చెబుతున్నారు. ఎన్నికలకు మరో ఏడాది మాత్రమే సమయం ఉన్న నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లో పార్టీని పటిష్టం చేసుకోవడంపైనే ఆయన దృష్టిసారించారు. పార్టీ స్థాపించి నాలుగు సంవత్సరాలు గడిచినా ఇంత వరకు దానిపై ఆయన పూర్తిగా



దృష్టిసారించలేదు. గత ఎన్నికల సమయంలో ఆయన టిడిపి, బిజెపి కూటమికి మద్దతు ప్రకటించి ఎన్నికల్లో పోటీ చేయకుండా దూరంగా ఉన్నారు. తాజాగా తమ పార్టీ రాబోయే ఎన్నికల్లో పోటీ చేస్తుందని ప్రకటించి తాను సీరియస్‌గా రాజకీయాల్లో కొనసాగబోతున్నట్లు చెప్పుకున్నారు. అయితే ఆ ప్రకటన చేసిన తరువాత కూడా ఆయన ప్రజల్లోకి పూర్తిగా వెళ్లలేదు. ప్రజాసమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం, ఆసమస్యల పరిష్కారం కోసం అప్పుడప్పుడూ పర్యటనలు చేస్తూ వచ్చారు. అయితే ఇప్పుడు ఇక పూర్తిగా తాను రాజకీయాల్లో నిమగ్నమవుతానని ప్రకటించారు. ఇటీవలే తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావును కలిసిన ఆయన తనకూ తెలంగాణలో బలం ఉందని, తమ పార్టీ ఇక్కడ కూడా పోటీ చేస్తుందని తెలిపారు. అందుకే ముందుగా తెలంగాణ ప్రాంతం నుంచి ఆయన యాత్రను ప్రారంభించారనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమైంది. కాగా ఇప్పటికే వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్ర పేరుతో పాదయాత్ర చేస్తూ ప్రజలను కలుస్తూ వారి సమస్యలను తెలుసుకుంటున్నారు. ఇప్పుడు పవన్ కూడా రాజకీయయాత్ర చేస్తే తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల హడావుడి మొదలైనట్లేనని చెప్పవచ్చు.

పవన్‌ను ప్రభుత్వాలు లైట్ తీసుకున్నాయా

జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ విధించిన డెడ్‌లైన్ నేటితో పూర్తయింది. కానీ అటు కేంద్రం నుంచి కానీ ఇటు రాష్ట్రం నుంచి కానీ ఎటువంటి స్పందన రాలేదు. దీంతో పవన్‌ను రెండు ప్రభుత్వాలు లైట్ తీసుకున్నాయన్న భావన వ్యక్తమవుతోంది. కేంద్రం నుంచి ఇప్పటిదాకా ఏపీకి వచ్చిన నిధులపై బీజేపీ, టీడీపీల్లో ఓ పార్టీ అబద్ధం చెబుతోందని పవన్ ఆరోపించారు. 15వ తేదీలోగా కేంద్రం, రాష్ట్రాలు తనకు లెక్కలిస్తే ప్రజలకు వాస్తవాలు వివరిస్తానని చెప్పారు. ఇక కేంద్రం నుంచి ఏపీకి వచ్చిన, రావాల్సిన నిధుల లెక్కలు తేల్చేందుకు జనసేన అధినేత పవన్ జాయింట్ ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి వచ్చిన నిధులు వాటిని ఎలా ఖర్చు చేశారన్న దానిపై సమగ్ర వివరాలను రాష్ట్ర ప్రభుత్వం తనకు ఇవ్వాలని పవన్ కోరారు. అలాగే కేంద్రం కూడా రాష్ట్రానికి ఇచ్చిన నిధుల వివరాలు ఇవ్వాలన్నారు. 15లోగా ఈ వివరాలు ఇవ్వాలని స్పష్టం చేశారు. ప్రభుత్వాలు స్పందించకపోతే ఏం చేయాలన్న దానిపై కార్యాచరణ రూపొందిస్తామని పవన్‌కళ్యాణ్ తెలిపారు. పవన్ గతంలో కూడా పోలవరం ప్రాజెక్టుపై శ్వేతపత్రం విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అయితే ప్రభుత్వం మాత్రం ఆ విషయాన్ని పట్టించుకోలేదు. వెబ్సైట్‌లో అన్ని వివరాలు ఉన్నాయని కావాలంటే చూసుకోవచ్చని సూచించింది. తాజాగా ఏపీ మంత్రి దేవినేని సైతం ప్రెస్‌మీట్ పెట్టి ఇదే విషయాన్ని చెప్పారు. అయితే ఎంత వెతికినా ఆ వివరాలు దొరకలేదని పవన్ విమర్శించారు. అప్పుడు ఇవ్వని వాళ్లు ఇప్పుడు కూడా ఇస్తారన్న నమ్మకం తనకు లేదని అన్నారు. అయినా రాష్ట్ర ప్రభుత్వం తలుచుకుంటే రెండు గంటల్లో వివరాలు ఇవ్వగలరన్నారు. జాయింట్ ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ ఏర్పాటులో భాగంగా ఇప్పటికే ఉండవల్లి అరుణ్‌కుమార్, జయప్రకాశ్ నారాయణతో పవన్ సమావేశమయ్యారు. ఈ క్రమంలో సీపీఎం నేత మధు, సీపీఐ నేత రామకృష్ణతో కూడా పవన్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపకుడు జయప్రకాశ్ నారాయణ, మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ పాల్గొన్నారు. నిధుల లెక్కలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించని నేపథ్యంలో భవిష్యత్ కార్యాచరణపై ఏం చేయాలనేది పవన్ ఆలోచిస్తున్నారు.

చంద్రబాబును విమర్శించే స్థాయి వీర్రాజుకు లేదు

ఏపీ రోడ్లు భవనాల శాఖ మంత్రి అయ్యన్నపాత్రుడు



కాకినాడ, సూర్య ప్రతినిధి : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని విమర్శించే స్థాయి బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజుకు లేదని రాష్ట్ర మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ రాష్ట్రం గురించి ఆలోచించే వ్యక్తి అని, కానీ ఆయన కాంగ్రెస్‌తో చర్చలు జరపడం శోచనీయమన్నారు. రాష్ట్రాన్ని తగులబెట్టినవారితో చర్చలు జరపడమేంటి అని అయ్యన్నపాత్రుడు అన్నారు. అలాగే వచ్చే ఎన్నికలకు బీజేపీతో కలిసే వెళ్లాలని భావిస్తున్నామని, ఏపీకి ప్రధానమంత్రి నరేంద్రమోదీ తిరుపతిలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని మంత్రి కోరారు.

ఏపీకి ప్రత్యేక హోదా రాదు... ప్యాకేజ్ వస్తుంది

★వైసీపీ రాజీనామాల డ్రామా ఆడుతోంది
★అవి ఆమోదం పొందే లోపే ఎన్నికల కోడ్ వస్తుంది
★వైసీపీ తమ ఎంపీలతో ఈరోజే రాజీనామా చేయించాలి
★టీడీపీ అనంతపురం ఎంపీ జేసీదివాకర్‌రెడ్డి



అనంతపురం,సూర్యప్రతినిధి: ఏపీకి ప్రత్యేక హోదా రాదని, కేవలం ప్రత్యేక ప్యాకేజ్ మాత్రం వస్తుందని టీడీపీ ఎంపీ జేసీ దివాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, వైసీపీ నేతలపై ఆయన విమర్శలు గుప్పించారు. తమ ఎంపీలతో రాజీనామా చేయిస్తామంటూ వైసీపీ డ్రామాలు ఆడుతోందని, ఒకవేళ వారు రాజీనామాలు చేసినా, అవి ఆమోదం పొందే లోపే ఎన్నికల కోడ్ వస్తుందని అన్నారు. ప్రత్యేక హోదాపై జగన్ డ్రామాలాడు తున్నారని మండిపడ్డారు. సీఎం చంద్రబాబు ఏ నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటామని అన్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా రాదని, కేవలం ప్రత్యేక ప్యాకేజీ మాత్రమే వస్తుందని దివాకర్‌రెడ్డి పేర్కొన్నారు. వైసీపీ ఎంపీలు రాజీనామా పేరుతో డ్రామాలు ఆడుతున్నారని ఆయన విమర్శించారు.

రాష్ట్రాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



ఆదిలాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తూ.. బంగారు తెలంగాణ దిశగా ముందుకు సాగుతుందని రాష్ట్ర అటవీ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్న తెలిపారు. జిల్లాలోని జైనథ్ మండలం బాలాపూర్ గ్రామంలో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని రాష్ట్ర అటవీ శాఖా మంత్రి జోగు రామన్న ఆదివారం ప్రారంభించారు. బాలాపూర్‌లో రూ. 13లక్షలతో నూతనంగా పంచాయతీ భవనాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మంత్రి రామన్న మాట్లాడుతూ... టీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో నేడు తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నట్లు జోగు రామన్న తెలిపారు

అన్ని పార్టీలు ముందుకు రావాలి

ఎన్.రఘువీరారెడ్డి



విజయవాడ, మేజర్‌న్యూస్: బడ్జెట్ సమావేశాల్లోగా ఏపీ హక్కులు సాధించుకోవాలని ఏపీ పీసీసీ చీఫ్ రఘువీరా రెడ్డి అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ భేషజాలకు పోకుండా రాష్ట్ర ప్రయోజనాల కోసం అన్ని రాజకీయ పార్టీలు ముందుకు రావాలన్నారు. మార్చి 2న జాతీయ రహదారుల దిగ్బంధం చేస్తామని, మార్చి8న చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని చేపడతామని రఘువీరా తెలిపారు

ముందస్తు ఎన్నికలు తథ్యం



హైదరాబాద్, మేజర్‌న్యూస్: దేశంలో, రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలు వచ్చే అవకాశముందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ పాలనలో మతతత్వ శక్తులు చెలరేగిపోతున్నాయని తెలిపారు. అందుకోసం దేశంలోని ఎర్రజెండాలన్నీ ఏకం కావాలని చాడ వెంకట రెడ్డి అన్నారు. రాబోయే ఎన్నికల్లో అడ్డదారిలో గెలిచేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆయన మండిపడ్డారు. త్రిపురలో కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు బీజేపీ కుట్ర చేస్తోందన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ మాటల గారడి తప్ప చేతల ప్రభుత్వం లేదని విమర్శించారు. త్వరలో తెలంగాణ జేఏసీ, సీపీఐ ఒక అవగాహనకు వచ్చే అవకాశముందని చాడ వెంకట రెడ్డి చెప్పారు.

కేంద్ర మంత్రితో నాయిని భేటీ

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః కేంద్రమంత్రి అనంత్‌కుమార్ హెగ్డేను రాష్ట్ర హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి కలిశారు. ఆదివారం నగరంలోని నోవాటెల్‌లో వీరి భేటీ జరిగింది. ఈ సందర్భంగా కార్మికశాఖ బలోపేతానికి తీసుకున్న చర్యలను నాయిని కేంద్రమంత్రికి వివరించారు. దీనిపై కేంద్రమంత్రి స్పందిస్తూ.. రాష్ట్ర పారిశ్రామిక శిక్షణ సంస్థ సమర్థవంతంగా పనిచేస్తోందని తెలిపారు. పారిశ్రామిక శిక్షణ కేంద్రానికి సహాయం చేసేందుకు కేంద్రం సిద్దంగా ఉన్నట్లు అనంత్ కుమార్ హెగ్డే వెల్లడించారు.

సికింద్రాబాద్‌లో నిర్భయ తరహా ఘటన

• జవాన్ కుమార్తెపై అత్యాచారం • ఫిర్యాదు చేసి రెండుమాసాలైన నిందితుడిని పట్టుకోని పోలీసులు

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: సికింద్రాబాద్ తిరుమలగిరిలో దారుణం జరిగింది. స్నేహితుని వద్దకు వెళ్లి తిరిగి ఇంటికి వెళ్తున్న మైనర్ బాలికపై గుత్తుతెలియని వ్యక్తి కిరాతకంగా దాడి చేసి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. పదో తరగతి చదువుతున్న మిలటరీ జవాను కుమార్తె అమ్ముగూడ వద్ద స్నేహితుడిని కలిసి రైలు పట్టాల సమీపం నుంచి వెళ్తుండగా గుర్తు తెలియని వ్యక్తి బాలికను అడ్డగించి బెదిరించాడు. అనంతరం చెట్ల పొదల్లోకి లాక్కెళ్లాడు. అరవకుండా నోట్లో గుడ్డలు కుక్కి కర్రతో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన బాలికపై అత్యాచారం జరిపి పరారయ్యాడు. తీవ్రంగా గాయపడిన బాలికను గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో వారు ఘటనాస్థలానికి చేరుకుని బాధితురాలిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. బాధితురాలు కలవడానికి వెళ్లిన స్నేహితుడే ఈ దారుణానికి ఒడిగట్టాడా? లేక ఎవరైనా బాలిక కదలికలు గమనించి అత్యాచారం చేశారా? అన్న కోణాల్లో పోలీసులు విచారణ జరుపుతున్నారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. అయితే సంఘటన జరిగి రెండు నెలలు కావస్తున్నా నిందితుడిని పట్టుకోవడంతో పోలీసులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. పోలీసులు మాత్రం నిందితుడి కోసం తీవ్రంగా గాలిస్తున్నట్టు చెబుతున్నారు.

హోదా పేరుతో నాటకాలు వద్దు

విజయవాడ, సూర్య ప్రతినిధి : ప్రత్యేక హోదా విషయంలో ఇంకా ముసుగు లో గుద్దులాట కుదరదని సీపీఎం నేత మధు అన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా కోసం ఆదివారం విజయవాడలో రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతోంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విషయంలో పార్టీలకతీతంగా అందరం కలిసి ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారని, చంద్రబాబుకు హోదాపై చిత్తశుద్ధి ఉంటే ఆయన పిలిస్తే తామంతా వస్తామని అన్నారు. ఇది సీఎం సొంత వ్యవహారం కాదని, రాష్ట్రానికి సంబంధించినదని మధు పేర్కొన్నారు. మరో స్వతంత్ర్య పోరాటానికి సిద్ధమని టీడీపీ చెబుతోందని, మరో దొంగ నాటకం ఆడుతోందని ఆయన విమర్శించారు. కేంద్రానిదో నాటకం, రాష్ట్ర ప్రభుత్వానిదో నాటకమని ఆయన తీవ్ర స్థాయిలో దుయ్యబట్టారు. బడ్జెట్ సమావేశాలలోపు హోదాను సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రత్యేకహోదా పోరాటంలో కలిసి రానివారంతా ద్రోహులేనని చలసాని శ్రీనివాస్ అన్నారు. తమతో కలిసి రాకపోతే ఏ పార్టీ అయినా భూస్థాపితమవుతుందని ఆయన అన్నారు. ఏపీకి ఏమేం కావాలో చంద్రబాబుకు తప్ప అందరికీ స్పష్టత ఉందని సీపీఐ నేత రామకృష్ణ అన్నారు. ఏపీకి జరిగిన అన్యాయంపై అంతిమ పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వామపక్ష నేతలు, పీసీసీ చీఫ్ రఘువీరా, వైసీపీ నేతలు మల్లాది విష్ణు, పార్థసారథి, తులసి రెడ్డి, కొణతాల రామకృష్ణ, జనసేన పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి సేవలో న్యాయమూర్తులు

తిరుమల,సూర్యబ్యూరో: తిరుమల శ్రీవారిని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగోయ్, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దుర్గాప్రసాద్ దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం వీఐపీ ప్రారంభ దర్శన సమయంలో ఆలయానికి చేరుకున్న న్యాయమూర్తులకు తిరుమల,తిరుపతి అధికారులు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనం పలికి శేషవస్త్రంతో సత్కరించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

ఎర్రజొన్నలు కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం రెడీ

- 19 నుంచి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం
- మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్లు చేపట్టనున్న సర్కార్
- తొలి దశ ఐదు కొనుగోలు కేంద్రాలు
- అవసరమయితే మరిన్ని కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- ఎంపీ కవిత చొరవతో కొనుగోళ్లకు సర్కార్ ఓకే
- సమీక్షించిన మంత్రులు పోచారం, హరీష్‌రావు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : నిజామాబాద్ జిల్లాలో ఎర్ర జొన్న రైతుల నిరసనపై రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. నిజామాబాద్ ఎంపీ కవిత చొరవ తీసుకుని ఎర్రజొన్నకు మద్దతు ధర కల్పించేందుకు చర్యలు తీసుకోవడంతోపాటు, మార్కెటింగ్ శాఖ ద్వారా కొనుగోళ్లు చేపట్టేలా ప్రభుత్వాన్ని ఒప్పించడంలో సక్సెసయింది. ఎర్రజొన్న రైతుల ఆందోళన గురించి తెలుసుకున్న మార్కెటింగ్‌శాఖ మంత్రి హరీష్ రావు వెంటనే ఆర్మూర్‌కు వెళ్లి పరిస్థితి సమీక్షించి, కొనుగోళ్లకు చర్యలు తీసువాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ నెల 19 నుంచి మార్క్‌ఫెడ్ ద్వారా ఎర్రజొన్నలు కొనుగోళ్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ఎర్రజొన్న కొనుగోలు విధివిధానాలపై రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, శనివారం తన చాంబర్‌లో ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పోచారం మాట్లాడుతూ రాష్ట్రంలోని మూడు జిల్లాల్లో ఎర్రజొన్న పంటను సాగు చేస్తున్నారని తెలిపారు. ఈ ఏడాది 50 వేల ఎకరాల్లో ఎర్రజొన్న సాగు అయ్యిందన్న ఆయన, క్వింటాల్ రూ.2300 మద్దతు ధర ఇచ్చి, ఈనెల 19 నుంచి కొనుగోలుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తొలి దశలో ఐదు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్న మంత్రి, అవసరమయితే మరిన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. నిజామాబాద్, ఆర్మూర్, వేల్పూర్, కమ్మర్‌పల్లి, బాల్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మార్కెట్‌కు ఎర్రజొన్నను తెచ్చే రైతులకు టోకెన్ పద్ధతి అమలు చేస్తున్నామని, ఏఈవోలు గ్రామాల్లో ఎర్రజొన్న పంటను పరిశీలిస్తారన్నారు. విస్తీర్ణం, దిగుబడి ఆధారంగా టోకెన్లు జారీ చేస్తారని, రైతులు ఆధార్, బ్యాంకు ఖాతా వివరాలు అధికారులకు తెలియజేయాలని సూచించారు. మధ్యవర్తులు, బ్రోకర్లను రైతులు నమ్మొద్దని, పాత నిల్వలు అమ్మేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిజామాబాద్ జిల్లా కలెక్టర్ తో పాటు వ్యవసాయ కమిషనర్, మార్కెటింగ్ డైరెక్టర్, మార్క్‌ఫెడ్ ఉన్నతాధికారులు ప్రత్యేకంగా సమావేశం కావాలన్నారు. ఎర్రజొన్న రైతులకు గుర్తింపు కార్డులను జారీ చేయాలని అధికారులకు చెప్పారు. నిజమైన రైతుల నుంచే ఎర్రజొన్నలు కొనుగోలు చేయాలని మంత్రి ఆదేశించారు. ఎకరానికి 12 క్వింటాళ్ళకు మించి ఎర్రజొన్నను మార్కెట్ కు తెచ్చే వారిపై నిఘా పెట్టాలని మంత్రి హరీష్‌రావు, మార్కెటింగ్ అధికారులకు సూచించారు. కొన్న సరుకుకు ఇచ్చే డబ్బును నేరుగా రైతు అకౌంట్‌లో జమ చేయాలన్నారు. ఒక్క పైసా కూడా దుర్వినియోగం కాకుండా చూడాలన్నారు. కొనుగోలుతో పాటు నిల్వ, ఎగుమతి, అమ్మకాలు వంటి తదితర అంశాలపై ముందుగానే చర్యలు చేపట్టాలన్నారు. రైతన్నకు నష్టం రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

బయటి ప్రాంతాలనుంచి నిజామాబాద్ జిల్లాలోకి ఎర్రజొన్నలు రాకుండా కట్టడి చేయాలని మంత్రి హరీష్ రావు అధికారులను ఆదేశించారు. తూప్రాన్, మేడ్చల్, రామాయంపేట వంటి చోట్ల కోల్డ్ స్టోరేజ్ లలోని నిల్వల వివరాలు సేకరించాలన్నారు. ధర పెరిగినప్పుడు అమ్మేందుకు కొందరు దళారులు కోల్డ్ స్టోరేజ్ లలో నిల్వచేసి ఉంటారన్న అభిప్రాయాన్ని మంత్రి వ్యక్తం చేశారు. అలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మరోవైపు అవకతవకలు, అక్రమాలకు పాల్పడే అధికారులు, సిబ్బందిపై కఠినచర్యలు తీసుకోవాలన్నారు. ఇక నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సాగుచేస్తున్న పంటలు, వస్తున్న దిగుబడి, వాటికి మార్కెట్ లో లభించే ధరలు, ఎగుమతి అవకాశాలపై పరిశోధన జరపాలని మంత్రి హరీశ్ రావు అధికారులను అదేశించారు.

క్వింటాక్‌కు 2300 ధరపై అసంతృప్తి

క్వింటాల్ ఎర్రజొన్నలకు 2300 రూ.లు చెల్లించి మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం పట్ల రైతు జేఏసీ నేతలు అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. ఎర్రజొన్న రైతులకు ఈధర ఏకరంగాను గిట్టుబాటు కాదని చెబుతున్నారు. మద్దతు ధరప్రకటించే వరకూ ఆందోళనలు కొనసాగిస్తామని చెబుతున్నారు. అదేసమయంలో క్వింటాల్ 2300 ధరకు రైతులేవరు తమ ధాన్యాన్ని విక్రయించవద్దని సూచిస్తున్నారు.

నేడు ఏలూరుకు సీఎం పర్యటన



ఏలూరు,సూర్యబ్యూరో: ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు ఏలూరుకు రానున్నారు. సోమవారం ఉదయం 9.50 గంటలకు హెలీకాప్టర్‌లో పోగొండ రిజర్వాయర్ ప్రాంతానికి చేరుకుంటారు. 10 గంటలకు ప్రాజెక్టును ప్రారంభిస్తారు. అనంతరం 10.30 గంటలకు హెలీ కాప్టర్‌లో బయలుదేరి 10.45 గంటలకు పోలవరం చేరుకుంటారు. 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ప్రాజెక్టు నిర్మాణ పనులను పరిశీలించి అధికారులతో సమీక్షిస్తారు. అనంతరం హెలీకాప్టర్‌లో బయలుదేరి విజయవాడ వెళతారు.

కమిషన్ల కోసం చంద్రబాబు పోలవరం చేపట్టారు

కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్



తిరుపతి, మేజర్‌న్యూస్: విభజన చట్టానికి వ్యతిరేకంగా ఏపీ ప్రభుత్వం నడుస్తోందని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ ఆరోపించారు. సీఎం చంద్రబాబు పలుమార్లు ఢిల్లీకి వెళ్లొచ్చినా సాధించింది మాత్రం శూన్యమని ఎద్దేవా చేశారు. తిరుపతిలో ఆదివారం జైరాం రమేష్ మీడియాతో మాట్లాడారు. పోలవరం విషయంలో సెక్షన్ 90ని ఏపీ అమలు చేయడం లేదని తెలిపారు. ఏపీ విభజన చట్టంలో పోలవరం ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వమే నిర్మించాలని ఉందని స్పష్టం చేశారు.. కమీషన్ల కోసం చంద్రబాబు పోలవరం ప్రాజెక్టు పనులు చేపట్టారని మండిపడ్డారు. నాలుగేళ్లలో ఏపీ సీఎం చంద్రబాబు 29సార్లు ఢిల్లీకి వెళ్లొచ్చారు కానీ ఆయన సాధించింది మాత్రం శూన్యమని జైరాం రమేష్ విరుచుకుపడ్డారు. కేంద్రంతో సీఎం చంద్రబాబు నాయుడు ఎందుకు పోరాడలేకపోతున్నారని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టు ఒక అవినీతి ప్రాజెక్టుగా మారిందని ఆయన పేర్కొన్నారు. సీఎం చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే బీజేపీతో తాడోపేడో తేల్చుకోవాలని జైరాం రమేష్ సూచించారు. టీడీపీ అంటే తెలుగు డ్రామా పార్టీ అని ఇటీవల విమర్శించిన జైరాం రమేష్ రాష్ట్ర విభజన సమయంలో కడపలోని స్టీల్ ప్లాంట్, వైజాగ్‌లో పెట్రోలియం యునివర్శిటీ, రాజధాని నిర్మాణానికి నిధులు ఇవ్వాలని విభజన చట్టంలో పేర్కొన్నట్లు మరోసారి గుర్తుచేశారు.

పోలవరం పూర్తి చేస్తుంటే జైరాం రమేష్ ఓర్చుకోలేక పోతున్నారు

మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



అమరావతి,సూర్యబ్యూరో: రాష్ట్ర ప్రభుత్వం పోలవరం పూర్తి చేస్తుంటే జైరాం రమేష్ ఓర్చుకోలేక పోతున్నారని మంత్రి దేవినేని ఉమ అన్నారు. ఆదివారం మంత్రి ఉమా మాట్లాడుతూ పోలవరంపై నాలుగేళ్లుగా మాట్లాడని జైరాం రమేష్. ఇప్పుడెందుకు రాళ్లు వేయటం ప్రారంభించారని ఆయన ప్రశ్నించారు. విభజన చట్టాన్ని రూపొందించిన జైరాం రమేష్.. ముంపు మండలాలను ఏపీలో ఎందుకు కలపలేదన్నారు. ప్రాజెక్టుపై సవరించిన అంచనాలను ఇప్పటికే కేంద్రానికి పంపామని, పోలవరాన్ని పూర్తి చేయాలన్న ధ్యేయంతో పనిచేస్తున్నామన్నారు. ఇప్పటివరకు రూ. 2,221 కోట్ల బిల్స్ కేంద్రానికి పంపాని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటికైనా జైరాం రమేష్ వాస్తవాలు తెలుసుకోవాలన్నారు.

విభజన చట్టాన్ని అమలు చేయడంలో బీజేపీ అలసత్వం


- రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు
- ఉప ఎన్నికలు రావని తెలిసే వైసీపీ రాజీనామాల డ్రామా
- కేంద్రంపై ఒత్తిడి పెంచుతున్నాం
- ఏపీ మునిసిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ



నెల్లూరు,సూర్యబ్యూరో: ఉపఎన్నికలు రావని తెలిసే వైసీపీ రాజీనామాల డ్రామా ఆడుతోందని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ఆదివారం ఆయన నెల్లూరులో విలేకరులతో మాట్లాడుతూ విభజన చట్టం ఆమోదానికి సహకరించిన పార్టీలు నేడు అదే విభజన చట్టాన్ని అమలు చేయటం లేదని మంత్రి అన్నారు. వైసీపీ రాజీనామాలు అంతా ఓ నాటకం అన్నారు. అలాగే రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదన్నారు. బీజేపీ, వైసీపీపై ఏపీ మంత్రి నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. విభజన చట్టం ఆమోదానికి సహకరించిన పార్టీ, చట్టాన్ని అమలు చేయడంలో అలసత్వం చూపడం దారుణమని, బీజేపీ తమ మిత్రపక్షమైనా, రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని మంత్రి స్పష్టం చేశారు. ఏపీకి న్యాయం జరుగుతుందని చివరి బడ్జెట్ వరకు ఎదురుచూశామని, అయినా ఫలితం లేదని, అందుకే, కేంద్రంపై ఇప్పుడు ఒత్తిడి పెంచుతున్నామని అన్నారు. మధ్యంతర ఎన్నికలు రావని తెలిసే పిల్ల కాంగ్రెస్ రాజీనామా డ్రామాలు ఆడుతోందని, వైసీపీ నిజాయతీగా వ్యవహరించకపోతే ఈసారి ప్రతిపక్ష హోదా కూడా దక్కదని విమర్శలు గుప్పించారు.

పురుషోత్తమ్‌రెడ్డిపై ఎఫ్ఐయూ అస్త్రం

- కేంద్ర ఆర్థికశాఖ సహకారం కోరనున్న ఏసీబీ అధికారులు
- యాదవ్‌రెడ్డి కార్లు... ఆస్తులపై ఆరా



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: అవినీతి, అక్రమాదాయం కేసులో అరెస్టయిన హెచ్ఎండీఏ ప్రణాళిక విభాగం అధికారి పురుషోత్తమ్‌రెడ్డి అక్రమాలపై ఏసీబీ అధికారులు కొత్త అస్త్రాలను ప్రయోగించనున్నారు. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారన్న ఆరోపణలకు సాక్ష్యాలు, రుజువులు సంపాదించేందుకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ సహకారం కోరనున్నారు. కేంద్ర ఆర్థికశాఖలో కీలక విభాగం ఫైనాన్సియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ (ఎఫ్.ఐ.యూ) అధికారులను సంప్రదించి పురుషోత్తమ్‌రెడ్డి ఆర్థిక లావాదేవీల వివరాలను అధికారికంగా తెలుసుకోనున్నారు. పదమూడేళ్ల క్రితం ప్రారంభమైన ఈ విభాగం అవినీతి అధికారులు, ఆదాయపు పన్ను ఎగవేసే అక్రమార్కుల వివరాలను సేకరించి వారికి చట్టపరంగా శిక్షలు పడేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సహకరిస్తోంది. ఇక పురుషోత్తమ్‌రెడ్డి స్థిరాస్తి సంస్థల్లో రూ.కోట్లలో పెట్టిన పెట్టుబడులు, కుమార్తె వివాహానికి రూ.లక్షల విలువైన వజ్రాలు, బంగారు ఆభరణాలను పురుషోత్తమ్‌రెడ్డి కొనుగోలు చేశారు. వీటన్నింటినీ కొనుగోలు చేసేటప్పుడు పాన్‌కార్డు ఉపయోగించారా? లేదా? అనేది తెలుసుకోవడానికి ఎఫ్ఐయూకు సమాచారం ఇస్తే సరిపోతుంది. పురుషోత్తమ్‌రెడ్డి కుటుంబ సభ్యులు, ఆయన బినామీల పాన్‌కార్డు నంబర్లను ఎఫ్ఐయూ విభాగానికి పంపితే రూ.10 లక్షలు ఆపై నగదు లావాదేవీలు జరిపినా, దేశవ్యాప్తంగా ఎక్కడి నుంచైనా అంతర్జాలం ద్వారా నగదు బదిలీ చేసినా ఆ విభాగం పరిశోధించి మొత్తం వివరాలు తెలువుతుంది.

ఖరీదైన కార్లెక్కడివి?: పురుషోత్తమ్‌రెడ్డి బినామీలు యాదవ్‌రెడ్డి, నిషాంత్ రెడ్డిల విచారణ రెండోరోజూ కొనసాగింది. వీరిద్దరినీ విచారించే ముందే ఏసీబీ అధికారులు సమాచారాన్ని సేకరించినట్లు సమాచారం. ముఖ్యంగా యాదవ్‌రెడ్డి స్థిర చరాస్తులకు సంబంధించిన అంశాలను ప్రశ్నించినట్లు సమాచారం. శ్రీ సాయి హరిహర ఎస్టేట్స్ లిమిటెడ్ పేరుతో యాదవ్‌రెడ్డి మూడు కార్లను కొనుగోలు చేశారు. మూడు నెలల క్రితం రూ.36.50 లక్షలతో ఫార్చ్యూనర్ కారు, గతేడాది ఫిబ్రవరిలో రూ.11.22 లక్షలతో ఫోక్స్‌వ్యాగన్ కారు, నాలుగేళ్ల క్రితం రూ.52 లక్షల విలువైన బీఎండబ్ల్యూ కారును కొన్నట్లు ఏసీబీ అధికారులు వివరాలు సేకరించారు. ఈ మూడు కార్లను స్థిరాస్తి వెంచర్ల విక్రయం ద్వారా కొనుగోలు చేశారా? లేక పురుషోత్తమ్‌రెడ్డి పెట్టుబడులను మళ్లించి కొన్నారా? అని ప్రశ్నించినట్లు సమాచారం. దీంతోపాటు యాదవ్‌రెడ్డి పేరు మీద ఉన్న స్థిరచరాస్తుల వివరాలను అడిగినట్లు తెలిసింది. తార్నాకలోని ఓ వాణిజ్య సముదాయంలో 70 శాతం యాదవ్‌రెడ్డిదేనన్న ఆరోపణల నేపథ్యంలో వాటి యజమానుల వివరాలను కోరినట్లు సమాచారం. శ్రీ సాయి హరిహర ఎస్టేట్స్‌లో భాగస్వాములు, లాభనష్టాల వివరాలను అడిగినట్లు తెలిసింది. విచారణ అనంతరం ఏసీబీ అధికారులు వీరిని శనివారం సాయంత్రం చంచల్‌గూడ జైలుకు తరలించారు.

కోమరం భీమ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎంపీ నగేష్

కుమ్రం భీం, మేజర్‌న్యూస్: గిరిజన సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని టీఆర్ఎస్ ఎంపీ నగేష్ అన్నారు. ఆదివారం జిల్లాలోని సిర్పూర్ యు మండలం నెట్నూర్‌లో ఆయన కుమ్రం భీం విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ..బంగారు తెలంగాణకు బాటలు వేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి, ఓర్వలేక కాంగ్రెస్ విమర్శలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, ఎమ్మెల్సీ పురాణం సతీష్‌తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, గిరిజనులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.

హోదా కోసం అలుపెరుగని పోరాటం

విజయవాడ,సూర్యబ్యూరో: హోదా కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్నామని హీరో శివాజీ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ చెప్పిన అబద్ధాలు ఇంతకాలం నమ్ముతూ వచ్చామని ఆయన చెప్పారు. కాంగ్రెస్ దేశం కోసం ఎంతో చేసిందని, బీజేపీ మాటలతో పబ్బం గడుపుతోందన్నారు. పార్టీలకతీతంగా ప్రత్యేక హోదా కోసం పోరాటం చేస్తామని శివాజీ స్పష్టం చేశారు. ఎక్కడ మనకు అవమానం జరిగిందో అక్కడే పోరాడాలన్నారు. నొప్పి తగిలేలా దెబ్బ కొట్టాలని శివాజీ పేర్కొన్నారు.

పక్షం రోజుల్లో 664 డ్రంకెన్ డ్రైవ్ కేసులు

21 మంది మందుబాబులకు జైలు

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పక్షం రోజుల్లో మద్యం తాగి వాహనాలు నడిపిన మందుబాబులపై ట్రాఫిక్ పోలీసులు 664 కేసులు నమోదు చేశారు. ఈ కేసుల్లో 21 మందికి న్యాయస్థానం జైలు శిక్ష విధించింది. ఒక రోజు నుంచి ఐదు రోజుల వరకు మందుబాబులకు శిక్ష పడింది. కూడళ్లు, ఓఆర్ఆర్ మీదకు వెళ్లే మార్గాలలో, ప్రధాన రహదారుల్లో పోలీసులు పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టి మద్యం తాగి వాహనదారులకు శ్వాస విశ్లేషణ పరీక్షలు నిర్వహించి మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి కేసులు నమోదు చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం తాగి వాహనాలు నడపవద్దని పోలీసులు వాహనదారులకు సూచిస్తున్నారు.

వాస్తవికతకు దగ్గరగా రాష్ట్ర బడ్జెట్


- ఆనవాయితీకి భిన్నంగా ఆర్థిక శాఖ కసరత్తు
- గత ఏడాది కొత్తరూపు సంతరించుకున్న రాష్ట్ర బడ్జెట్
- ఈ ఏడాది మరిన్ని ప్రయోగాలు చేసే అవకాశం
- బడ్జెట్ పద్దులతో చేపట్టిన పనుల వివరాలు వెల్లడించాలని నిర్ణయం



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ప్రగతి పద్దు, నిర్వహణ పద్దులుగా గతేడాది కొత్త రూపు సంతరించుకున్న రాష్ట్ర బడ్జెట్, ఈసారి మరిన్ని ప్రయోగాలతో సరికొత్తగా మారిపోతోంది. నిర్వహణ పద్దును అంచనాలు, ఊహాలతో కాకుండా వాస్తవికతకు దగ్గరగా ఉండేలా సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఉద్యోగుల జీతభత్యాలు, ఇతర నిర్వహణ, పాలనాపరమైన ఖర్చులన్నింటినీ కచ్చితంగా లెక్కించేందుకు చర్యలు చేపట్టింది. వివిధ శాఖల వారీగా కూడా ఆదాయం, ఖర్చులు, నిర్వహణా వ్యయం, అద్దె వాహనాలు, బ్యాంకు ఖాతాల వివరాలను సేకరిస్తోంది. తద్వారా అనవసరపు ఖర్చులను నియంత్రించడం, గందరగోళ పరిస్థితిని నివారించవచ్చని భావిస్తోంది. ఆర్థిక శాఖ ఇప్పటికే ఈ దిశగా కసరత్తు ముమ్మరం చేసింది. ప్రభుత్వ ఉద్యోగుల జీతభత్యాలు, రిటైర్డ్ ఉద్యోగుల పింఛన్లు, కార్యాలయాల ఖర్చులు, వాహనాలు, నిర్వహణ, పరిపాలనా పరమైన ఖర్చులన్నీ బడ్జెట్‌లో నిర్వహణ పద్దు కింద ఉంటాయి. గతేడాది రాష్ట్ర ప్రభుత్వం రూ. 1.49 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టగా అందులో రూ.61,607 కోట్లు నిర్వహణ పద్దులో చూపించింది. అయితే ఇందులో వాస్తవ ఖర్చులకు, అంచనాలకు మధ్య పది పదిహేను శాతం మేర తేడా ఉందని ఆర్థిక శాఖ ప్రాథమికంగా గుర్తించింది. వాస్తవానికి అన్ని శాఖలు సమర్పించిన ప్రతిపాదనల ఆధారంగా నిర్వహణ పద్దును తయారు చేస్తారు. ఆయా శాఖల పరిధిలో ఉన్న ఉద్యోగుల జీతభత్యాలు, నిర్వహణ ఖర్చులపై కచ్చితమైన అంచనాలు వేయకపోతుండడంతో ప్రతిపాదనల తయారీ తూతూమంత్రంగా సాగుతోంది. ప్రధానంగా యూనివర్సిటీలు, గ్రాంట్ ఇన్ ఎయిడ్ సంస్థల్లో పనిచేసే ఉద్యోగుల వివరాలేవీ ప్రభుత్వం వద్ద అందుబాటులో లేవు. ఆయా సంస్థలు ఇచ్చే అంచనాల ఆధారంగానే నిధులు ఇస్తున్నారు. నిక్కచ్చిగా ఖర్చు లెక్కతీసిన సందర్భాలు లేవు. తాజాగా ఈ ఆనవాయితీకి అడ్డుకట్ట వేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా రాష్ట్రంలోని ప్రతి శాఖ, విభాగం పరిధిలోని ప్రతి ఉద్యోగి జీతభత్యాలు, బ్యాంకు ఖాతాల వివరాలను సేకరిస్తోంది. వీరితో పాటు రిటైర్డ్‌ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు, తాత్కాలిక ఉద్యోగుల జాబితాలను ఆన్‌లైన్‌లో పొందుపరచాలని అన్ని శాఖలు, విభాగాలకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో రాష్ట్రంలో పనిచేస్తున్న మొత్తం ప్రభుత్వోద్యోగులకు చెల్లించే జీతభత్యాలు, పెన్షనర్లకు చేసే చెల్లింపులు కచ్చితంగా తేలనున్నాయి. ఆయా శాఖల పరిధిలో జరుగుతున్న పనుల పురోగతిని ప్రభుత్వం విశ్లేషిస్తోంది. వాస్తవంగా ఎంతమేర పని జరిగింది, ఎంత మేర బిల్లులు చెల్లించాల్సి ఉందన్న వివరాలు ఆరా తీస్తోంది. దీనివల్ల ఏయే విభాగానికి, ఏయే పనులకు ఎంత మేర బకాయి ఉన్నదీ పూర్తిగా వెల్లడికానుంది. ఇక ఆదాయం, ఖర్చుల వివరాలే కాకుండా ప్రభుత్వానికి సంబంధించిన అన్ని రకాల ఆస్తుల వివరాలనూ బడ్జెట్‌లో పొందుపరచాలని ప్రభుత్వం యోచిస్తోంది. గత బడ్జెట్లో కేటాయించిన నిధులతో చేపట్టిన పనులు ఏయే స్థాయిలో ఉన్నాయో కూడా వివరించాలని భావిస్తోంది.

ఏపీ కోలుకోవటానికి 30 ఏళ్లు పడుతుంది

- విభజన సాధన సమితి సమావేశంలో విపక్షాలు
- మార్చి 5, 6 కల్లా అంతా తేలిపోతుంది : సీపీఎం నేత మధు
- ఢిల్లీ స్థాయిలో స్వార్థం కోసం పనిచేస్తున్న బాబు : వైసీపీ నేత పార్థసారథి
- గందరగోళంలో ఉన్న చంద్రబాబుకు వైద్యం చేయించాలి : సీపీఐ నేత రామకృష్ణ
- విశాఖపట్నం బీచ్‌లో మహా నిరసన : కొణతాల



విజయవాడ, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా- రాష్ట్ర ప్రయోజనాల విషయంలో సీఎం చంద్రబాబు నాయుడు తీరును పలు పార్టీల కీలక నేతలు తీవ్రంగా ఖండించారు. విభజన హక్కుల సాధన సమితి సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత పార్థసారథి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఏపీ ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నారు. అన్ని విధాలుగా ప్రజలను చంద్రబాబు మోసం చేస్తున్నారని మండిపడ్డారు. విభజన చట్టంలో ఉన్న విధంగా నిధుల కేటాయింపు జరిగిందా లేదా చెప్పాలని టీడీపీ నేతలను పార్థసారథి డిమాండ్ చేశారు. ఢిల్లీ స్థాయిలో బాబు కేవలం ఆయన స్వార్థం కోసం పని చేస్తున్నారని రాష్ట్ర ప్రయోజనాలను గాలికొదిలేశారని ఆరోపించారు.

బాబుకు మంచి వైద్యం చేయించాలి–సీపీఐ రాష్ట్ర కార్యదర్శిరామకృష్ణ

రాష్ట్రానికి ఏం సాధించాలి, ఏవి కావాలన్న విషయం మీద ఒక్క చంద్రబాబుకి తప్ప, ఏపీ నేతలతో పాటు ప్రజలకు స్పష్టత ఉంది. చంద్రబాబు ప్రత్యేక హోదాను ప్రత్యేక ప్యాకేజితో సమానమని చెప్పారు. ఇప్పుడు అది నిజం కాదనే ధోరణిలో వ్యవహరిస్తూ పక్కా గందరగోళంలో ఉన్నారు. చంద్రబాబు సందిగ్ధత నుంచి ముందు బయటకు రావా. లేదా ఆయనకు మంచి వైద్యం అందించాలి. ఏపీకి జరుగుతున్న అన్యాయం మీద ఢిల్లీ కేంద్రంగా అంతిమ పోరాటం చేయాలి. కోలుకోవటానికి ముప్పై ఏళ్లు పడుతుంది–సీపీఎం రాష్ట్రకార్యదర్శి పి.మధు రాజకీయ క్రీడలో కొన్ని పార్టీలు బిజీ బిజీగా ఉన్నాయి. రైల్వే జోన్ ఏర్పాటు సంప్రదింపులకే బీజేపీ నేతలకు నాలుగేళ్లు పట్టిందా. 11 జాతీయ విద్యా సంస్థలకు, మరో 9 సంస్థలుకు అనుమతులు ఇచ్చారు. రూ. 9000 కోట్ల నిధులకు కేవలం రూ. 420 కోట్లు మంజూరు చేశారు. ఈ విధంగా నిధులిస్తే ఆంధ్రప్రదేశ్ కోలుకోవటానికి ముప్పై ఏళ్లు పడుతుంది. ఇక ముసుగులో గుద్దులాటలు ఉండవు. మార్చి 5, 6 కల్లా అంతా తేలిపోతుంది. ఇన్నేళ్లలో అఖిలపక్షం ఏర్పాటు చెయ్యమంటే చేయనేలేదు. సీఎం దుర్మార్గంగా, ఏ బాధ్యతా లేకుండా మాట్లాడుతున్నారు. కేంద్రానిది ఒక నాటకం, రాష్టానిది ఒక నాటకం. మార్చి 6వ తేదీ తరువాత భవిష్యత్ కార్యాచరణ ఉంటుంది.

మార్చి 4న కొవ్వొత్తులతో మహా నిరసన– మాజీ మంత్రి కొణతాల

రాష్ట్ర విభజన హామీల అమలు కోసం ఉత్తరాంధ్ర చర్చా వేదిక విశాఖపట్నం బీచ్ లో మార్చి 4న కొవ్వొత్తులతో మహా నిరసన ప్రదర్శన నిర్వహించనుందని మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ తెలిపారు. ఉత్తరాంధ్ర చర్చా వేదిక కన్వీనర్‌గా ఆయన కొనసాగుతున్నారు. ఈ నెల 12 నుంచి నర్సీపట్నం, విజయనగరం, మాడుగుల ప్రాంతాల్లో చేపట్టిన ఉత్తరాంధ్ర జనఘోష కార్యక్రమాలు విజయవంతం కావడంతో మార్చి 2 వరకు ఉత్తరాంధ్రలోని అన్ని జిల్లాలో ఈ కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధమయ్యారు.

ప్రజా సంకల్ప యాత్ర 92వ రోజు షెడ్యూల్



ప్రకాశం, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ప్రతిపక్ష నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర 92వ రోజు షెడ్యూలు ఖరారైంది. ఈ మేరకు వైసీపీ అధికార ప్రతినిధి తలశిల రఘురాం ఓ ప్రకటన విడుదల చేశారు. సోమవారం ఉదయం 8 గంటలకు కందుకూరు నుంచి వైఎస్ జగన్ పాదయాత్ర ప్రారంభిస్తారు. వెంకటాద్రి పాలెం, అనంత సాగరం క్రాస్ రోడ్డు, యెద్లూరు పాడు చేరుకుని అక్కడ వైఎస్ జగన్ పార్టీ జెండా ఆవిష్కరిస్తారు. అనంతరం యెద్లూరు పాడు కాలనీ మీదుగా పాదయాత్ర కొనసాగుతుంది. అక్కడే వైఎస్ జగన్ మధ్యాహ్న భోజన విరామం తీసుకుంటారు. అక్కడి నుంచి పెద్ద వెంకన్నపాలెం, విప్పగుంట చేరుకుని 92వ రోజు యాత్రను ముగిస్తారు. రాత్రికి వైఎస్ జగన్ అక్కడే బస చేస్తారు

ఆంధ్ర వాల్మీకి వాసుదాసు సుందరకాండ ఎందుకు చదవాలి?

తన స్వప్న వృత్తాంతాన్ని తోటి రాక్షసులకు చెప్పిన త్రిజట



– వనం జ్వాలానరసింహారావు, హైదరాబాద్

సీతాదేవి చెప్పిన ఈమాటలు విన్న రాక్షసస్త్రీలు కోపంతో వూగిపోయారు. కొందరేమో రావణాసురుడికి ఫిర్యాదు చేసారు. కొందరేమో, మామాట వినడంలేదు, మరణించే ప్రయత్నం చేస్తుందన్నారు. మరి కొందరామెను తిరిగి బెదిరించారు. ఇదంతా జరుగుతున్న సమయంలో అక్కడే నిద్రిస్తున్న త్రిజట అనే వృద్ధ రాక్షస స్త్రీ, వీళ్లమాటలకు మేల్కొని, పడుకొనే వీళ్లందరినీ మందలించింది. ఇంతవరకూ చేసింది చాలు, ఇకమాట్లాడడం ఆవు చేయండని వాళ్లను హెచ్చరించింది. సీతాదేవిని, రాముడి భార్యను, జనక రాజు పుత్రికను, దశరథుడి కోడలిని, భుజించే శక్తి వాళ్లెవరికీ లేదని, దూరంగా పొమ్మని అందరినీ గద్దిస్తుంది. ఆమెను బాధించవద్దనీ, తినదల్చుకుంటే ఆమె బదులుగా తనను తినమని అంటుంది. ఈ రాక్షస సమూహమంతా మూలమట్టంగా నాశనమౌతుందని, సీతాదేవి భర్తకు విజయం తథ్యమని కలగన్నాననీ, ఆ కలను తల్చుకుంటే దేహమంతా వణుకుతున్నదనీ, తనకల విషయం వివివరంగా వినమనీ అనగానే రాక్షస స్త్రీలందరూ భయంతో ఆమె చుట్టూ చేరారు.

తాను కలలో చూసిన సన్నివేశం వివరాలను ఇలా చెప్పసాగింది త్రిజట:

తెల్లటి ఏనుగు దంతంతో తయారై, ఆకాశంలో పయనించగలిగిన పల్లకీని, వేయి హంసలు లాగుతుంటే, తెల్లటి వస్త్రాలు కట్టుకుని, రామచంద్రమూర్తి, లక్ష్మణుడితో కూడి వస్తాడు. సీత అందమైన తెల్లటి చీరె కట్టుకుని, పాలసముద్రంలో, తెల్లటి పర్వతం మీద సూర్యుడితో కూడిన ప్రభలాగా, రాముడితో వుండగా చూసాను. నాలుగు దంతాల కొండలాగున్న ఏనుగుపై లక్ష్మణుడితో రాముడు పోతుండగా చూసాను. (కలలో ఎడ్లను, ఏనుగులను, మేడలను, కొండ శిఖరాలను, కాచే, పూచే చెట్లను ఎక్కడం, మలం పూసుకోవడం, ఏడ్వడం, చావడం, పొందరాని దానితో పొందడం చూస్తే శుభ సూచకమంటారు)

తెల్లటి వలువలు, పూదండలు ధరించి, ధీరుల్లో శ్రేష్ఠులైన రామలక్ష్మణులు, చిగుళ్ల లాంటి పాదాలున్న సీత పక్కన సంతోషంతో వుండగా చూసాను. అదిచూడగానే నా గుండెలు పగిలాయి. ఆపర్వత శిఖరం మీద ఆకాశాన్ని తాకుతున్న ఏనుగుపై, రాముడి తొడమీద సీతాదేవి కూర్చొని వుంది. సూర్య చంద్రులను తాకుతున్నదా అనిపించింది. (కలలో సూర్య మండలం కానీ, చంద్ర మండలం కానీ చేతుల్తో పట్టుకున్నట్లు కనిపిస్తే, వాడికి గొప్పరాజ్యం లభిస్తుంది). రాజకుమారులైన రామలక్ష్మణులు,చంద్రుడిలాంటి



ముఖమున్న సీతాదేవి, స్పష్టంగా భద్రజాతి ఏనుగుపై కూర్చొని లంకమీద ఆకాశాన వున్నట్లు కలగన్నాను. ఎనిమిది మేలుజాతి ఎడ్లను కట్టిన రథమెక్కి రామచందడు ఈ సీతాదేవితో రావడం చూసాను.

సూర్యకాంతిగల పుష్పక విమానం ఎక్కి రామలక్ష్మణులు, ఉత్తరదిశగా సీతతో పోతుంటే చూసాను. విష్ణుపరాక్రముడు, మహాబుద్ధిశాలి, శ్రీరామచంద్రమూర్తి, సీతతో, తమ్ముడితో వుండగా చూసాను. ఇది నిజమవుతుందనిపిస్తున్నది. (స్వప్నక్రమం: రామలక్ష్మణులు పల్లకీలో సీతను వెతుకుతూ లంకకు వస్తారు. లంక దగ్గర పాలసముద్రంలో ఒక తెల్లటి కొండ దగ్గరకు రాముడు వచ్చి చేరుతాడు. సీతకూడా ఆ కొండ దగ్గరే వుంది. రామలక్ష్మణులు పల్లకి దిగి ఏనుగునెక్కి సీత దగ్గరకొచ్చారు. సీతకూడా ఏనుగునెక్కి పెనిమిటి తొడపై కూర్చున్నప్పుడు సూర్యచంద్రులను తాకుతున్నట్లుగా వుంది. ఈవిధన్గా వాళ్లు లంకకు ఆకాశమార్గాన వచ్చి, ఏనుగు దిగి, ఎనిమిది ఎడ్లు కట్టిన రథంపై కూర్చుని, లంకకొచ్చి, పుష్పకవిమానం ఎక్కి ఉత్తరదిశగా పోయారు)

పాపాత్ములు స్వర్గం దగ్గరకు ఎట్లా పోలేరో, అట్లే దేవరాక్షస సమూహాలు యుద్ధరంగంలో, శ్రీరాముడిని సమీపించలేవు. రావణుడు ఒంటికి నూనె పూసుకుని, నూనె త్రాగుతూ, గన్నేరు పూల దండలు మెళ్లో వేసుకుని, ఎర్ర బట్టలు కట్టుకుని, బోడితలతో, నల్లబట్టలు ధరించి, పుష్పక విమానం నుండి ఒక ఆడది ఈడుస్తుంటే, నేలపైబడి బాధపడ్తుంటే చూసాను. గాడిదలు కట్టిన రథం మీద, ఎర్ర పూదండలు వేసుకుని, ఎర్రగంధం పూసుకుని, పిచ్చివాడి లాగా నూనె త్రాగుతూ, గంతులేస్తూ, గాడిదమీద దక్షిణ దిక్కుగా పోతుంటే చూసాను. గాడిదమీద పోతున్న వాడల్లా తలకిందులుగా పడిపోతాడు. పడి, భయంతో దిగ్గునలేచి, తెల్లబోయి, మత్తుతో వికలుడై, భయపీడితుడై, వాగుతూ, బట్టలిప్పేసి, దిక్కుతోచక, భయంకరమైన, అసహ్యమైన బురదలో పడిపోవడం చూసాను. కాళి అనే ఓ స్త్రీ ఎర్రగుడ్డేసుకుని, బురద పూసుకుని, వాడిమెడను కౌగలించుకుని, రాక్షసరాజును దక్షిణదిక్కుగా ఈడ్చుకుంటూ పోతుంది.

కుంభకర్ణుడి పైకూడా ఇలాంటికలే కన్నాను. రావణుడి కొడుకులు నూనెలో మునగడం చూసాను. పందిపై రావణుడు, మొసలిపై ఇంద్రజిత్తు, ఒంటెపై కుంభకర్ణుడు దక్షిణదిక్కుగా ప్రయాణం చేయడం చూసాను. ఒక్క విభీషణుడు మాత్రం తెల్ల గొడుగు, తెల్ల బట్టలు, తెల్లగంధం పూతతో, ఆటపాటలమధ్య, మేఘధ్వనిగల ఒక పెద్ద ఏనుగునెక్కి నలుగురు మంత్రులతో ఆకాశ మార్గంలో పోతుంటే చూసాను. ఎర్రగుడ్డలు, ఎర్రమూల్యాలు ధరించి మేళతాళాలతో వుండగా చూసాను. విరిగిన గోపురాలతో వున్న రావణరక్షణలోని లంక సముద్రంలో పడుతుంటే చూసాను. రాముడికి భృాఎత్యుడైన ఓ కోతివచ్చి లంకను కాల్చి బూడిదచేయగా చూసాను. ఏడుస్తున్న ఆడవాళ్లు నూనె త్రాగి లంకలో వేడి బూడిదలో పడిపోవడం, కుంభకర్ణుడు, ఇతర రాక్షసులు పౌరుషం పోయి, పేడమడుగులో పడుతుంటే చూసాను.

వికల లాస్యం



ప్రేమయ్యా
నీతోనే
నేనంటూ...
నీతోనే
నానీడంటూ...
నువ్వన్న ఊసులు
రెప్పల ఒడిలో ఒదిగిన
కనుపాపలా...

నువ్వే
శ్వాసవంటూ...
నువ్వే
ధ్యాసవంటూ...
నువ్వన్న బాసలు
తొలిపొద్దులో మెరిసే
సింధూరంలా...

వెన్నలకాసే పూదోటలో
నీప్రేమా మృతం కోసం
జుంటీగనవుతా...

నీ హృదయ స్పందనై
నినుతడుతూ...
నీ మేనుకు వస్త్రమై
నీ కౌగిలినవుతూ...

ఇద్దరుగా..
ఒకటయ్యాం!
ఒకటిగా..
ప్రేమయ్యా!!

–కుంచె చింతాలక్ష్మీ నారాయణ
ఎద్దులపల్లి 9908830477

స్వీకరించవూ...!



నాలో కదిలే అలలా
నాలో మెదిలే కోలాటం లా
నాలో విరిసే తొలి కిరణమయ్యావు
నాలో పూసిన తొలి
మందారమయ్యావు
తూనీగలాగ నీతలవులే వాలుతూ
పూతోట లాగ నీముందునే వాలుతూ
నిను కలిసిన ఆ సమయం
నేను మురిసిన ఆ సమయం
నేను ఆనంద ప్రపంచం లోతుల్లో
మునిగి పోతాను
నేను నీ ఆలోచన ప్రపంచంలో
లోతుల్లో మునిగిపోతాను
నిను పూజిస్తూ ధ్యానించనీ
మరి
నను నీ ప్రియుని గా
స్వీకరించవూ..!

– గవిడి శ్రీనివాస్
07019278368

మనసును తాగిన పాట

చెప్పవూ....
ఏ అచ్ఛాదనలేని స్వరంతో
ఎలా పాడగలవు.

స్వచ్ఛతరోజ్వల మనోహర
గీతమై
ఎలా రవళించగలవు.
నిర్మలాకాశ
నక్షత్ర కాంతిని వినగలవు
కొండ దారుల్లో
వెన్నెలధారలను
చూడగలవు.

వనాల రంగుల పూల
అసలు రూపం నీకు
తెలుసు.
గూడు అల్లుకునే వేళ
ఏ చెట్టు అనుమతి
నిరాకరించదు.

ప్రకృతిలోని
దాని అసలు ఆకృతికి
ఎప్పుడు తొడుగులు
వేసుకొని
మోసగించవు.

నువ్వెంత
అదృష్టవంతురాలివి.
ఆకాశాన్ని



లంఘించగలవు
తుమ్మెదలు...సీతాకోకలు
పిల్లగాలులు...
వాన చినుకులు
అన్నీ నీ స్వేచ్ఛకు
స్నేహితులే...

స్త్రీ కేవలం పుట్టుక మాత్రమే
కొన్ని సందర్భాలు
కొన్ని ఇష్టాలు
ఇంకొన్ని కన్నీళ్ళు
ఎప్పటికి లోలోపల సమాధి
కావల్సిందే.
మానవ మాటల్లో
మీ లాగా నగ్నత్వం
ఉండదు.
కొంత స్వార్థం
ఇంకొంత స్వార్థం
మరికొంత స్వార్థం
రంగు, రుచి, వాసన
తొడుగులు
మాట మాటకీ మారుతాయి

గరికపాటి మణీందర్
99483 26270

నీ ప్రేమ

వేదనల వేడికి, కొమ్మలు వాడి
ఆకులు రాలిన హృదయ తరువు
నీ ప్రేమతో మళ్లీ చిగురించి పూల ఋతువును
పూయిస్తుందేమో వేచి చూడాలి.

మది భావాలు మౌనమై
మృదు నాదాలు శూన్యమై
అల్లాడుతున్ననా హృదయ విపంచి
నీ ప్రేమతో మళ్లీ చిగురించి
అమృతవర్షిణిని కురిపిస్తుందేమో
వేచి చూడాలి.

చీకటి వర్ణం తప్ప ఆనంద వర్ణం జాడే
తెలియని
నా హృదయ కాగితం ప్రేమతో మళ్లీ చిగురించి
సప్తవర్ణాలనురంగరించుకుంటుందేమో
వేచిచూడాలి.

దైవం లేని గుడిలా నూనె లేని దీపంలా
నైరాశ్యం లో పడివున్న నా హృదయ మందిరం
నీ ప్రేమతో మళ్లీ చిగురించి
బ్రహ్మోత్సవ సందడిని
సంతరించుకుంటుందేమో
వేచి చూడాలి

గంజాం భ్రమరాంబ
తిరుపతి, 99499 32918

కాగితప్పడవలు



నిద్రకాని మెలుకువలో
ఇంటికి వచ్చీరావటంతోనే
రారమ్మని పిలిచే
సన్నజాజితీగలు
పెరట్లోకి ఇంకా
తొంగిచూడలేదనే కోపంతో
తూనీగల దండులా చేసే
దాడిని
మురిపెంగా వారిస్తుంటే
కొన్ని అలకలు
మరికొన్ని వేడుకోళ్ళు
వెక్కిరిస్తూ కొన్ని
వేదనలో ఇంకొన్ని
ధనుర్మాసపు మంచులో
నువ్వూ నేను తడిసిన
సంధార్భాలన్ని
ఒక్కో మొక్కా పట్టి
చూపిస్తుంటే
ఒక్కో పూవూ ఒక్కో
తలపుల
పేజీల్ని తిప్పుతుంటే
ఆ ఊసుల్లో ప్రవహించటం
మనమూ నదులమని గుర్తు
చేయటమేగా
మత్తో మైకమో
ఏకాంతపు రుచిని
మరిగిందిక్కడే మరి
నీదో జీవితం
నాదో జీవితం
మనదొక్కటే జీవితమనే
ఊహల లోకంలోకి
ఎగిరేలా నేర్చింది
ఈ గూటిలోనేగా
ఒక సంతోషాన్ని
ఒక ఆసక్తిని
చినుకుల్లా చల్లిన
ఈ అక్షర నక్షత్రాల్లో
మనసు గిరికీలు
కొడుతుంటే
ఒక క్షణం ఆశ్చర్యం
మరో క్షణం ఆవేదన
కాలపు పిట్టకెంత ఆవేశమో
మనకింత నిస్సహాయితల్ని
రాలుస్తూ
ఇప్పుడు
ఈ నిర్విరామ
కోలాహలంలో
ఇదో ఘనీభవించిన సరస్సు
సాగిపోలేని
కాగిత్తప్పడవలలో
ఎదురు చూపుల చిరు
సవ్వడిని
నిలువెల్లా తడుముతూ

– లాస్య ప్రియ కుప్పా

ఉమ్మడి కుటుంబాలు



ఒకనాడు
ఉమ్మడి కుటుంబాలు నిండుగా
పూచిన గుబురైన గుమ్మళ్ళు ..
కలివిడికి కాణాచియై నిలిచి
మమతానురాగాల చమురుతో
వెలిగిన మహత్తర దీపాలు ..

ప్రేమానుబంధాల పారవశ్యంతో
అరవిరిసిన ఆత్మీయ సుమాలతో
మనసంతా అల్లుకున్న సుగంధాల
పందిళ్ళు ..
తరాలమధ్య అంతరాలున్నా
అనుబంధాలతోరణాలు వాడనివి

ఇల్లంతా సందడితో
యుద్ధభూమిని తలపిస్తున్నా
చిన్నపాటి ప్రపంచంలా భాసించే
కుటుంబాలు ..

అమ్మమ్మ నానమ్మ తాతయ్య
మావయ్య బాబాయ్ అబ్బాయిల
ప్రేమామృాఎత బంధాలతో
పెనవేసుకున్న అందాల హరివిల్లే .

ఇంటిపెద్ద కనుసన్నల్లో మెలుగుతు
హద్దు పద్దుల్లో అడుగులు
కదుపుతూ కుటుంబ గౌరవాన్ని
నిలబెట్టే ఐకమత్యం గల సంసారాలు

నేడేమయ్యాయి ఆ ఉమ్మడి
కుటుంబాలు
సామాజిక స్వార్థపూరిత
సునామి ధాటికి రెక్కలిరిగిన
పక్షుల్లా చెల్లచెదురైనవి ..
వేరు కాపురాల్తో వెలిగిపోతామంటూ
అధఃపాతాళానికి తొక్కేసారు
అనుబంధాల ఆంతర్యాన్నీ ..
ఉమ్మడిగూడును చిందరవందరచేసి
ఏకాకిజీవితంతో మురుస్తున్న
వేర్పాటువాదులు ..

మనం అనే మాటమరిచి నా యనే
స్వరంపెంచుకుంది నేటి తరం
ధ్యాసంతా ధనసంపాదనపైనే ..
ఉన్నపళంగా కోట్లకు
పడగలెత్తాలనే తపనే
తల్లిదండ్రులను గాలికి వదలటమే..
అనుబంధాలకు నీల్లోదలటమే...

ఉమ్మడి కుటుంబాలు ఉదాత్త
భావాలను ఉపదేశించే తీపి గుర్తులు
ఒంటరి సంసారాలు సామాజిక
మార్పుల సంవిధానంలో
మొలిచిన పుట్టగొడుగులు

–బాదేపల్లి వెంకటయ్యగౌడ్
9948508939 .

ఎన్.గోపి జీవనభాషలో కవిత్వ పరిమళం

ఆధునిక తెలుగుకవిత్వంలో ఎన్ గోపి గారిది సుదీర్ఘమైన కవితాప్రయాణం. ఆకాదేదీ కవితకనర్హం అన్న నానుడిని సార్థకం చేసిన వారిలో ఆయనే అగ్రగణ్యులు. అరవై దాటిన పండ్లబుట్ట ప్రాయంలోనూ ఇరవైల యవ్వనపు చురుకుదనం వారి కలానిది. తంగేడుపూలు నుంచి నేటికి సరిగ్గా ఇరవైరెండు కవితా సంపుటాలను ఆవిష్కరించారు. వెళ్తున్నకొద్దీ ఇదివరలో ముట్టని వస్తువులను వెలుగులోకి తెస్తున్నారు. ఒకే గాటన తన అక్షరాల్ని కట్టకుండా, అనేక దారు లోక్కి, అనేక బతుకుల్లోకి,అనేక పార్శ్వాల్లోకి, అనేక లోతుల్లోకి అక్షరాలను నడిపిస్తున్న ప్రత్యేకత ఆయనది. తాజాసంపుటి జీవనభాషలు తిప్పగానే పైన చెప్పిన గతులన్నీ దృాఎశ్యాలై కనబడ్డాయి. అరవై అయిదు ఖండికల్లో అరవై అయిదు సంగతుల్ని మతులకెక్కించారు. వాటిలోని గతులను విందాం! గోపిగారు పలు ప్రక్రియల్లో లబ్ధప్రతిష్టులై రాణించినా,రాజిల్లినా, విశ్వవిద్యాలయ పరిపాలనా దక్షులైనా కవిత్వంవైపుకే మొగ్గారు.ఆయన తరచూ పదవి మూడేళ్లు పెదవి నూరేళ్లు అంటుంటారు. పదవిలోవున్నప్పుడు దానికి వన్నె తెచ్చినట్టు, నూరేళ్లు మదిలో నిలిచిపోయే పెదవిభాషకీ వన్నె(సౌందర్యం) మరింత తెస్తున్నారు. ప్రస్తుతం వారి జీవనభాష సంపుటిని చదవగానే విశేషణాలకి నిజాయితీ తక్కువ అన్న వాక్యం తారసపడింది. అది నిజమే కానీ ఆయన కవిత్వభాషకి మాత్రం నిజాయితీ ఎక్కువ. ఎందుకంటే ఆయనెపుడు నిజాలపై కవిత్వాన్నివెలిగిస్తారు. వెతల బత్కుల పక్షాన నిలబడి పదాలను,క్రియలను పలికిస్తారు. దేశీయ యాసని శ్వాసలోంచి తీస్తారు. కొత్త బాసండ్లు,పాతబట్టలు కవితలోకి దిగగానే ఒప్పుకుంటాం! గోపిగారు గట్టుపై నిలబడి, కాలక్షేపంజేసే వారినిగాక, జీవితసంద్రంలో మునిగి ఈతకొడుతున్న వారికే పెద్దపీట వేస్తారు. ఈ బతుకీత లోని పోరాటాన్ని చూడండి.

స్టీలు బాసాం...డ్లు అంటూ/ఆమె పెట్టే కేక/వొట్టి అరుపుకాదు/అదొక సంగీత శకలం/శ్రామికలయ, ఆమె నడుస్తుంటే/మట్టి మగువరూపం/ధరించినట్టుగా ఉంటుంది/ఆ రోజుల్లో /ఆమె తలమీద/ చుట్టకుదురై నలగాలనిపించేది, ఆమె అందం/నీతి కట్టలను తెంపుకోలేదు/ఆమె చెంపల మీద నుంచి/కారే చెమట/నీకది ముత్యాల్లా కనిపించవచ్చు గాని/దాన్ని నేను/ ఆత్మగౌరవజలంగా భావిస్తాను,జీవితానికి భయపడే/పిరికి సన్నాసులు/ఆమె దగ్గర/సాహసాన్ని నేర్చుకోవాలి (వుట:13,14,15) పై పంక్తులను పరిశీలిస్తే స్టీలు బాసాండ్లన్న కేకను శ్రామికలయగా,సంగీతంగ భావించడం కవిలోని సౌజన్యగుణానికీ, సౌందర్యదృష్టికి తార్కాణం. చెమటని ఆత్మగౌరవజలంగా అనడం అద్భుతం. శ్రమైక జీవన సౌందర్యానికి సమానమైనది లేనేలేదని ఋజువుజేసే మంచివస్తువు.

తెలుగు కవి త్వానికిది కొత్తవస్తువు. గోపిగారంతే ఆయన ముట్టినన్ని చోటులు ఆధునికుల్లో మరొకరు ముట్టలేదు. రవి కాంచనిచో కవిగాంచును అన్న శ్రుతిని సాక్షాత్కారం చేస్తున్నారు. ఎవరూపట్టించుకోని తంగేడుపూలకు కావ్యగౌరవాన్నివ్వడమే కాదు, కొబ్బరికాయలోపల నీళ్లు,కొబ్బరి ఎలా ఏర్పడతాయోనన్న క్రాంతాదర్శనం గోపి గారిది. ఇందులోనూ నూతన వస్తువుల్ని పట్టుకొచ్చారు. పటుత్వంతో తెచ్చారు. ఈ పుస్తకంలోని ఎక్కదీపం, చేదబావి, గడ్డి,వడ్లు,పార, చంకసంచి, బల్లి,కాకి వం టివి ఆ కోవలోనివి. ఆ కవితల్లోని పరిమళ ఛాయలలో కొన్నింటిని తడు ముదాం! 1.ఎంత అందమైనదీ కాకి/సూర్యుడికి పోటీగా/నల్లనివజ్రంలా మెరుస్తుంది/దాని కూతలో రాగాలు లేవంటారు/ఏ భావమూ పలకదంటారు/దాని బల్లపరువు శబ్దంలో/ అంతర్లీనంగా మలువులున్నాయని తెలుసుకోరు/ ఎక్కడో ఏదో మూడింది/ దాని గొంతునిండా



ఆందోళిక/మరికొన్ని కాకులు వచ్చి చేరాయి/ అన్నీ ఒకేసారి చేరాయి/అవును మనిషికన్నా కాకే నయమనిపిస్తుంది. చివరిపాదంతో చురుక్కుమనే వాక్కుని అంటిస్తారు.

2.ఎక్కదీపం/సగం తెరిచిన నోటితో/జ్యోతి నాలుకలా కదులుతుండేది/రెండు కొండలమధ్య/బుల్లి సూర్యుడిలా/ వేలంత వెడల్పాటి వత్తితో /నూనెని పీలుస్తూ/పెద్దతాగుబోతులాభయపెట్టేది/చీకటిలో యుద్ధంకోసం/సంపాదించుకున్న దీపాలది/సన్నని వెలుతురు అయితేనేమి/ మిగతాది కళ్ల వెలుగుల్తో పూరించుకునే వాళ్లం. అన్నీ సౌకర్యాలు అమరివున్న ఈనాటి పిల్లలకు ఆనాటి ఎక్కదీపం కాంతిని కాచుకున్న వైనాన్ని,గతకాలాన్ని నోస్టాల్జియా శిల్పంలో మనకు పరిచయం చేశారు రమణీయంగా!

3.బండమీద/వడ్లను ఎండబోశారు/నేరిపితే తారుమారు కావు/ఏ గింజ అస్థిత్వం దానిదే/వడ్లు పరుచుకున్న కవిత్వంలా/ఉంటాయి నాకు/చాటల్తో ఎత్తి గంపల్లో పోస్తుంటే/గరగరల చప్పుడు/ఆకలి సంగీతంలా వుంటుంది/గట్టిగా పిసికితే గుచ్చుకుంటాయి జాగ్రత్త/ఓ గింజను తీసుకుని/పొట్టుని వొలిస్తే/కర్టెన్ తొలిగిన వేదికపై/రైతు నిర్జీవనాటకం/కనిపిస్తుంది. పొట్టు ఒలవడం కవిత్వం మూడ్ ని పట్టించిన పదబంధం. దళారీ ఆరంగేట్రం అక్కడినుంచే మొదలు గదా! గొప్ప సామాజికతను వొలిచి చూపించిన కవిత వడ్లు. ఇక కొత్త వస్తువుల ప్రస్తుతిని ఆవుతాను. మిగిలిన వైవిధ్యాన్ని కూడా ప్రస్తావిస్తాను.

గోపిగారు కవిత్వాన్ని వర్తమానాన్ని పరామర్శించకుండా రాయరు. గతకాల వైభవాల్ని కీర్తిస్తూనే, సమకాలీన పరిస్థితుల్ని చిత్రిస్తారు. వేములరోహిత్ అకాలంగా చనిపోయినపుడు,మంచివాడు పోవడం దారుణమంటూ, వ్యవస్థలోని అవ్యవస్థ చేసిన తప్పుని ఎత్తిచూపారు. సినీనటుడు,కవి రంగనాథ్ మరణించినవుడు ఓ ఎలిజీని కలతజెందిన అక్షరాలుగా రాసారు. ఎందుకో/ లోకంపై అలిగాడు రంగనాథ్ /తన పాత్రల్ని/తానే తొక్కుకుంటూ వెళ్లిపోయాడు/ఇదే ఆయన ఆఖరి అభినయం/నానీలు రాసినవుడు/నిత్య విద్యార్థిలా వుండేవాడు/ కవిత్వం కూడా/కాపాడుకోలేక పోయింది. అని వేదనపడ్డారు కవి. గోపిగారు తన తొలిసంపుటం నుంచి మానవసంబంధాలకి చాలా ప్రాధాన్యతనిచ్చారు. సౌజన్యగుణాన్ని,ఆర్ద్రచిత్తాన్ని ఎన్నోబంధాలపట్ల వ్యక్తపరిచారు. ఇది ఆ వరసలోని ఖండికనే! ఇంకా ఇందులో ప్రయాణకవిత్వం వుంది.పాండిచేరి, బ్రహ్మపుత్ర,మరోసారి గురజాడ మొదలైనవి. రానన్రూ తాత్వికత,జీవితమథనం చిక్కనౌతూ పఠితకు అందుతున్నది. కవిత్వంలో గాఢతకు జీవనభాషలో చాలా పాదాలు అద్దంపడతాయి.

కవిత్వం కావాలి కవిత్వం అని బలంగా నమ్మే గోపిగారు కవిత్వాన్ని కవిత్వంగానే రాస్తారు. తనవైన భావచిత్రాలతో, అతి సరళంగా,సహజంగా కవిత్వంజేసే నేర్పు పదపదాన ప్రయత్నిస్తారు.తిలకించండి తీరిగ్గా!

1.ఎక్కడెక్కడో దాక్కున్న జ్ఞాపకాలు/ఎడారి ఇసుకను చీల్చుకుని వచ్చే/చలిగాలిలాగ చుట్టుముడతాయి

2.తెల్లారగట్ల/చీకటిని తగులబెట్టే మంటలా/సూర్యుడు ఉదయిస్తాడు గాని/మరుక్షణం నుంచి/రాత్రివైపుకే బయలు దేరతాడు

3.పెద్ద తలకు/చిన్న కిరీటం పెట్టుకున్న/పౌరాణిక పాత్రలా వుంటుంది కొండమీది గుడి

4.పొగమంచులోఇండియాగేటు/స్ఫురించీస్ఫురించని/అస్పష్ట కవిత్వంలా వుంది.

5.గంట కిందటిదాక/ఆ ఇల్లు భూషణరహిత వనితలా ఉండేది/ఇప్పుడు/బాపూ ముఖచిత్రంతో అలరారే/కవితా సంపుటిలా వుంది(ముగ్గులువల్ల). ఇలాంటివే మరెన్నో వుటలను అలంకరించాయి. వీటితోపాటు ఇరులనాలుకలు, ఇంటిచెట్టు,మేఘాలసోపతి,రఫూ(డార్నింగ్),చూపులపగ్గాలు వంటి సార్థకమైన రూపకాలు,కొత్తపదాలు గోపిగారి కవిత్వం నిండా, నిండుదనాన్ని కూర్పుజేస్తున్నాయి. అది వారి ప్రతిభతనాన్ని,కళాపనితనాన్ని తెలుపుతున్నాయి.

నదిలోని నీరు ఎన్ని తాగినా తియ్యగానేవున్నట్టు, గోపిగారివి ఐదుదశాబ్దాలుగా ఎన్ని కవితల్ని చదువుకున్నా పరిమళభరితంగానే వుంటున్నాయి. రోజూ సూర్యోదయాన్ని చూసినట్టుగ,నిత్యం వారిదో కవితని ఎక్కడో ఓ చోటైనా చదువుకునే అవకాశం కలిగిస్తున్నారు. జీవితాన్నే కవిత్వంతో అలంకరిస్తూ, పాఠకుల్ని అలరింపజేస్తున్న వారి నిబద్ధ కవితాకృషికి హృదయపూర్వక అభినందనలు.

మెట్టానాగేశ్వరరావు



'రాజధాని' రైళ్లలో మరిన్ని సౌకర్యాలు

న్యూఢిల్లీ: ముంబై – ఢిల్లీ రాజధాని ఎక్స్ ప్రెస్ మరింత అందంగా, మరిన్ని సౌకర్యాలతో ప్రయాణికులను అలరించనుంది. ముంబై, ఢిల్లీ రెండు ప్రధాన నగరాల మధ్య తిరిగే రాజధాని ఎక్స్ ప్రెస్ బోగీలను అందంగా తీర్చిదిద్ది, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలను అందించేందుకు రైల్వేశాఖ పనులు ప్రారంభించింది. ఈ సందర్భంగా వెస్ట్రన్ రైల్వే స్ సీపీఆర్వో రవీందర్ భాకర్ మాట్లాడుతూ, ఆపరేషన్ స్వర్ణ్‌లో భాగంగా ప్రధాన మార్గాల్లో పయనించే రాజధాని, శతాబ్ది ఎక్స్ ప్రెస్ వంటి ముఖ్యమైన రైళ్లలో సౌకర్యాలను మరింతగా మెరుగుపరుస్తున్నట్లు చెప్పారు. ఈ సౌకర్యాలను మెరుగుపరిచేందుకు ఒక్కో రైలుకు రూ.50 లక్షలను ఆయా రైల్వే డివిజన్లు వెచ్చించనున్నట్లు చెప్పారు. భద్రత, సమయపాలన, పరిశుభ్రత, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు వంటి పరిమితులను దృష్టిలో పెట్టుకుని ఆయా రైళ్లలో మార్పులు చేర్పులు చేస్తున్నట్టు తెలిపారు. ఇక్కడ ఆనందించదగ్గ విషయమేమంటంటే, ఎక్కువ ఛార్జీలు లేకుండానే అదనపు సౌకర్యాలను ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకొస్తున్నట్టు చెప్పారు. ముంబై – రాజధాని ఎక్స్ ప్రెస్ లో వినైల్ యాంటీ–గ్రాఫిటీతో తయారు చేసిన విండోస్, వాటిపై అందమైన పెయింటింగ్స్, ఎల్ ఈ డీ లైట్స్, మెరుగైన బెర్తులు, వాష్ బేసిన్స్, టాయిలెట్స్ లో నాణ్యత కలిగిన బేసిన్స్, టాయిలెట్ పేపర్ డిస్పెన్సర్స్, సోప్స్, తదితర సౌకర్యాలను మెరుగైన రీతిలో అందించనున్నారు.

ఈ ఏడు స్కామ్ బయటకు రాకపోతే నీరవ్ తప్పించుకునేవాడే

● ఈ ఏడాదే ఐపీవోకు రావాలనుకున్న ఫైర్ స్టార్ డైమండ్ ● ఐపీవోకు అనుమతి పొందిన నక్షత్ర వరల్డ్ ● ఈ రెండూ నీరవ్ మోదీ, మోహుల్ చోక్సీలకు చెందినవి ● స్కామ్ బయటకు రావడంతో డోర్లు క్లోజ్ ● నీరవ్‌కు రెండు దేశాల్లో పౌరసత్వం ● నీరవ్‌కు బ్రెజిల్ పౌరసత్వం కూడా ఉన్నట్లు డౌట్ ● తాను భారత పౌరుడినేనని నీరవ్ మోదీ ప్రకటన ● ఆయన గురించి పలాన్‌పూరి జైన్ వర్గానికి బాగా తెలుసు ● రూ. 17 వేల కోట్లకు పెరిగిన నీరవ్ మోదీ మోసం ● వెల్లడించిన ఐటీ శాఖ నివేదిక ● ఇప్పటికే నలుగురిని అరెస్ట్ చేసిన సీబీఐ ● వారిని విచారిస్తున్నామన్న ఐటీ అధికారులు



న్యూఢిల్లీ: వజ్రాభరణాల వ్యాపారి నీరవ్ మోదీ పంజాబ్ నేషనల్ బ్యాంకును రూ.11,400 కోట్ల మేర మోసం చేసిన స్కామ్ వెలుగు చూసి ఉండకపోతే అతడు, అతడి సమీప బంధువు, గీతాంజలి జెమ్స్ అధినేత మోహుల్ చోక్సీల పంట పండి ఉండేది. ఎలాగంటారా...? రూ.15,000 కోట్ల టర్నోవర్ ఉన్న నీరవ్ మోదీ కంపెనీ ఫైర్ స్టార్ డైమండ్ ఈ ఏడాదే పబ్లిక్ ఇష్యూకు రావాలనుకుంది. దీనిద్వారా మోదీ తన కంపెనీలో కొంత వాటాను ఐపీవోలో విక్రయించి నిధులు రాబట్టాలనుకున్నారు. అలాగే, గీతాంజలి జెమ్స్ కు చెందిన నక్షత్ర వరల్డ్ ఐపీవోకు వచ్చేందుకు గత ఏడాది సెబీని సంప్రదించగా, 2017 నవంబర్ లోనే అనుమతి లభించింది. ఇంత వరకు నిధుల సమీకరణ చేయలేదు. ఇంతలోనే స్కామ్ లీకయిపోయింది. ఒకవేళ పీఎన్ బీ లో ఎల్ వోయూల స్కామ్ వెలుగు చూసి ఉండకపోతే ఈ రెండు ఐపీవోలు ఈ ఏడాది పూర్తయి ఉండేవని విశ్లేషకులు భావిస్తున్నారు. వీరి మోసం వెలుగు చూడడంతో నిందితులైన బడా వ్యాపారవేత్తలు గత నెలలోనే దేశం విడిచిపెట్టి వెళ్లిపోయినందున ఇక ఐపీవోలకు అవకాశం లేనట్టే. మొత్తానికి సామాన్య ఇన్వెస్టర్లు ఈ మాత్రమన్నా సేఫ్ అయ్యారు.

కాగా, పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ)ను దాదాపు రూ.11300 కోట్ల మేర మోసం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీకి రెండు దేశాల్లో పౌరసత్వం ఉన్నట్లు ఇదే వ్యాపారంతో సంబంధమున్న పలువురు చెబుతున్నారు. మోదీ తన సోదరుడు నిషాల్ మాదిరిగానే చాలాకాలంగా బెల్జియం పౌరసత్వం కల్గి ఉన్నారు. అయితే నిషాల్ తన ఇండియన్ పాస్ పోర్టును తిరిగిచ్చేసి, బెల్జియం పౌరసత్వం పొందినట్లు తెలిసింది. కానీ, నీరవ్ మోదీ మాత్రం తాను భారత పౌరుడినేనని ప్రకటించినట్లు సమాచారం. భారతదేశ వజ్రాల వ్యాపారంలో ఆధిపత్యం కలిగి ఉన్న పలాన్‌పూరి జైన్ వర్గానికి నీరవ్ ద్వంద్వ పౌరసత్వం గురించి బాగా తెలుసునని కొన్ని వర్గాలు పేర్కొంటున్నాయి. మరోవైపు నీరవ్ మోదీ భార్య అమీ అమెరికా పౌరురాలు. ఇక నిషాల్ భార్య ఇషిత గోవా గనుల వ్యాపారి దత్తరాజ్ సాల్గావోకర్ కుమార్తె. అంతేకాక రిలయన్స్ సంస్థల అధినేత దివంగత ధీరూభాయ్ అంబానీ మనుమరాలు కూడా కావడం గమనార్హం. మోదీ సోదరులు వారి కుటుంబాలు ఈ జనవరిలోనే భారత్‌ను విడిచి పారిపోయాయి. నీరవ్ మామ మెహుల్ చోక్సీ కూడా అప్పటి నుండే కనిపించకపోవడంతో పీఎన్‌బీ మోసానికి సంబంధించి అనేక అనుమానాలకు ఆస్కారం కల్గుతోంది. భారత్‌లో ఒకవైపు పీఎన్‌బీ వ్యవహారం కుదిపేస్తుంటే నీరవ్ మోదీ మాత్రం తొలుత స్విట్జర్లాండ్‌లోనూ తర్వాత న్యూయార్క్‌లోని ఓ హోటల్‌లో జల్సా చేస్తూ కనిపించినట్లు సమాచారం. కాగా, ఈడీ సలహా మేరకు నీరవ్ మోదీ, మెహుల్ చోక్సీల పాస్ పోర్టులను భారత విదేశాంగ శాఖ నాలుగు వారాల పాటు రద్దు చేసిన సంగతి తెలిసిందే.

డొనాల్డ్ ట్రంప్ కు, నీరవ్ మోదీకి ఉన్న సంబంధం: ఇండియాలో పంజాబ్ నేషనల్ బ్యాంకు సహా, 30కి పైగా బ్యాంకుల్లో వేల కోట్లకు పైగా మోసం చేసిన వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ ప్రస్తుతం న్యూయార్క్, మన్ హటన్ ప్రాంతంలో తలదాచుకున్నారన్న సంగతి తెలిసిందే. ఇక, ఆయనకు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు మధ్య ఉన్న సంబంధం గురించిన ఆసక్తికర కథనాలు మీడియాలో వస్తున్నాయి. నీరవ్ భార్య అమీ మోదీకి అమెరికా పాస్ పోర్టు ఉందన్న సంగతి తెలిసిందే. ట్రంప్ తో పాటు అమీ, నీరవ్ అంతా అమెరికాలోని ఒకే స్కూల్ లో విద్యను అభ్యసించారు. వీరు ముగ్గురూ ఫిలడెల్ఫియాలోని 'ద వార్టన్ బిజినెస్ స్కూల్'లోనే చదివారు. అమీ, నీరవ్ తొలిసారిగా కలుసుకున్నది కూడా ఇక్కడేనట. అయితే, నీరవ్ ఫస్ట్ ఇయర్ తరువాత చదువు మానేశాడు. ఇదిలావుండగా, రెండున్నరేళ్ల క్రితం తన వ్యాపార విస్తరణలో భాగంగా, న్యూయార్క్ లో నీరవ్ మోదీ ఓ కొత్త ఆభరణాల దుకాణాన్ని ఏర్పాటు చేస్తే, అప్పట్లో స్టోర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా కూడా వచ్చారు. ఇప్పుడు అమెరికాలో తలదాచుకున్న నీరవ్ ను ఇండియాకు రప్పించే యత్నాలను అధికారులు మొదలుపెట్టగా, వాటికి ట్రంప్ సర్కారు ఏ మేరకు మద్దతిస్తుందో వేచి చూడాలి.

ఇదిలావుండగా, పంజాబ్ నేషనల్ బ్యాంకులో జరిగిన కుంభకోణంపై ఆదాయపు పన్ను శాఖ సిద్ధం చేసిన నివేదిక మరింత కలకలం రేపుతోంది. ప్రముఖ వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ, ఇండియాలో బ్యాంకులను మోసం చేసింది సుమారు రూ. 11,300 కోట్లని భావిస్తుండగా, ఆయన చేసిన మోసం విలువ రూ. 17,600 కోట్ల వరకూ ఉంటుందని అంచనా వేస్తున్నట్టు ఐటీ శాఖ వర్గాలు వెల్లడించాయి.

గత సంవత్సరం మార్చి వరకూ ఈ మొత్తాన్ని వివిధ బ్యాంకుల నుంచి రుణాల రూపంలో నీరవ్ మోదీ, ఆయన మేనమామ మేహుల్ చౌక్సీ పొందారని ఈ నివేదికలో అధికారులు పొందుపరిచారు. ఈ కేసులో పోలీసులు ఇప్పటికే పీఎన్బీ మాజీ డిప్యూటీ జనరల్ మేనేజర్ గోకుల్ నాథ్ శెట్టి, మరో ముగ్గురు బ్యాంకు డైరెక్టర్లతో పాటు నీరవ్ మోదీ కంపెనీ డైరెక్టర్ హేమంత్ భట్ ను సీబీఐ అరెస్టు చేయగా తాము వారి నుంచి కూడా వివరాలు సేకరిస్తున్నట్టు ఐటీ శాఖ రిపోర్టు వెల్లడించింది. పీఎన్బీకి నీరవ్ మోదీ సమర్పించిన మూడు చిరునామాల్లో వజ్రాభరణ కంపెనీలే లేవని కూడా పేర్కొంది. రుణాలు తీసుకుంటున్న సమయంలో కంపెనీలు ఉన్న అసలైన చిరునామాలను సమర్పించలేదని తెలిపింది. పీఎన్బీ యాజమాన్యానికి ఇప్పటికే సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ నోటీసులు ఇచ్చిందని, వారిని కూడా విచారించాల్సి వుందని వెల్లడించింది. కాగా, సీబీఐ అభ్యర్థన మేరకు నీరవ్ మోదీపై ఇంటర్ పోల్ నుంచి లుకౌట్ నోటీసులు జారీ అయ్యాయి.

మరో నీరవ్!
రొటొమాక్ విక్రమ్ కొఠారీ

● ప్రకంపనలు సృష్టిస్తున్న రొటొమాక్ ● రూ. 800 కోట్ల రుణం తీసుకుని ఎగనామం ● అలహాబాద్ బ్యాంకు నుంచి రుణాలు ● యూనియన్ బ్యాంక్, ఐఓబీ నుంచి కూడా



న్యూఢిల్లీ: పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో భారీ కుంభకోణం మరవకుముందే అలాంటి తరహా మోసం మరొకటి వెలుగులోకి వచ్చింది. పీఎన్‌బీకి చెందిన ముంబయి శాఖలో రూ.11 వేలకోట్లకు పైగా అక్రమాలు చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడు పలు ప్రభుత్వరంగ బ్యాంకుల్లో కూడా మిలియన్ డాలర్ల కుంభకోణం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ప్రముఖ రొటొమాక్ పెన్నుల కంపెనీ మాతృసంస్థ భారత్‌లోని వివిధ బ్యాంకుల్లో రూ.800 కోట్ల రుణాలు తీసుకొని ఎగనామం పెట్టినట్లు సమాచారం. రొటొమాక్ కంపెనీ యజమాని అయిన విక్రమ్ కొఠారి ఐదు బ్యాంకుల్లో రూ.800 కోట్లకుపైగా రుణాలు తీసుకున్నట్లు సమాచారం. అలహాబాద్ బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులు పలు నియమాలను ఉల్లంఘించి కొఠారికి అప్పులు ఇచ్చినట్లు తెలుస్తోంది. కొఠారి యూనియన్ బ్యాంకు నుంచి రూ.485 కోట్లు, అలహాబాద్ నుంచి రూ.352 కోట్ల రుణం తీసుకున్నారు. అయితే ఆయన ఇప్పటివరకూ అసలును కానీ, వడ్డీని కానీ బ్యాంకులకు తిరిగి చెల్లించనట్లు తెలుస్తోంది.

కాన్పూరులోని కొఠారి కార్యాలయం కూడా గత కొన్ని వారాలుగా మూతపడి ఉంది. ఆయన కూడా కనిపించకపోవడం మరిన్ని ఊహాగానాలకు తావిస్తోంది. మరోవైపు ఈ ఘటనపై అలహాబాద్ బ్యాంకు మేనేజర్ స్పందిస్తూ.. కొఠారి ఆస్తులు అమ్మి సొమ్మును రికవరీ చేస్తామని తెలిపారు. ప్రముఖ వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ పీఎన్‌బీని మోసగించి రూ.11,400 కోట్లు అప్పుగా తీసుకున్న విషయం తెలిసిందే. ఈ ఘటన ప్రస్తుతం దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. ఇప్పుడు ఈ రొటొమాక్ వ్యవహారం ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందో వేచి చూడాలి.

ప్రతీ నాలుగు గంటలకు ఓ బ్యాంకు మోసం

● రిజర్వు బ్యాంకు చెబుతున్నది ఇదే ● రెండేళ్లలో 5200 మంది బ్యాంకు ఉద్యోగులకు శిక్ష ● మొదటి స్థానంలో స్టేట్ బ్యాంకు ● వెల్లడించిన ఆర్బీఐ నివేదిక ● మోసాల డేటాను సేకరిస్తున్న రిజర్వు బ్యాంకు



న్యూఢిల్లీ: దేశంలో ప్రతీ నాలుగు గంటలకు ఓ బ్యాంకు ఉద్యోగి మోసం కేసులో పట్టుబడుతున్నట్టు భారతీయ రిజర్వు బ్యాంకు (ఆర్బీఐ) డేటా ద్వారా తెలుస్తోంది. జనవరి 1, 2015 నుంచి మార్చి 31, 2017 వరకు మొత్తం 5,200 మంది బ్యాంకు ఉద్యోగులు మోసం కేసులో శిక్షకు గురయ్యారు. వీరందరూ ఆయా కేసుల్లో దోషులుగా తేలి శిక్షకు గురైనవారేనని ఆర్బీఐ నివేదిక చెబుతోంది. ఇటువంటి కేసులకు సంబంధించిన డేటాను 2017 నుంచి ఆర్బీఐ సేకరిస్తోంది. దోషులుగా తేలిన 5,200 మంది బ్యాంకు ఉద్యోగుల్లో 1,538 మంది భారతీయ స్టేట్ బ్యాంకు (ఎస్‌బీఐ)కి చెందిన వారు కాగా, ఐఓబీ ఉద్యోగులు 449 మంది, సెంట్రల్ బ్యాంకు నుంచి 406, యూనియన్ బ్యాంకు నుంచి 214, పీఎన్‌బీ నుంచి 184, 22 ఇతర పబ్లిక్ రంగ బ్యాంకులకు చెందిన 2,409 మంది ఉన్నారు. మోసం కేసుల్లో వేలాదిమంది బ్యాంకు ఉద్యోగులు పట్టుబడుతుండడం, శిక్షలకు గురవుతుండడంతో ఆర్బీఐ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఇటువంటి వారిపై ఓ కన్నేసేలా ప్రత్యేకంగా ఓ వ్యవస్థను తయారుచేసుకోవాలంటూ అన్ని బ్యాంకులకు ఆర్బీఐ సర్క్యులర్‌లు పంపింది.

ట్రంప్ బెదిరింపులతో ఇండియాకు నష్టం లేదు

● మన బైకులపై పన్నేసినా పోయేదేమీ లేదు ● హార్లే బైకులపై పన్నును తప్పు బట్టిన ట్రంప్ ● పన్ను తొలగించకుంటే భారత్ బైకులపై పన్ను వేస్తామని హెచ్చరిక ● వేసినా మనపై పెద్ద ప్రభావం ఏమీ ఉండదు ● అమెరికాకు ఎగుమతి అవుతున్నవి చాలా తక్కువే



న్యూఢిల్లీ: హార్లే డేవిడ్సన్ బైకులపై భారత్ దిగుమతి సుంకాన్ని విధించడాన్ని తప్పు పడుతూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తీవ్ర స్థాయిలో స్పందించడం వల్ల మనకొచ్చిన నష్టమేమీ లేదు. అమెరికాకు చెందిన హార్లే డేవిడ్సన్ బైకులపై మన దేశం ప్రస్తుతం 50 శాతం దిగుమతి సుంకం విధిస్తోంది. గతంలో ఇది 75 శాతంగా ఉంది. భారత్ నుంచి తమ దేశంలోకి దిగుమతి అవుతున్న బైకులపై అసలు పన్నే వేయడం లేదని, అదే విధంగా స్వేచ్ఛా వాణిజ్యంలో భాగంగా భారత్ కూడా ఇదే విధానం అనుసరించాలని ట్రంప్ డిమాండ్ చేశారు. భారత్ ఈ పన్నును తొలగించకపోతే తాము కూడా భారత్ నుంచి వచ్చే బైకులపై పన్నేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

కానీ హార్లే డేవిడ్సన్ బైకులపై మన దేశం ట్రంప్ ఒత్తిళ్లకు తలొగ్గి దిగుమతి సుంకాన్ని ఎత్తేసినప్పటికీ ఆ కంపెనీ పరిస్థితి మారే అవకాశాలు కనిపించడం లేదు. ఎందుకంటే ప్రపంచవ్యాప్తంగా ఈ బైకుల విక్రయాలు తగ్గుతూ వస్తున్నాయి. మాతృదేశం అమెరికాలో ఈ బ్రాండ్ వాహనాల విక్రయాలు గతేడాది 8.5 శాతం తగ్గాయి. భారత్ తో కూడిన ఆసియా పసిఫిక్ లోనూ 7.7 శాతం పడిపోయాయి. లాటిన్ అమెరికాలో 2.6 శాతం, మొత్తం మీద ప్రపంచవ్యాప్తంగా 6.7 శాతం తగ్గాయి. ముఖ్యంగా గడిచిన డిసెంబర్ క్వార్టర్లో అమెరికాలో 11.1 శాతం మేర పడిపోయాయి. ఆసియా పసిఫిక్ లో అయితే ఈ క్షీణత 11.8 శాతంగా ఉంది. ఈ బ్రాండ్ బైకుల ఖరీదు మన దేశంలో రూ.లక్షల్లో ఉంటుంది. హార్లే ప్రభ పడిపోతున్న క్రమంలోనే ట్రంప్ హెచ్చరికలు రావడం వ్యూహాత్మకమే. ఇక భారత్ దిగుమతి సుంకం తగ్గించడం వల్ల హార్లేకు ఒనగూరేదేమీ లేదని తెలుస్తోంది. మరోవైపు ట్రంప్ అన్నట్టుగా భారత బైకులపై దిగుమతి ట్యాక్స్ వేసినా గానీ పెద్దగా ప్రభావం ఏమీ ఉండదని నిపుణులు అంటున్నారు. ఎందుకంటే మన దేశం నుంచి ఎగుమతి అవుతున్న బైకుల్లో అమెరికాకు వెళ్లేవి ఒక శాతం లోపేనని పేర్కొంటున్నారు.

ఎన్‌ఎండీసీకి మైనింగ్ టుడే అవార్డు



హైదరాబాద్: ప్రతిష్ఠాత్మక ఎగ్జిబిషన్ స్టాల్ పురస్కారమైన మైనింగ్ టుడే–2018 అవార్డును నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్‌ఎండీసీ) కైవసం చేసుకున్నది. హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో జరిగిన ఇంటర్నేషనల్ మైనింగ్ కాన్ఫరెన్స్: విజన్ 2040 కార్యక్రమంలో ఈ అవార్డును రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి జగదీశ్ రెడ్డి చేతుల మీదుగా సంస్థ డైరెక్టర్(టెక్నికల్) డాక్టర్ నరేంద్ర కె నందా అందుకొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీశాఖ మంత్రి జోగు రామన్న పాల్గొన్నారు. మైనింగ్ రంగంలో చోటుచేసుకున్న అభివృద్ధిని, ఎదుర్కొన్న సమస్యలను మైనింగ్ టెక్నాలజీ పై జరిగిన టెక్నికల్ సెషన్‌లో నరేంద్ర కె నందా వివరించారు. రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగం మైనింగ్ రంగంలో మరిన్ని కొత్త ప్రయోగాలు, పరిశోధనలు చేయాల్సిన అవసరమున్నదని తెలిపారు.

బాయిస్ బ్లూకి 3.1 కోట్ల భారతీయులు ఫిదా

ముంబై: గత ఫిబ్రవరి 3న జరిగిన ఐసీసీ అండర్ 19 వరల్డ్ కప్ ఫైనల్స్ స్టార్ స్పోర్ట్స్ ఛానల్‌లో ప్రసారం కాగా, భారత్‌లో మొత్తం 3.1కోట్లమంది క్రీడాభిమానులు దీనిని వీక్షించారు. 2016లో జరిగిన ఐసీసీ వరల్డ్ కప్ అండర్ 19 ఫైనల్స్‌కు మించి ఈసారి వీక్షకుల సంఖ్య10శాతం పెరిగింది. స్టార్ స్పోర్ట్స్ వీక్షకుల సంఖ్యను మరింతగా పెంచుకునేందుకు ఫీచరింగ్ టీవీ, రేడియో, డిజిటల్ క్యాంపెయిన్ తదితర మాధ్యమాలద్వారా విశేష ప్రచారం కల్పిస్తోంది. కాగా ఐసీసీ వరల్డ్ కప్ అండర్ 19కు క్రికెటర్లరు విరాట్ కోహ్లీ, యువరాజ్ సింగ్, మహమ్మద్ కైఫ్, రవీంద్ర జడేజా తదితర ఇతర ఆటగాళ్లు మద్దతుగా నిలిచి ఆటను విజయవంతం చేశారని స్టార్ స్పోర్ట్స్ తెలిపింది.

రోడ్డు భద్రతపై టయోటా కిర్లోస్కర్ అవగాహన



న్యూఢిల్లీ: ప్రముఖ టయోటా కిర్లోస్కర్ మోటార్(టీకేఎం) దేశ రాజధాని ఢిల్లీలో చిన్నారుల కోసం రోడ్డు భద్రతా అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించింది. దీనిని ఢిల్లీ ట్రాఫిక్ పోలీస్, ఐఎల్ అండ్ఎఫ్ ఎస్ ఎడ్యుకేషన్ అండ్ టెక్నాలజీ సర్వీస్ లిమిటెడ్ సంయుక్తంగా నిర్వహించాయి. టొయోటో సేఫ్టీ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం(టీఎస్ఈపీ)లో భాగంగా సంస్థ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా టయోటా కిర్లోస్కర్ మోటార్ వైస్ ప్రెసిడెంట్ నవీన్ సోని మాట్లాడుతూ దేశంలో రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించని కారణంగా తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇది దేశాభివృద్ధికి అటంకంగా పరిణమించింది. దీనిని గుర్తించే తాము రోడ్డు భద్రతా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఆన్‌లైన్ గేమింగ్ పోర్టల్‌కు ప్రచారకర్తగా అమీ



ముంబై: ప్రముఖ బ్రిటీష్ మోడల్, బాలీవుడ్ నటి అమీజాక్సన్ తాజాగా అత్యంత ప్రజాదరణ పొందిన ఆన్‌లైన్ రమ్మీ పోర్టల్‌కు ప్రచారకర్తగా జతచేరింది. తొలిసారిగా రమ్మీ పోర్టల్ ఆమెను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించుకుంది. కాగా రమ్మీ పేషన్ డాట్ కాం లండన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ లిస్టెడ్ కంపెనీల జాబితాలో ఉంది. అమీజాక్సన్ పలు కోలీవుడ్ సినిమాల్లో నటించింది. ఈ సందర్భంగా అమీ జాక్సన్ మాట్లాడుతూ ప్రముఖ ఆన్ లైన్ గేమ్ రమ్మీ పేషన్ ప్రచారకర్తగా చేరడం ఆనందంగా ఉంది. రమ్మీ గేమ్ మన మేథో శక్తిని పెంపొందింపజేస్తుంది. తద్వారా మన జీవితంలో పాజిటివ్ మార్పులు సంతరించుకుంటాయని భావిస్తున్నానని పేర్కొంది.

మిస్ ఇండియా పోటీలకు ముగ్గురు తెలంగాణ యువతుల ఎంపిక



హైదరాబాద్: మిస్ ఇండియా పోటీలకు తెలంగాణ నుంచి ముగ్గురిని ఎంపిక చేశారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఎఫ్‌బీబీ కలర్స్ ఫెమినా మిస్ ఇండియా బ్యూటీ కాంటెస్ట్ తుది ఆడిషన్స్ శనివారం సందడిగా జరిగాయి. అమీర్‌పేట్‌లోని బిగ్‌బజార్‌లో నిర్వహించిన ఆడిషన్స్‌లో నగరానికి చెందిన శ్రేయా కామవరపు, స్ఫటిక సూరపనేని, సిమ్రాన్ చౌదరిలను తెలంగాణ తరఫున మిస్ ఇండియా పోటీలకు ఎంపిక చేశారు. ప్రపంచ సుందరి నీలి కిరీటాన్ని మళ్లీ భారత్ ముంగిట ఉంచాలనుకునే వారికి నేహా ధూపియా, పూజా చోప్రా, పూజా హెగ్డే, రకుల్ ప్రీత్‌సింగ్ వంటి వారు శిక్షణ ఇవ్వనున్నారు. ఢిల్లీతో సహా దేశ వ్యాప్తంగా 30 రాష్ట్రాల్లో నిర్వహించే ఈ ఎంపిక ప్రక్రియలో అర్హత పొందిన వారు భారతదేశం తరఫున ప్రపంచ సుందరి పోటీల్లో పాల్గొంటారు. మే 13న ముంబయిలో అంతిమ పోటీలు నిర్వహిస్తారని నిర్వాహకులు తెలిపారు.

జీ5ని ఆవిష్కరించిన జీల్




న్యూఢిల్లీ: ప్రముఖ జీ ఎంటర్‌టెయిన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ సరికొత్త డిజిటల్ ఎంటర్‌టెయిన్‌మెంట్ వేదిక అయిన జీ5ని ఆవిష్కరిస్తున్నట్లు మీడియా సమావేశంలో జీ ఇంటర్నేషనల్, జీ5 గ్లోబల్ సీఈఓ అమిత్ గోయెంకా ప్రకటించారు. దీంతో నేటినుంచి గ్లోబల్ మీడియా, ఎంటర్ టెయిన్‌మెంట్ పవర్ హౌస్ అయిన జీ ఎంటర్ టెయిన్‌మెంట్‌కు వన్ స్టాప్ డిజిటల్ కేంద్రంగా జీ5 ఉండనుంది. ఈ సందర్భంగా జీ ఇంటర్నేషనల్, జీ5 గ్లోబల్ సీఈఓ అమిత్ గోయెంకా మాట్లాడుతూ జీ5 ఆవిష్కారంతో మమ్మల్ని మేము అభివృద్ధి నూతన దశలో చూసుకుంటున్నామన్నారు. మేము ఈ విభాగంలో పటిష్ఠ సేవలు, కలిగి ఉన్నామని భావిస్తున్నాం. మేము మా వినియోగదారులను ఎంత చక్కగా అర్థం చేసుకున్నాం. ఇకపై కంటెంట్‌ను వీక్షించే తీరుతెన్నులను ఇది మార్చివేయనుందన్నారు.

వాట్సాప్‌లో పేమెంట్ సేవలు
ఫోన్ పోయినా రికవరీ సాధ్యం

● వెంటనే సిమ్ కార్డులు బ్లాక్ చేయించాలి ● డీయాక్టివేట్ చేయాలని కోరుతూ వాట్సాప్ టీమ్ కు ఈ మెయిల్ ● 30 రోజుల్లోపు మళ్లీ రీయాక్టివేషన్ కు అవకాశం

న్యూఢిల్లీ: వాట్సాప్ నేడు ప్రతీ స్మార్ట్ ఫోన్లో ఉండే కమ్యూనికేషన్, మెస్సేజింగ్ యాప్. భారత్ లో 20 కోట్ల మంది దీన్ని వినియోగిస్తున్నారు. వాట్సాప్ తాజాగా పేమెంట్ సేవల్ని ఆరంభించింది. అంటే వాట్సాప్ నుంచే యూపీఐ ఆధారిత పేమెంట్స్ చేయవచ్చు. మరి ఈ నేపథ్యంలో పొరపాటున ఫోన్ కోల్పోతే, చోరీకి గురైతే భద్రత పరంగా ఏం చేయాలన్నది చూద్దాం. ఫోన్ వేరే వారి చేతిలో పడితే వాట్సాప్ ను దుర్వినియోగం చేయకుండా ఉండేందుకు ముందుగా ఆ ఫోన్లో ఉన్న సిమ్ కార్డు నెట్ వర్క్ సంస్థలకు కాల్ చేసి బ్లాక్ చేయించాలి. అలా చేస్తే ఆ నంబర్లపై వాట్సాప్ ఆథెంటికేషన్ మరొకరు చేయడానికి సాధ్యపడదు. తర్వాత డూప్లికేట్ సిమ్ తీసుకుని మరొక హ్యాండ్ సెట్ లో వేసుకున్న తర్వాత అదే నంబర్ పై తిరిగి వాట్సాప్ ను ఇన్ స్టాల్ చేసుకోవడం ద్వారా కోల్పోయిన డేటాను రికవరీ చేసుకోవచ్చు. ఒక నంబర్ పై వాట్సాప్ ఏక కాలంలో ఒకే హ్యాండ్ సెట్ లో పనిచేస్తుంది. కనుక మరొకరు వాడుకునే అవకాశం ఉండదు. లేదంటే వాట్సాప్ టీమ్ కు ఈ మెయిల్ చేయవచ్చు. కంట్రీ కోడ్, మొబైల్ నంబర్ తెలియజేస్తూ ఆ నంబర్ పై ఉన్న వాట్సాప్ ను తాత్కాలికంగా డీయాక్టివేట్ చేయాలని కోరొచ్చు. మీ హ్యాండ్ సెట్ వేరే వారి చేతిలో పడిన తర్వాత అందులోని సిమ్ కార్డులను బ్లాక్ చేయించినప్పటికీ... అప్పటికే ఆథెంటికేట్ చేసి ఉండడం వల్ల వైఫై పై వాట్సాప్ పనిచేస్తుంది. అందుకే అకౌంట్ ను డీయాక్టివేట్ చేయాలని కోరుతూ వాట్సాప్ కు మెయిల్ చేయాలి. తిరిగి దాన్ని రీయాక్టివేట్ చేసుకోవడానికి యూజర్ కు 30 రోజుల సమయం ఉంటుంది. అంటే అప్పటి వరకు డేటా అంతా భద్రంగా సేవ్ అయి ఉంటుంది. 30 రోజుల తర్వాత ఆ నంబర్ పై ఉన్న వాట్సాప్ తాలూకు డేటా అంతా ఎరేజ్ చేయడం జరుగుతుంది.

హైదరాబాద్‌లో బీఎండబ్ల్యు గోల్ఫ్ పోటీలు



హైదరాబాద్: ప్రముఖ బీఎండబ్ల్యు ఇండియా అమెచ్యూర్ గోల్ఫ్ టోర్నమెంట్ ఎడిషన్–బీఎండబ్ల్యు గోల్ఫ్ కప్ ఇంటర్నేషనల్–2018ని హైదరాబాద్‌లో నిర్వహించింది. బీఎండబ్ల్యు గోల్ఫ్‌కప్ ఇంటర్నేషనల్ 50కి పైగా దేశాల్లో లక్షమంది అమెచ్యూర్ గోల్ఫర్లతో 800కు పైగా టోర్నమెంట్‌లను ప్రపంచంలోని గోల్ఫ్ కోర్సుల్లో నిర్వహిస్తూ వస్తోంది. ఈ సందర్భంగా బీఎండబ్ల్యు గ్రూపు ఇండియా ప్రెసిడెంట్ విక్రమ్ పావాహ్ మాట్లాడుతూ బీఎండబ్ల్యు గోల్ఫ్ కప్ ఇంటర్నేషనల్ పలు విధానాల్లో అత్యుత్తమ టోర్నమెంట్. కాగా బీఎండబ్ల్యు గోల్ఫ్‌కప్ ఇంటర్నేషనల్ భారతదేశంలో అత్యంత ప్రత్యేక గోల్ఫ్ టోర్నమెంట్ శ్రేణిగా ఉందన్నారు.

విశాఖలో కేటీఎం ఆరెంజ్ డే విజయవంతం



వైజాగ్: యురోపియన్ రేసింగ్ లెజెండ్, కెటిఎం, మరోమారు విజయవంతమైన ఆరెంజ్ డే ని తమ వినియోగదారులు, మోటార్‌సైకిల్ ఉత్సాహవంతుల కోసం వైజాగ్‌లో నిర్వహించింది. ఈ ఆరెంజ్ డేని కెటిఎం జీన్స్ యొక్క అనుభవాలని వినియోగదారులు ఆస్వాదించేందుకు ప్రత్యేకంగా తీర్చిదిద్దారు. తమ డ్యూక్స్ మరియు ఆర్‌సీల శక్తివంతమైన పనితీరుని కెటిఎం యజమానులు పూర్తిగా తెలుసుకునేందుకు సహ కెటిఎం యజమానులని రేస్ ట్రాక్‌పై కలుసుకునే అవకాశాన్ని ఇది కల్పించింది. ఈ సందర్భంగా బజాజ్ ఆటో లిమిటెడ్ ప్రెసిడెంట్ అమిత్ నంది మాట్లాడుతూ కెటిఎం బ్రాండ్ సంస్కృతి రేసింగ్‌తో అంతర్భాగం. రేస్‌ట్రాక్‌పై కెటిఎం బైక్ అందించే థ్రిల్ మా కెటిఎం యజమానులు పూర్తిగా ఆస్వాదించటంతో పాటుగా ప్రశంసించాలని మేం కోరుకుంటామన్నారు.

భార్యతో సంబంధం పెట్టుకున్నాడని, పనివాడి కళ్లల్లో యాసిడ్ పోయించిన యజమాని

పాట్నా : తాను పనిలో పెట్టుకున్న వ్యక్తి తన భార్యతోనే వివాహేతర సంబంధాన్ని నడుపుతూ ఉండడం తట్టుకోలేని ఓ యజమాని అతని కళ్లలో యాసిడ్ పోయించిన ఘటన బీహార్‌లో కలకలం రేపింది. పోలీసులు వెల్లడించిన మరిన్ని వివరాల ప్రకారం, బెగుసరాయ్ పరిధిలోని పిప్రా చౌక్ సమీపంలో ఈ ఘటన జరిగింది. సమస్తిపూర్ జిల్లాకు చెందిన బాధితుడు బరౌనీ గ్రామంలో ఓ భూస్వామి వద్ద ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో అతని భార్యతో డ్రైవర్ సంబంధాన్ని పెట్టుకున్నాడు. ఈ నెల 6న వారిద్దరూ కలసి పారిపోగా అతనిపై కిడ్నాప్ కేసు కూడా నమోదైంది. ఆపై ఆమె 16న కోర్టు ముందు హాజరై స్టేట్‌మెంట్ ఇవ్వగా, భర్తతో కలసి వెళ్లాలని కోర్టు సూచించింది. ఆపై భర్త వద్దకు వచ్చిన తరువాత కూడా, తాను డ్రైవర్‌తోనే ఉండాలని భావిస్తున్నట్టు తెలిపింది. ఈ విషయమై వారి కుటుంబంలో గొడవ కూడా జరిగింది. ఆపై శనివారం చిన్న హోటల్‌లో ఉన్న బాధితుడిని బయటకు లాక్కువచ్చిన సదరు భూస్వామి బావమరిది, మరికొందరు ఆయన కళ్లల్లో ఓ సిరంజి సాయంతో యాసిడ్ పోశారు. తీవ్రంగా కొట్టారు. ఆపై హనుమాన్ చౌక్ సమీపంలో పడేసి పోయారు. స్థానికులు అతన్ని ఆసుపత్రిలో చేర్పించగా, చూపు పోయినట్టు వైద్యులు తెలిపారు. ఈ కేసులో ఓ వ్యక్తిని అరెస్ట్ చేశామని, మిగతావారి కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు.



స్వదేశం వస్తున్న వారికి ఉచిత టిక్కెట్లు ఇచ్చిన వైఎస్ఆర్‌సీపీ సభ్యులు

కువైట్ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కువైట్ సభ్యులు అక్కడి ప్రభుత్వం ప్రకటించిన క్షమాభిక్ష ద్వారా స్వదేశం వెళుతున్న కోడూరు వాసులకు ఉచిత టిక్కెట్లు ఇప్పించారు. భారత రాయబార కార్యాలయం వద్ద కమిటీ సభ్యుల సహకారంతో పోలి బుజ్జమ్మ (వెంకటరెడ్డి పల్లి, అరుంధతి వాడ), పెంచల సురేష్ (వెంకటరెడ్డి పల్లె, గిరిజన కాలనీ), గంపల నారాయణ (బైనపల్లి, ఎస్సీ కాలనీ) భారత కార్యాలయ అధికారి సెకండ్ సెక్రెటరీ నారాయణ స్వామి వీరికి టిక్కెట్లు ఇప్పించారు. ఈ విషయాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గల్ఫ్, కువైట్ కన్వీనర్లు ఇలియాస్, ముమ్మడి బాలిరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బాలిరెడ్డి మాట్లాడుతూ, గత నెల 29 నుంచి అకామా (రెసిడెన్సీ) లేని వారు



స్వస్థలాలకు వెళ్లిపోవచ్చని కువైట్ ప్రభుత్వం ప్రకటించింది. అప్పటి నుంచి ప్రతి రోజు భారత కార్యాలయం వద్దకు వచ్చే తెలుగు వారికి సహకారం అందిస్తున్నామన్నారు. అందులో భాగంగానే ఈ ముగ్గురికి కూడా అవుట్ పాస్‌లు ఇప్పించామని చెప్పారు. కమిటీ సభ్యులు, దాతల సహకారంతో ఈ ముగ్గురికి ఉచిత టిక్కెట్లు ఇప్పించిన ప్రధాన కోశాధికారి నాయని మహేశ్వర్ రెడ్డికి అభినందనలు తెలిపారు. మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ఇంత వరకు రాష్ట్ర ప్రభుత్వం తరపు నుంచి ఎటువంటి సహాయమూ అందకపోవడం సిగ్గుచేటని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం తరపున అధికారులు కువైట్ వచ్చి తెలంగాణ వారికి సహకారం అందించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్లు గోవిందు నాగరాజు, ఎంవి నరసా రెడ్డి, గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడు పి రెహమాన్ ఖాన్, మీడియా ఇన్‌చార్జ్ ఆకుల ప్రభాకర్ రెడ్డి, బీసీ ఇన్‌చార్జ్ రమణ యాదవ్, లలితారాజ్, యూత్ ఇన్‌చార్జ్ మర్రి కల్యాణ్, మైనారిటీ సభ్యుడు షేక్ రహ్మతుల్లా తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

చంద్రబాబు నిజం చెప్పాలి



బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు ఏపీకి రు 1600 కోట్లు ఇచ్చిందని ఎంతఖర్చు చేసినారో,ప్రకటించాలని బహిరంగంగా టీడీపీకి పై ధ్వజమెత్తారు. కేంద్రప్రభుత్వం పోలవరంకు నిధలు ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం, పోలవరం నిర్మాణం మేము చేపట్టుతున్నామని చెపుతున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ పధకాలు రాష్ట్ర ప్రభుత్వ పథకాలుగా ప్రచారం చేసుకుంటున్నారని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. బీజేపీ నేతలు ఆంధ్రప్రదేశ్ విభజన హామీలను సక్రమంగా అమలు చేయడంలేదని, తామెంతో అ సంతృప్తిగా ఉన్నామని శనివారం సీఎం చంద్రబాబు కీలక వాఖ్యాలు చేయడంతో ఆదివారం విజయవాడలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గం సమావేశం మైంది. టీడీపీ నేతలు నిజాన్ని దాచిపెట్టి, ప్రజలకు అవాస్తవాలను చెపుతున్నారని బీజేపీ నేతలు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం నిధులుగా ప్రచారం చేసుకుంటుందని ఆరోపించారు. రాష్ట్రానికి మేలు చేయాలని కేంద్రం అలోచనలు చేస్తుందన్నారు. బీజేపీ ఎమ్మెల్సీ మాధవ్ మాట్లాడుతూ తమ పార్టీపై మూకుమ్మడిగా దాడి జరుగుతుందని,తాము సంయమనం పాటిస్తున్నా టీడీపీ నేతలు నోరు పారేసుకుంటున్నారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో జరుగుతున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాలకు బీజేపీయే కారణమని వెల్లడించారు.మిత్ర పక్షం మాపై చేస్తున్న దాడిని తిప్పికొడతామని బీజేపీ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు తేల్చి చెప్పేశారు. ఏపీ ప్రజలకు అన్ని వివరాలు తెలియ చేస్తామని,విభజన హామీలు అమలు చేయడానికి మూడేళ్ల కాలంలో చాల చేశామని తెలిపారు. టీడీపే నేతలు మిస్టర్ ప్రైమ్ మినిస్టర్ అని సంబోధించి ఏదో ఘన కార్యం సాధించినట్లు భావిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రిగారు ఇకపై జాగ్రతగా మాట్లాడండి అని టీడీపీ నేతలపై ధ్వజమెత్తారు. ఈవ్యవహారం టీడీపీ-బీజేపీ బందం ఎంతవరకు దారి తీస్తుంది,విడిపోయి వచ్చే ఎన్నికల్లో వేరువేరేగా పోటీ సేచే అవకాశం స్పష్టంగా కనిసిస్తుందని అంటున్న రాజకీయ విశ్లేషకులు



రజనీ ఇంటికి కమల్

సినిమాలు, రాజకీయాల్లో తమ దారులు వేరని, ఇద్దరి దారులు వేరైనప్పటికీ ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశంతోనే రాజకీయాల్లోకి వస్తున్నామని చెప్పారు. సూపర్ స్టార్ రజనీకాంత్‌ను ప్రముఖ నటుడు కమలహాసన్ మరో మారు కలిశారు. చెన్నైలోని రజనీ నివాసానికి కమల్ ఆదివారం వెళ్లారు. భేటీ అనంతరం మీడియాతో కమల్ మాట్లాడుతూ, రజనీకాంత్‌ను కలిసింది రాజకీయాల నేపథ్యంలో కాదని, తమిళనాడులో తన రాజకీయ పర్యటన ప్రారంభించనున్న విషయాన్ని ఆయనకు చెప్పేందుకు వచ్చానని తెలియజేశారు. తన పర్యటనకు ముందు అందరినీ ఓసారి కలవాలని అనుకున్నానని, ఈ నేపథ్యంలోనే రజనీని కలిసానని చెప్పారు.

ఈ నెల 21న తన రాజకీయ పార్టీని ప్రకటిస్తున్నానని, స్నేహితులు, శ్రేయోభిలాషులను కలుస్తున్నానని, ఇందులో ఎలాంటి రాజకీయ కోణమూ లేదని స్పష్టం చేశారు. గతంలో కూడా చాలా మంది ప్రముఖులను తాను కలిశానని, రజనీకాంత్ తన ప్రాణమిత్రుడని, అందుకే కలిశానని పేర్కొన్నారు.

పవన్‌కు జగన్ సవాల్



చిత్తశుద్ది ఉంటే అవిశ్వాసానికి వెళ్లండి అని అంటారు పవన్ కళ్యాణ్ ఏ ఉద్దేశంతో చెబుతున్నా వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ అవిశ్వాసానికి సిద్దమని జగన్ పేర్కొన్నారు. తమ పార్టీ ఎంపిల చేత వచ్చే పార్లమెంట్ సమావేశాలలో మార్చి5 వ తేదినుంచి ప్రత్యేక హోదా కోసం పోరాటం చేస్తామని దానికి కేంద్రం దిగి రాని పక్షంలో ఏప్రిల్ 6న రాజీనామాలు, అవిశ్వాసం కూడా పెడుతామని తెలి పారు. అయితే పవన్ కళ్యాణ్ చంద్రబాబుతో మాట్లాడి అవిశ్వాసానికి సిద్దంచే స్తారా పార్లమెంట్‌లో అవిశ్వాసం పెట్టాలంటే 54 మంది ఎంపిలు కావాలని అందుకు తమ పార్టీ ఎంపిలు సిద్దంగా ఉంటారని జగన్ అన్నారు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ పాట్నర్స్ అని మరోసారి ప్యాకేజిల పేరుతో ప్రజలను మోసం చేయకుండా ప్రత్యేక హోదాపై మాట్లాడాలని అన్నారు. చంద్రబాబునాయుడు ప్రత్యేక హోదాకు పాతరేసి ప్యాకేజిలకు సిద్దపడి నాలుగు సంవత్సరాలు గడిచిన తరువాత ప్రజల చెవిలో పూలు పెడుతున్నారని విమర్శించారు. గత మూడు బడ్జెట్ సమావేశాల్లో బిజేపితో కలిసిన చంద్రబాబు ఈ ఏడాది బడ్జెట్ తరువాత చంద్రబాబు ఒక్క మాట మాట్లాడం లేదన్నారు. పవన్ కళ్యాణ్ వాస్తవాలను వెళ్లడిస్తాం అంటూ జేఎఫ్‌సిని ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వం ఎంత ఇచ్చింది రాష్ట్రం ఎంత తీసుకుంది అని నేడు నిర్థారణ చేపడుతారా అని ఎద్దేవ చేశారు. పవన్‌కళ్యాణ్, చంంద్రబాబులు ఇక చేసేది ఏమి లేదని చేయాల్సింది చేస్తే చాలని అలాకాకుండా కోడిగుడ్డుపై ఈకలు పీకడం కాదు ప్రత్యేక హోదా కోసం అడ గాలని అన్నారు. చంద్రబాబు ఇప్పటి వరకు చేసిన డ్రామాలు చాలని ప్రజలు అన్ని గమనిస్తున్నారని గత 15 రోజులుగా చంద్రబాబు డ్రామాలు ప్రజలకు తెలుస్తున్నాయని విమర్శించారు. కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టి రెండు వారాలు అవు తుంది ఇప్పుడు చంద్రబాబు నాయుడు మొసలి కన్నీరు కారుస్తున్నాడు అని అన్నారు. ఎన్నికల దగ్గరపడుతున్నకొద్ది చంద్రబాబు తానా అంటే పవన్ అందుకు తందాన వేస్తున్నాడని పేర్కొన్నారు.

హోదా- ప్యాకేజి ఒక్కటేనా చంద్రబాబు : రాష్ట్ర విభజన సమయంలో చంద్రబాబు, బిజేపిలు రాష్ట్రాన్ని విభజించేటప్పుడు రాజ్యసభలో వెంకయ్యనాయుడు 5 సంవత్సరాలు కాదు ఆంధ్రప్రదేశ్‌కు 10 సంవత్సరాలు ప్రత్యేక హోదా ఇవ్వాలని చెప్పారు. తిరుపతిలో చంద్రబాబునాయుడు 10 సంవత్సరాలు కాదు 15 సంవత్సరాలు కావాలి అన్నారు కాని నేడు ప్యాకేజి అంటున్నారు హోదా, ప్యాకేజి ఒకటనేనా అని ప్రశ్నించారు. ప్రత్యేక హోదా వలన పరిశ్రమలు వస్తాయి, ఉద్యోగాలు లభిస్తాయి, పన్నులలో రాయితీ వస్తుంది ఇన్ని సౌకర్యాలు ఉంటే ప్యాకేజితో పన్నుల్లో రాయితీ వస్తుందా ఆ విషయం ప్రజలకు చెప్పగలవా చంద్రబాబు అని అడిగారు. రాజకీయ నాయకుడికి విశ్వసనీయత,నిజాయతీ అవసరమని అవి లేని వారు చంద్రబాబులా తయారవుతారని ఎద్దేవ చేశారు. రాష్ట్రంలో మద్యం నుంచి ఇసుక, బొగ్గునుండి మట్టి వరకు ఉన్నత స్థానంలో దోపిడి జరుగుతుండగా క్షేత్రస్థాయిలో జన్మభూమి కమిటీల పేరుతో అవినీతి, లంచాలు పెరిగాయన్నారు.

బంగారం ఇస్తాను అని వస్తారు

వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి చెందిన 23 మంది ఎమ్మెల్యేలను పశువుల్లా కొనుగోలు చేసిన చంద్రబాబు అందులో నలగురికి మంత్రిపదవులు ఇచ్చావు ఆ మంత్రులు ఏ పార్టీ వారో చెప్పగలవా అని ప్రశ్నించారు. ఇప్పటికే అనేక అబద్దాలు, మోసాలతో రాష్ట్రాన్ని సర్వనాశం చేసిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందన్నారు. ఎన్నికలు రానుండటంతో మరో సారి మోసం చేసేందుకు కొత్త పంధాతో వస్తారని ఇంటికి ఒక కేజి బంగారం, బెంజు కారు ఇస్తామంటారు నమ్మవద్దని అన్నారు.

నాలుగేళ్లు గడిచిపోయాయి

వైఎస్ జగన్ చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర 91వ రోజు పోకూరు నుంచి కందుకూరు పట్టణం వరకు కొనసాగింది. కందుకూరులోని పామూరు రోడ్డులో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు కనుచూపు మేర జనమే కనిపించారు. జగన్‌ను చూసేందుకు అతని మాటలు వినేందుకు ఇసుకవేస్తే రాలనంతగా జనం అభిమానులు తరలివచ్చారు. బహిరంగ సభలో జగన్ చూస్తూచూస్తునే 4 సంవత్సరాల కాలం గడిచిపోయిందని చంద్రబాబు పాలన లో ఏ ఒక్కరికైనా మంచి జరిగిందా అని ప్రశ్నించారు. నేడు చదువుకున్న పిల్లలు ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్నారు డ్వాక్రా రుణాలు మాఫీ కాక మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. రుణమాఫీ అవ్వకపోవడంతో రైతులు అప్పులపాలయ్యారు అని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రతికులాలల వారికి చంద్రాబాబు హామి ఇచ్చారు. ఏ ఒక్కరికి న్యాయం చేయలేదు అందరిని మోసంచేశాడని విమర్శించారు. ప్రస్తుత ఏ రాష్ట్రంలో లేని విధంగా పెట్రోలు,డీజల్ ధరలు మండిపోతున్నాయి. కరెంటు బిల్లులు పెరిగి పండగ వచ్చిందంటే ఆర్టీసి చార్జీలు పెంచి బ్లాక్‌లో టిక్కెట్లులా విక్రయిస్తున్నారు. రాష్ట్రంలో ఈ ప్రభుత్వంలో కరెంటు, ఆర్టీసి చార్జీలు మూడు సార్లు పెంచారన్నారు.

కరవు ప్రాంతాలుగా ప్రకటించలేదు

ప్రకాశం జిల్లాలో ఈ నాలుగేళ్ల కాలంలో 52 మండలాలకు గాను 42 మండలాలు కరువుతో అల్లాడిపోతున్నాయి. కనీసం ఈ ప్రభుత్వం 42 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించలేని దారుణమైన పాలన సాగుతుంది. ఎప్పుడూ లేని విధంగా జిల్లాలో 71 శాతం మైనస్‌లో వర్షపాతం నమోదు అయ్యింది. కరువుతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. 7 లక్షల మందికి గాను 3.9 లక్షల మందికి ఉపాధి హామి పథకం కింద పని లభించింది. అది కూడా 100 రోజులు పాటు పనికి గాను 50 రోజులు మాత్రమే పనికల్పించారు. ఈ ఏడాది కనీసం 50 రోజుల పనికూడా కల్పించకపోవడంతో దాదాపు 7 లక్షల మంది పనిలేక ఇతర ప్రాంతాలకు వలసలు పోవాల్సి వస్తోంది అన్నారు.

సోమశిల ప్రాజెక్టు పూర్తి ఆలోచన ప్రభుత్వానికి లేదా

వైఎస్సార్ హయాంలో సోమశిల ప్రాజెక్టు శంకుస్థాపనచేసి 100 కోట్లు రూపాయలు విడుదల చేశారు. 25 వేల ఎకారాలకు సాగునీరు అందించేందుకు ప్రాజెక్టును ప్రారంభించారు. కేవలం 20 కోట్లు ఖర్చుచేస్తే సోమశిల ప్రాజెక్టు పూర్తి అవుతుంది కాని ఈ ప్రభుత్వం సోమశిల ప్రాజెక్టును పూర్తిచేయాలనే ఆలోచన కూడా రావడం లేదన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గంలోని రామాయపట్నం పోర్టు, రాళ్లపాడు ప్రాజెక్టులు పూర్తి చేస్తామని జగన్‌హామి ఇచ్చారు.

ఆరోగ్యశ్రీలో మార్పులు తెస్తాం

వైఎస్సార్ హయాంలో 108కు ఫోన్ చేస్తే వెంటనే వైద్యం అందేది ప్రస్తుతం 108కు డీజల్, జీతాలు రావడం లేదనే సమాధానం వస్తుందని తెలిపారు. కందుకూరు ప్రాంతంలో కిడ్నీ బాధితులు ఎక్కువగా ఉన్నారు ఏ దైన ఆపరేషన్ చేయించుకోవాలంటే హైదరాబాద్‌కు వెళ్లాలి వారికి మెరుగైన వైద్యసేవాలు అందిస్తామన్నారు. వైద్యఖర్చు వెయ్యి రూపాయలు దాటితో పూర్తిగా వైద్యం అందిస్తామని జగన్‌హామి ఇచ్చారు. ఏ ఆసుపత్రిలోనైనా ఎక్కడి నుంచి అయితన ఆరోగ్య శ్రీ వర్తించేలా చేస్తామన్నారు. ఆపరేషన్‌చేయించుకున్న తరువాత రెస్ట్ తీసుకునే వారి రోజు వారి ఖర్చులవారికి కిడ్నివాదిగ్రస్తులకు, దీర్ఘకాలిక వ్యాధులతో ఇబ్బందిపడే వారికి 10 వేల రూపాయలపెక్షన్ ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిలు వైవి సుబ్బారెడ్డి, మేకపాటి రాజమోహన్‌రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు బాలినేని శ్రీనివాసులరెడ్డి, కందుకూరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ తూమాటి మాధవరావు, పీకేఆర్ వైకాపా నాయకులు, భారీగా కార్యకర్తలు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో బడుగులకు న్యాయం జరిగేనా?

లోటు రూ. 416 కోట్లుగా చూపారు. ఇందులో బీసీ సంక్షేమానికి రూ.10వేల కోట్లు, ఎస్సీల సంక్షేమానికి రూ.9,487కోట్లు, ఎస్టీల సంక్షేమానికి రూ.3,528కోట్లు, బ్రాహ్మణ సంక్షేమానికి రూ. 75 కోట్లు, కాపు కార్పొరేషన్‌కు రూ. 1000 కోట్లు, క్రైస్తవ ఫైనాన్స్ కార్పోరేషన్‌కు రూ. 35 కోట్లు కేటాయించారు. కాగా 2017-17లో బీసీ సబ్‌ప్లాన్ కింద రూ.8,832 కోట్ల నిధులను ప్రభుత్వం కేటాయించింది. వచ్చే బడ్జెట్‌లో ఇంకా పెంచే అవకాశం ఉందని అంటున్నారు. ఇక గత ఏడాది బడ్జెట్‌లో బీసీ పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల కోసం రూ.475 కోట్లు, బీసీ విద్యార్ధుల ఫీజు రీయంబర్స్‌మెంట్ కోసం రూ.993 కోట్లు, ఈబీసీ విద్యార్ధుల ఫీజు రీయంబర్స్‌మెంట్‌ఖు రూ.632 కోట్లు, బీసీ సంక్షేమ హాస్టళ్లకు రూ.28 కోట్లు, మేనేజ్‌మెంట్ వెల్ఫేర్ హాస్టళ్లకు రూ.82 కోట్లు, బీసీ రెసిడెన్సియల్ స్కూళ్ల నిర్వహణకు రూ.249 కోట్లు, బీసీ ఫెడరేషన్లకు రూ.195.47 కోట్లు, హాస్టళ్లు, స్కూల్ భవనాల నిర్మాణాల కోసం రూ.90 కోట్లు, దోబీఘాట్ల కోసం రూ.20కోట్లు కేటాయించారు. ఈ 2018-19 బడ్జెట్‌లో ఇంకా నిధులు మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి.


బీసీల అభ్యున్నతికి ప్రత్యేక నిధులు...

నవ్యాంధ్రను అత్యాధునికంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ఈ ఏడాది ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో అత్యధికంగా నిధులు కేటాయించాలని భావిస్తోంది.




అలాగే బీసీల అభ్యున్నతికోసం ప్రత్యేకంగా నిధులు ఇవ్వాలని ఆలోచిస్తోంది. ఆంధ్రప్రదేలో బీసీల ఆందోళనల కారణంగా జరిగిన పరిణామాలను బేరీజు వేసుకున్న ప్రభుత్వం ఆ దిశగా కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. అలాగే ఇందుకు అనుగుణంగా ప్రణాళిక శాఖ ఉత్తర్వులను కూడా జారీ చేసినట్లు తెలిసింది. మరోవైపు బీసీ సబ్‌ప్లాన్ ఏర్పాటు కోసం ఈ బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు ఇవ్వాలని యోచిస్తున్నారు. 2014-15 బడ్జెట్‌లో బీసీల సంక్షేమం కోసం రూ.3,310 కోట్లు కేటాయించగా, 2015-16 బడ్జెట్‌లో రూ.3,231 కోట్లు కేటాయించారు. అయితే ఈ సారి ఇంకా ఎక్కువ కేటాయించేందుకు ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయి. గత ఏడాది ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ రూ.1,13,049 కోట్లు కాగా ఇందులో ప్రణాళికేతర వ్యయం రూ.78,637 కోట్లు, ప్రణాళికా వ్యయం రూ.34,412 కోట్లుగా ఉంది. ఇవి ఈసారి మరింత పెరగనున్నాయి. కాపుల సంక్షేమం కోసం గత ఏడాది బడ్జెట్‌లో రూ.100కోట్లు కేటాయించగా ఈ ఏడాది కేటాయింపులు భారీగా ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. అలాగే రైతుల రుణమాఫీ కోసం రూ.5000కోట్లు కేటాయించగా ఈసారి దానికి కూడా నిధులు పెంచాలని భావిస్తున్నారు. ఏపీలో పాఠశాల విద్య కోసం గత బడ్జెట్‌లో రూ.14,962 కోట్లు, ఉన్నత విద్యకు రూ.3049 కోట్లు, ఇంటర్ విద్యకు రూ.585 కోట్లు కేటాయించిన ప్రభుత్వం ఆ కేటాయింపులను కూడా పెంచేందుకు చర్యలు చేపడుతోంది. అలాగే రాష్ట్రంలో ఎంతో ప్రధాన మైన వైద్య ఆరోగ్యశాఖకు గత ఏడాది రూ.5728 కోట్లు బడ్జెట్‌లో కేటాయించగా ఈ సారి వైద్యానికి పెద్ద పీట వేసి ప్రజలకు మెరుగైన వైద్యసేవలను చేరువ చేసేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ 2017-18 ఆర్థిక సంవత్సరం కోసం రూ.1.70లక్షల కోట్లను దాటే సూచనలు కనిపిస్తున్నాయి.

తాజ్ మహల్‌ను సందర్శించి ముగ్ధుడైన కెనడా ప్రధాని




న్యూఢిల్లీ : కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ప్రపంచ ప్రసిద్ధ కట్టడం తాజ్ మహల్‌ను సందర్శించారు. ఏడు రోజుల భారత పర్యటనకు తన కుటుంబ సభ్యులతో కలసి శనివారం ఆయన విచ్చేశారు. ఆదివారం ఆగ్రాలోని యుము నా నది ఒడ్డున ఉన్న తాజ్ మహల్‌ను భార్య, ముగ్గురు పిల్లలతో కలసి సందర్శి ంచి అక్కడి అందాలకు ముగ్ధులయ్యారు. మధురలోని చుర్మురా వైల్డ్ లైఫ్ శాం క్చువరీని కూడా సందర్శించనున్నారు. వారం రోజుల సుదీర్ఘ భారత పర్యట నలో భాగంగా జస్టిన్ ట్రూడో అహ్మదాబాద్, ముంబయి, అమృత్‌సర్‌లో పర్య టించనున్నారు. గుజరాత్‌లో కెనడా ప్రధాని ఒకరు పర్యటించనుండడం ఇదే మొదటిసారి. భారత విద్యార్థులకు కెనడా ప్రముఖ కేంద్రంగా ఉన్న విషయం తెలిసిందే. 2017లో సుమారు 1.24 లక్షల మంది విద్య కోసం అక్కడికి వెళ్లారు.

రైతు, చిరుత మధ్య పోరాటం: చిరుత హతం



చెన్నై : దూరం నుంచి జూలో పులిని చూడాలంటేనే మనకు చాలా భయం. అది గాండ్రించింది అంటే ఒక్కసారిగా వణుకు పుడుతుంది. అలాంటిది ఓ రైతు పెద్ద సాహసమే చేశాడు. ఓ రైతు, చిరుత మధ్య భయంకరమైన పోరాటం జరిగింది. ఆ భీకర యుద్ధంలో చిరుత పులి ఓడిపోయింది. కృష్ణగిరి జిల్లా మహారాజగడ సమీపంలోని మేలుపల్లి గ్రామానికి చెందిన రామమూర్తి (62). పశువులను పోషిస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం ఉదయం పశువులను మేపడానికి అటవీ ప్రాంతానికి వెళ్లిన సమయంలో ఓ చిరుత రామమూర్తిపై దాడి చేసింది. దీంతో ఆయన ఏమాత్రం వెనుదిరగకుండా ఎదురుదాడికి దిగి, ధైర్యంగా ఎదుర్కొని తన చేతిలో ఉన్న వేట కొడవలితో దాడి చేసి చిరుతను చంపాడు. స్వల్ప గాయాలైన రామమూర్తిని స్థానికులు చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలిసిన అటవీ శాఖ అధికారులు రామమూర్తిని విచారణ జరపారు. తన ప్రాణాలను కాపాడుకోవడానికి చిరుతపై దాడి చేయవలసి వచ్చిందని అధికారులకు తెలిపాడు.

మాల్దీవుల్లో నిరసనలు మళ్లీ మొదలు



మాలె : అత్యవసర పరిస్థితి విధించి దేశాన్ని తన గుప్పిట్లో పెట్టుకున్న మాల్దీవుల అధ్యక్షుడు యమీన్ అబ్దుల్ గయూమ్‌పై దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. యమీన్ తక్షణం తన పదవికి రాజీనామా చేయాలని కోరుతూ ఆందోళనకారులు వీధుల్లోకి వచ్చారు. యమీన్ రాజీనామా చేయడంతో పాటు జైలులో ఉన్న ప్రతిపక్ష నేతలను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసనల్లో వేలాది మంది పాల్గొన్నారు. ఆందోళనకారులను పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. వందలాది మందిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన ఘర్షణల్లో పలువురు ఆందోళనకారులు గాయపడ్డారు. తమ అదుపులో ఎంత మంది ఉన్నదీ చెప్పేందుకు పోలీసులు నిరాకరించారు. గాయపడిన వారిలో పది మంది రిపోర్టర్లు కూడా ఉన్నారు. దేశంలో నిరసన తెలిపే హక్కును రద్దు చేసినప్పటికీ ఆందోళనకారులు రోడ్లపైకి వచ్చారని, తమ హెచ్చరికలను బేఖాతరు చేయడం వల్లే లాఠీచార్జ్ చేయాల్సి వచ్చిందని పోలీసులు వివరించారు. రాజకీయ నేతల ప్రోద్బలంతోనే ఈ నిరసనలు జరిగినట్టు పోలీసులు పేర్కొన్నారు.

మొదటి పేజీ తరువాయి

నాటకమంతా జైరాం రమేశ్‌దే

పార్టీకి ప్రజలు బుద్ధిచెప్పారని యనమల అన్నారు. చట్టంలో యాజ్ ఫర్ ఫీజిబిలిటీ, విల్ అబ్జర్వ్, షల్ ఎగ్జామిన్ పదాలన్నీ జైరాం రమేష్ నిర్వాకాలేనని దుయ్యబట్టారు. మేము ఛండాలం చేశాం, మీరు శుభ్రం చేయండి అనడం జైరాం రమేష్ నైజానికి నిదర్శనమన్నారు.

ఆంధ్రులను అవహేళన చేయడం జైరామ్ రమేష్ మానుకోవాలని యనమల సూచించారు. రెండుసార్లు రాజ్యసభ కు పంపి కేంద్రమంత్రి అయ్యేందుకు అవకాశం ఇచ్చిన రాష్ట్రానికి ఆయన తీరని ద్రోహం చేశారన్నారు. రాష్ట్రానికి న్యాయం చేయమని టీడీపీ ఎంపీలు పార్ల మెంటులో పోరాడుతుంటే కాంగ్రెస్ నేతలు కనీసం పెదవి విప్పడం లేదని తూర్పారబట్టారు. ఏమాత్రం స్పష్టత లేని విభజన చట్టం ఘోస్ట్ రైటర్ అని, ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత పరిస్థితికి పూర్తి బాధ్యత జైరామ్ రమేశేనని అన్నారు. ఉద్దేశపూర్వకంగానే లోపభూయిష్టమైన చట్టం చేసి ఏపికి తీరని అన్యాయం చేశారని, శాస్త్రీయంగా మార్చలేనంత అశాస్త్రీయంగా చట్టం చేశారని దుయ్యబట్టారు.

జాగ్రోస్ పర్వతాల్లో కూలిన విమానం

నుంచి యాసుజ్‌కు బయలుదేరింది. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే సెమిరోమ్ కొండ ప్రాంతంలో రాడార్‌తో సంబంధాలు తెగిపోయాయి. దీంతో ఇరాన్ స్టేట్ ఎమర్జెన్సీ సర్వీసెస్ విమానం కోసం వెతుకులాట ప్రారంభించగా ఇసఫాన్ ప్రావిన్సుకు దక్షిణాన గల జాగ్రోస్ పర్వత ప్రాంతంలో కూలిపోయినట్లు తెలిసింది. మృతుల్లో ఆరుగురు సిబ్బంది ఉన్నట్లు ఏస్మ్యాన్ అధికార ప్రతినిధి పేర్కొన్నారు. అయితే, ప్రమాదానికి కారణాలు ఇంకా తెలియరాలేదు. ప్రత్యక్ష సాక్షుల చెబుతున్న వివరాల ప్రకారం, ఎమర్జెన్సీ ల్యాండింగ్‌కు యత్నిస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు చెబుతున్నారు. టేకాఫ్ అయిన కొద్ది సేపటికే రాడార్ నుంచి విమానం అదృశ్యమైనట్లు అధికారులు తెలిపారు. అనంతరం సెమిరోమ్ కొండ ప్రాంతంలో ఈ విమానం కూలిపోయినట్లు అధికారులు గుర్తించారు. ఈ ప్రమాదంలో విమానంలో ఉన్న వారందరూ మరణించారని అధికారులు మీడియా ద్వారా ధ్రువీకరించారు. విషయం తెలుసుకున్న రెస్క్యూ సిబ్బంది సహాయక చర్యల నిమిత్తం ఘటన స్థలానికి చేరుకున్నారు. కొండ ప్రాంతంలో విమానం కూలిపోవడంతో సహాయ చర్యలకు కష్టమవుతోంది. దీంతో పాటు వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో విమానం కూలిపోయిన ప్రదేశానికి అంబులెన్స్‌లు చేరుకోలేకపోతున్నాయని ఇరానియన్ ఎమర్జెన్సీ ఆర్గనైజేషన్ ప్రతినిధి తెలిపారు.

దీంతో ఘటనా స్థలానికి హెలికాప్టర్లను పంపించినట్లు వెల్లడించారు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం, విమానాన్ని అత్యవసరంగా దించేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో విమానం కూలిపోయింది.



అభివృద్ధిని చూసి పార్టీలో చేరికలు : మంత్రి జగదీష్‌రెడ్డి

సూర్య
హైదరాబాద్
సోమవారం
19 ఫిబ్రవరి 2018

భానుపురి, మేజర్‌న్యూస్: సూర్యాపేట నియోజకవర్గం అభివృద్దిని చూసి టీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రలోని స్థానిక తాళ్లగడ్డలో కాంగ్రేస్ సీనియర్ నాయకులు కెక్కిరేణి సత్యనారాయణ, చివ్వెంల మండల నాయకులు, పెన్‌పహాడ్ మండలం పొట్లపహాడ్ గ్రామం యంపిటీసి రాజ్యలక్ష్మి, వివిద పార్టీలకు చెందిన సుమారు యాబె మంది రాజీనామ చేసి మంత్రి జగదీష్‌రెడ్డి వారికి టీఆర్ఎస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం మూడున్నర సంవత్సరాలలో చేసిన అభివృద్దిని చూసి నాయకులు, ప్రజలు స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రందాలయ సంస్ద చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వై. వెంకటేశ్వర్లు, రాష్ర కార్యదర్శి బడుగుల లింగయ్యాయాదవ్, గన్నారెడ్డి, జెడ్‌పిటీసి పి. కోటేశ్వరరావు, యంపిపి భుక్య పద్మ, కౌన్సిలర్లు ఆకుల లవకుశ, బైరు దుర్గయ్య, జ్యోతి కరుణాకర్, తండు శ్రీనివాస్‌గౌడ్, గుణగంటి వంశి, బైరబోయిన శ్రీనివాస్, నాయకులు గండూరి ప్రకాష్, ఉప్పల ఆనంద్, కెక్కిరేణి నాగయ్య, బూరబాల సైదులు, శెనగాని రాంబాబు, నెమ్మది బిక్షం, కృష్ణ, వైన్ రావు, రాపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

మిలిటెంట్ ఉద్యమాల ద్వారానే పార్టీ విస్తరణ

- వామపక్ష ప్రజాతంత్రశక్తుల ఐక్యత అవసరం
- మోడీ పాలనలో మతోన్మాదం పెరిగింది
- తెలంగాణలో కుటుంబపాలన
- రానున్న కాలం మరింత గడ్డుకాలం
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి



(ఖమ్మం–సూర్యబ్యూరో) : మిలిటెంట్ ఉద్యమాల ద్వారానే పార్టీ విస్తరణ జరగాలని సిపిఐ రాష్ర్ట కార్యదర్శి చాడా వెంకటరెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా సిపిఐ 21 మహసభలకు హాజరైన ఆయన ప్రతినిధుల సభలో పాల్గొని రాజకీయ నివేధిక ఇచ్చారు. దేశంలో రాష్ట్రంలో పాలకులు ప్రజా ఉద్యమాలను అణిచేందుకు గతంలో ఎన్నడు లేని విధంగా పూనుకుంటున్నారని ధ్వజ మెత్తారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ కార్యకర్తలు చిత్తశుద్దితో పనిచేయాలని పిలుపు నిచ్చారు. సైద్దాంతిక అవగాహన బహుముక లక్ష్యాలతో ముందుకు పోవాలని అన్నారు. నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో సంఘపరివార్ శక్తులు దళితులు, బడుగు బలహీన వర్గాలపై దాడు లకు పూరుకుంటుందన్నారు. ప్రముఖ పత్రికేయురాలు గౌరీ లంకేశ్ లాంటి వారిని సంఘ పరివార్ శక్తులు అతి కిరాతకంగా చంపా యన్నారు. కన్హయ్య కుమార్ లాంటి విద్యార్థి నాయుడుపై దాడులను ఈ సందర్బంగా ఆయన గుర్తుచేశారు. గోసంరక్షణ పేరుతో దళితులను లక్ష్యంగా చేసుకుని సంఘ పరివార్ శక్తులు చేసిన ఘోరకృత్యాలను ఉదహరించారు. ఈ అకృత్యాలను అడ్డుకునేందుకు వామపక్ష ప్రజాతంత్రశక్తుల ఐక్యత అవసరం అని సిపిఐ బావిస్తుందన్నారు. నోట్ల రద్దుపేరుతో ఆర్ధిక వ్యవస్థను చిన్నాభిన్నంచేశారని , జిఎస్టీపేరుతో దొంగ దెబ్బద్వారా బారాలు మోపారని విమర్శించారు. బ్యాంకుల విలీనం ద్వారా కార్పొరేటు శక్తులకు మేలు చేకూర్చారని ధ్వజమెత్తారు. నీరవ్ మోడీ లాంటి వారు పంజాబ్ నేషనల్‌బ్యాంక్ ద్వారా 11400 కోట్లు అప్పు తీసుకోని విదేశాలకు పారిపోతే వారు పోయోందుకు సహకరించి ఇప్పుడు ఆ మోసాన్ని కప్పిపుచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కేసీఆర్ నియంత, కుటుంబ పాలన సాగిస్తున్నారని ధ్వజమెత్తారు. ఎన్నికలకు ముందు అనేక వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ వాటిని విస్మరించి ప్రజావ్యతిరేక పాలన సాగిస్తున్నారని విమర్శించారు. కోట్లాది మంది ప్రజాలు కోట్లాడి సాధించుకున్న తెలంగాణ నీరు, నిధులు, నియామకాలు ఎవరి దక్కు తున్నాయని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ఉద్యమాలపై కేసీఆర్ ఉక్కుపాదం మోపుతున్నారని దీనిపై వామపక్షలు ప్రజాతంత్ర శక్తులు ఐక్యతతో అడ్డుకోవాలని పిలుపు నిచ్చారు.

ఆరోగ్య శాఖలో కాంట్రాక్ట్ విధానం రద్దు చేయాలి



సూర్యాపేట, మేజర్‌న్యూస్: ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్ట్ విధానం వెంటనే రద్దు చేయాలని రాంరెడ్డి దామోద ర్‌రెడ్డి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రం లోని జిల్లా వైద్యాదికారి కార్యాలయ ఎదుట పబ్లిక్ హెల్త్, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఐయన్‌టియూసి 3194 ఆధ్యర్వంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కాంట్రాక్ట్ ఉద్యోగుల పట్ల అవ లంబిస్తున్న మెండి వైఖరి విడనాడాలని కోరారు. కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యో గులకు రెగ్యులర్ ఉద్యోగుల నోటిఫికేషన్ భర్తిలో 45 మార్కుల వెయిటేజీని రెగ్యులర్ చేయాలన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం సమాన పనికి సమాన వేతనం కల్పించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రం లో కాంట్రాక్ట్ ఉద్యోగులతో వెట్టి చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య ఆరోగ్య శాఖలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమా ండ్ చేశారు. ధర్నాకు ప్రజా సంఘాల నాయకులు మందారి డేవిడ్ కుమార్, మందారి ప్రభాకర్, దర్మార్జున్, బుద్ద సత్యానారాయణ లు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సముద్రాల సూరి, జిల్లా అధ్యక్షులు మనోజ్‌రెడ్డి, కార్యదర్శి ఇందిరాల రామకృష్ణ, నాయకులు అంజయ్యాగౌడ్, శోభా రాణి, విజయలక్ష్మి, అన్నమ్మ, నరేందర్‌రెడ్డి, ఆవుల వెంకటేశ్వర్లు, రాజేందర్, రవి, స్వరూపారాణి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నూర్‌బాషాలకు బిసి(ఈ) రిజర్వేషన్ కల్పించాలి



కోదాడ, మేజర్‌న్యూస్ : నూర్ బాషాలకు బిసి(ఈ) రిజర్వేషన్ కల్పిం చాలని నూర్ బాషా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ బాబూ జాని, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ పకీర్ సాహెబ్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఆది వారం సూర్యాపేట జిల్లా కోదాడ లో కోదాడ నుర్ బాషా సంక్షేమ ఆద్వర్యంలో నూర్ బాషా సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కోదాడ మదీనా సిమెంట్స్ యజమాని షేక్ మీరా అధ్యక్షతన జరిగిన వనభోజన కార్యక్రమంలో వారు ముఖ్య అథిధిగా పాల్గొని మాట్లాడారు. దూదేకుల కులస్థులు అనాదిగా అణగ దొక్కబడినారని ఆవేదన వ్యక్తం చేసారు. దూది ఏకుతూ, సన్నాయి మేళాలు వాయిస్తూ కూలి పనులు చేస్తూ నేటికి దుర్భర జీవితాలు గడుపుతున్నా రన్నారు. నూర్ బాషాలు ముస్లిం లలొ అంతర్బగామేనన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 45 లక్షల మంది ముస్లిం లలో 25 లక్షల మంది నూర్ బాషాలేనన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ముస్లిం లకు వర్తింప జేయాలనుకున్న 12 శాతం రిజర్వేషన్‌ను తమకు వర్తింప జేయాలన్నారు. జస్టీస్ దాళ్వా సుబ్రమణ్యం కమిటీ , రంగనాధ్ మిశ్రా, సచార్ కమిటీ ల నివేదికలను అమలు చేయా లన్నారు. రాజ్యధికారంలొ దూదేకులకు ప్రాథినిధ్యం కల్పించాలన్నారు. నూర్ బాషా సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపా ధ్యక్షుడు షేక్ మీరా మాట్లాడుతు ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించని పక్షంలో ఈ నెలలో రాజధాని నగరంలో లక్ష మందితో దూదేకుల గర్జన నిర్వహిస్తామన్నారు. మునిసిపల్ ఛైర్మన్ అనిత నాగరాజు, ఎంబిసి ఛైర్మన్ వంటిపులి నాగరాజులు మట్లాడుతూ ఎంబిసి ద్వార టిఆర్ఎస్ ప్రభుత్వం సంచార జాతుల ఎంబిసిలైన దూదేకుల కులస్థుల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతు దూదేకుల సమస్యలపై జరిగే ప్రతి పోరాటానికి తన వంతు సహకరం అందిస్తానన్నారు. నూర్ బాషాల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ మీరా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జాన్ బీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు జానీ భాయ్, స్థానిక నాయకులు షేక్ అబ్దుల్ రహీం, షెక్ ఖాదర్ పాషా, షేక్ అహ్మద్ అలీ(ఎల్ఐసి ఏజెంట్) ఖాసీం పీరా, షేక్ మీరా, పీర్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ టిఆర్ఎస్‌కు భారీ షాక్



- కార్పొరేటర్ల రాజీనామా
- గంగుల,కార్పొరేటర్లు మధ్య వార్
- గతంలో జయశ్రీ, నేడు శ్రీలత రాజీనామా
- గంగుల తమను అణుగతొక్కుతున్నాడన్న ఆరోపణలు
- గంగుల ఇంటిముందు ఆత్మహత్య చేసుకుంటా
- వార్‌కు కారణం అవుతున్న భూ వ్యవహారాలు


(కరీంనగర్ –సూర్యప్రతినిధి) : కరీంనగర్‌లో అధికార టిఆర్ఎస్ పార్టీకి భారీషాక్ తగిలింది. కరీంనగర్ కార్పోరేషన్‌లో గత కొంత కాలంగా అధికార పార్టీలో కుమ్ములాటలు కొనసాగుతున్నాయి. గతంలో స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌కు ఒక కార్పోరేటర్‌కు మధ్య పెద్ద వార్ నడిచింది. ఎమ్మెల్యే తీరు కారణంగా 30వ వార్డు మహిళా కార్పోరేటర్ చొప్పరి జయశ్రీ కంటతడి పెట్టు కుంది. తనపై ఎమ్మెల్యే పగపట్టారని, తన డివిజన్‌లో అభివృద్ధి జరుగకుండా అడ్డుతగులుతున్నాడని మండిపడ్డారు. ఆ ఘటన మరవక ముందే మరో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. అదే ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తీరు కార ణంగా మరో కార్పోరేటర్ కూడా రాజీనామా బాట పట్టారు. కరీంనగర్ కార్పోరే షన్‌లో అధికార టీఆర్ఎస్ పార్టీకి చెందిన 12వ డివిజన్ కార్పోరేటర్ మెండి శ్రీలత తన పదవికి రాజీనామా చేశారు. కార్పోరేటర్ పదవితోపాటు టిఆర్ఎస్ పార్టీకి కూడా రాజీనామా చేశారు ఆమె భర్త చంద్రశేఖర్ కూడా పార్టీకి రాజీ నామా చేశారు. ఈ సందర్బంగా ఆదివారం కరీంనగర్‌లో ఏర్పాటు చేసినా మీడియా సమావేశంలో శ్రీలత మాట్లాడుతు సంచలన విషయాలు వెల్లడిం చారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తమను చిన్నచూపు చూడడం, అభివృద్ధికి నిధులు కేటాయించక పోవడం వల్లేరాజీనామ చేస్తున్నట్లు ప్రకటించారు. అంతే గాక ఓ భూమి వివాదంలో తన భర్త చంద్రశేఖర్‌ను ఎమ్మెల్యే కమలాకర్ పోలీసు కేసుల్లో ఇరికించారని ఆమె ఆరోపించారు. ఎమ్మెల్యే వేదింపులు అపక పోతే ఆయన ఇంటిముందు ఆత్మహత్య చేసుకుంటానని శ్రీలత హెచ్చరించారు. వరుసగా ఇద్దరు మహిళా కార్పోరేటర్లు మీడియా ముందుకొచ్చి బహిరంగం గానే స్థానిక ఎమ్మెల్యే గంగుల మీద ఆరోపణలు గుప్పించడంతో టిఆర్ఎస్ వర్గాల్లో కలకలం రేపుతుంది. ఎమ్మెల్యే పదే పదే అధికార పార్టీ నేతలను టార్గెట్ చేయడం పట్ల పార్టీలో రకరకాల చర్చలు సాగుతున్నాయి. ఈ అంశం పార్టీ అధిష్టానం దృష్టికి వచ్చినట్లు తెలుస్తోంది. మరి ఈ వివాదాన్ని ఎలా పరిష్కరి స్తారన్నది తేలాల్సి ఉంది. గతంలో కరీంనగర్ కార్పోరేషన్‌లో శ్రీ లత అనే 30వ డివిజన్ కార్పోరేటర్ రాజీనామా చేశారు. అప్పుడు కూడా ఇలాంటి పరిస్థితే ఎదురైంది. ఆమెకు ఆమె మీద పోటి చేసి ఓడిపోయిన కార్పోరేటర్‌ను గంగుల కమలాకర్ చేరదీసి తనను పట్టించుకోకుండా అవమానించారని ఆరోపించారు. తన డివిజన్‌ను ఆర్ధిక మంత్రి ఈటెల రాజేంధర్ దత్తత తీసుకుని 5కోట్ల రూపా యలను మంజురు చేసినా ఆ పనులుజరుగకుండా ఎమ్మెల్యే అడ్డుకున్నారని ఆరోపించింది. అందుకే తాను రాజీనామాచేసినట్లు ప్రకటించింది. గెలిచిన నాటి నుంచి ఇదే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేసింది.ఎట్టకేలకు ఆ వివాదాన్ని అధికార పార్టీ పెద్దలు జోక్యం చేసుకుని సద్దుమణిగేలా చేశారు. అయితే తాజాగా మరో వివాదం రేగడంతో అధికార పార్టీ ఇరకాటంలోకి నెట్టబడిందని చెబుతున్నారు.

మహానుభావులందరికీ నా కృతజ్ఞతలు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం పరస్పర విరుద్ధ ప్రకటనల వల్ల ప్రజల్లో నెలకొన్న గందర గోళాన్ని తొలగించడానికి ఏర్పాటు చేసిన జెఎఫ్‌సి సమావేశాలను విజయవంతం చేసిన మహానుభావులందరికీ తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. పవన్ కల్యాణ్ ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రయత్నాన్ని ఆశీర్వ దించి ప్రోత్సహిస్తున్న తెలుగు వారందరికీ తన ధన్యవాదాలు తెలియజేస్తు న్నానని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో ఇచ్చిన హామీలు, చేసిన చట్టాలు, ఆ తరువాత ఏర్పడ్డ బిజెపి ప్రభుత్వం ఇచ్చిన నిధులు, తెలుగు రాష్ట్రాలకు వచ్చిన నిధులు వంటి అంశాలపై కమిటీలో ఉన్న నిపుణులు విశ్లేషణ చేయడం ప్రారంభమైందని ఆయన తెలిపారు. జెఎఫ్‌సి కొన్ని ఉప కమిటీలను నియమించిందని, వారి వివరాలను త్వరలోనే ప్రకటిస్తామని పవన్ తెలియజేశారు. ఈ సమావేశానికి హాజరైన జస్టిస్ గోపాల్ గౌడ్‌కు తన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని పవన్ పేర్కొన్నారు.

బిజెపితో కలసి ఉంటేనే బాబు సిఎం అవుతారు



విజయవాడ : భారతీయ జనతా పార్టీ (బిజెపి)తో కలసి ఉంటేనే చంద్రబాబు మళ్లీ సీఎం అవుతారని ఆంధ్రప్రదేశ్ బిజెపి ఎమ్మెల్సీ మాధవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మాధవ్ ఆదివారం మీడి యాతో మాట్లాడుతూ, బిజెపితో కలసి ఉండాలో లేదో టిడిపి వారే నిర్ణయించు కోవా లని అన్నారు. మిత్ర ధర్మానికి టిడిపి తూట్లు పొడుస్తోందని ఆయన ఆరోపించారు. సమావేశంలో బిజెపి నేత లక్ష్మీపతి రాజా, కంభంపాటి హరిబాబు మధ్య వాగ్వాదం జరిగినట్లు వార్తలు వచ్చిన విషయం విదితమే.

లవర్‌తో వీడియో కాల్ మాట్లాడుతూ ఆత్మహత్య

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : హైదరాబాద్ నగరంలోని కొంపల్లిలో విషాద ఘటన చోటు చేసుకుంది. శివశివానీ కాలేజీలో ఎంబిఎ రెండవ సంవత్సరం చదువుతున్న హనీషా చౌదరి ఉరేసుకుని ఆత్మహత్యకు చేసుకుంది. తన లవర్ దక్షిష్ పటేల్‌తో ఆమె వీడియో కాల్ మాట్లాడుతూ లైవ్‌లోనే ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోవడం గమనార్హం. కళాశాలకు చెందిన హాస్టల్ గదిలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని తుదిశ్వాస విడిచింది. స్థానిక సమాచారం మేరకు ఘటన స్థలికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు. మృతురాలు అనంతపురం జిల్లాకు చెందిన బుగ్గయ్య చౌదరి కుమార్తెగా పోలీసులు గుర్తించారు. గదిలో ఎవరూ లేని సమయంలో గడియ పెట్టి ఈ దారుణానికి పాల్పడింది. తలుపులు బద్దల కొట్టి హనీషాను సిగ్మా ఆసుపత్రికి తరలించగా అప్పటికే ప్రాణాలు కోల్పోయిందని వైద్యులు తెలియ జేశారు. ఆమె మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించి అనంతరం తల్లిదండ్రు లకు సమాచారం అందించారు. కాగా, కేసు నమోదు చేసిన పోలీ సులు అనేక కోణాల్లో విచారణ జరుపుతున్నారు. ఆమె ఫోన్‌లో ఉన్న కాల్‌డేటా ఆధారంగా పోలీసులు లవర్‌ను విచారించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. అయితే, ఈ కేసులో పోలీసులు ఎలా ముందుకు వెళతారో వేచి చూడాలి.

పోరాడితే దేవుడైనా దిగిరావాల్సిందే




రాజమహేంద్రవరం : రాజకీయాలకు అతీతంగా పార్టీలన్నీ కలసి పోరాటం చేస్తే కేంద్రమైనా, ఆకాశంలో ఉన్న దేవుడైనా దిగిరావలసిందేనని ఎంపి మురళీమోహన్ అన్నారు. తూర్పు గోదావరి జిల్లా బొమ్మూరులో పర్యటించిన మురళీమోహన్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశిస్తే రాజీనామాలు చేస్తామని చెప్పారు. రాజీనామా లేఖలు జేబులోనే ఉంచు కుంటామని ఆయన తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం పార్టీలన్నీ ఏకం కాకపోతే చరిత్ర హీనులవుతారని మురళీమోహన్ అన్నారు.

సైన్స్ పరిజ్ఞానంతో సమాజాభివృద్ధి సాధ్యం

రూ 25 కోట్లతో విశాఖలో సైన్సు మ్యూజియం ఏర్పాటు చర్యలు

మంత్రి శిద్ధా రాఘవరావు శంఖుస్థాపన



రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : సైన్స్‌తో సమాజాభి వృద్ధి సాధ్యం అవుతుందని రాష్ట్ర అటవీ శాఖ మంత్రి శిద్ధా రాఘవరావు అన్నారు. ఆదివా రం రాజమహేంద్రవరం రూం ల్ మండలం బొమ్మూరు నం దు 15.20 కోట్ల రూపాయ లతో నిర్మించనున్న సబ్ రిజ నల్ సైన్సు కేంద్రానికి మంత్రి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 నెలల్లో సైన్స్ కేంద్రాన్ని నిర్మించుటకు అన్నీ చర్యలు తీసు కుంటామన్నారు. అదనంగా అక్కడ సైన్స్ హబ్ ఏర్పాటుకు మరో ఒక్క కోటి 60 లక్షలు మంజూరు చేయించగలమని తెలిపారు. అదే విధంగా విశాఖపట్టనం నందు రూ 25 కోట్లతో సైన్స్ మ్యూజియం నిర్మాణం చేపట్టుటకు అన్నీ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రకాశం జిల్లాలో మరో సైన్స్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. తిరుపతిలో రూ 500 కోట్లతో సైన్స్ సిటి ఏర్పాటు చేయు నున్నట్లు తెలిపారు. సైన్స్ సెంటర్ల ద్వారా విద్యార్థులు ఎంతో విజ్ఞా నం పెరుగు తుందని అన్నారు. రాష్ట్రంలో లోటులో ఉన్నప్పటికీ ఎక్కడ అభివృద్ధి ఆగకుండా వేగవంతం చేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం సబ్–కలెక్టర్ సీఎం సాయికాంత్ వర్మ, నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజియం డైరెక్టర్ (కల్‌కత్తా) ఎస్ కుమార్, మాగంటి రూప, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంకేతిక మండలి ప్రాజెక్టు అధికారి జెడి రావు, తహశీల్దార్ కె పోశయ్య, ఎండి రమణరెడ్డి లు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కరిస్తాం

రాష్ట్ర విద్యుత్, ఎస్సీ కులాల అభివృద్ధి శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి



సూర్యాపేటప్రతినిధి, మేజర్‌న్యూస్: ఆర్ఎంపీ, పీఎంపీ గ్రామీణ వైద్యుల సంఘానికి జిల్ల కేంద్రంలో స్థలాన్ని కేటాయించడంతో పాటు భవనాన్ని నిర్మించి ఇస్తానని రాష్ట్ర విద్యుత్, ఎస్సీ కులాల అభివృద్ధి శాఖా మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం పబ్లిక్ క్లబ్‌లో జరిగిన ఆర్ఎంపీ, పీఎం గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం సూర్యాపేట జోనల్ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని, ఏ సమస్యకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని తెలిసిన వ్యక్తి సీఎం కేసీఆర్ అన్నారు. ఇప్ప టికే ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామిలన్నీ పూర్తి చేసిన ప్రభుత్వంగా దేశం లో రికార్డు సృష్టించామన్నారు. కళ్యాణ లక్ష్మీ పథకాలు, ప్రజలకు హామీ ఇవ్వన ప్పటికి సమస్య పరిష్కారం కోసం ప్రవేశపెట్టామని తెలిపారు. ఆర్ఎంపీ, పీఎం పీ సమస్యలు పెద్దవి కావని వేలాది కోట్ల ఆర్ధిక ఇబ్బందుల్లో ఉన్నావి కాదన్నారు. ఆర్ఎంపీలు, పీఎంల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉన్నప్పటికి కోర్డులో కేసుల కారణంగా వెనకడుగు వేస్తున్నట్లు తెలిపారు. త్వరలో కోర్డు చిక్కులు విడి తీసి కబురును అందుకుంటారని అన్నారు. ఇందుకోసం కొంత ఓపిక అవసరమని తెలిపారు. ఓపికతోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్న తెలంగాణలో ప్రజలంతా సుఖంగా జీవించేందుకు సీఎం కేసీఆర్ ఆహర్నిలు పనిచేస్తూ సంక్షేమానికి పాటు పడుతున్నారని తెలిపారు. జోనల్ అధ్యక్షుడు రాజ బాబురెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్, మార్కెట్ చైర్మెన్ వె. వెంకటేశ్వర్లు, ఎంపిపి జానయ్య, ప్రముఖ వైదులు రాంమూర్తీ యాదవ్, సంఘ రాష్ట్ర అధ్యక్షులు వెంకన్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, పుప్పాల లక్ష్మీనర్సయ్య, పొలిశెట్టి రాజేందర్, రహమతుల్లా , బెల్లం కొండ డాండెగౌడ్, క్రిష్ణమూర్తి, ధరవత్ వెంకన్న, అనంతుల రవిగౌడ్, నాగెల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలోనే ఆర్యవైశ్యులకు పెద్దపీట

- ఆర్యవైశ్యులు సేవాభావంలో ముందుంటారు
- ఆత్మీయ సన్మాన సభలో ఆర్డీఆర్, ఉత్తమ్ పద్మావతి



సూర్యాపేట టౌన్, మేజర్‌న్యూస్: ఆర్యవైశ్యులు సేవభావంలో ముందుం టారని, అలాంటి ఆర్యవైశ్యులకు కాంగ్రెస్‌పార్టీ పెద్ద పీట వేస్తుందని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, కోదాడ శాసనసభ్యురాలు నలమాద పద్మా వతి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు గట్టుజ్యోతి, జిల్లా కాంగ్రెస్ వాణిజ్యసెల్ అధ్యక్షులు కక్కిరేణి శ్రీనివాసులకు జరిగిన సన్మాన సభకు ముఖ్య అతిధిగా విచ్చేసిన వారు మాట్లాడారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా వ్యాపారాలు చేస్తూ సమాజానికి మార్గదర్శకంగా ఆర్య వైశ్యులు ముందుంటారని అన్నారు. కోదాడ ఎంఎల్యేగా పోటీ చేసిన సమయం లో ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున మద్దతు ఇవ్వడంతో గెలిచానని ఆమె తెలిపారు. ఆర్య వైశ్యులు గాంధీ వారసులని, ఆయన నాయకత్వాన్ని అలవరచుకొని రాజకీయాల్లోకి రావాలని పిలుపు నిచ్చారు. స్వాతంత్ర్య పోరాట సమయంలో గాంధీజీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రజలందరిని ఏకదాటిపై తెచ్చిన ఘనత ఆర్యవైశ్యులకే దక్కిందన్నారు. మద్రాసు రాష్ట్రం నుంచి తెలుగు రాష్ట్రాన్ని తెచ్చు కోవడంలో ఆర్యవైశ్యులైనా పొట్టి శ్రీరాములు పాత్ర ఎప్పటికి మరువ లేనిదని తెలిపారు. గ్రామ స్థాయిలో బీద ప్రజలను ఆర్థికంగా, విద్యాపరంగా ఆదుకోవడంలో ఆర్యవైశ్యులే ముందుటారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆర్యవైశ్య లకు పెద్దపీట వేస్తుందని, పీసీసీ పదవితో పాటు ముఖ్యమంత్రిగా రోశయ్యను నియమించిదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ప్రతి మంత్రి వర్గంలోనూ రోశయ్యను నియమించిందన్నారు. స్థానికంగా ఉన్న మీలా సత్యనారాయణకు రెండుసార్లు మున్సిపల్ చైర్మన్‌గా పద విని ఇచ్చి గౌరవిం చిందని గుర్తుచేశారు. రానున్న ఎన్నికల్లోనూ ఆర్యవైశ్యులకు ప్రముఖ స్థానం కల్పించేందుకు కృషిచేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే ఆర్యవైశ్యులకు సముచిత స్థానం ఉందని, ఎంతో శక్తివంతులని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఆర్యవైశ్యులకు ఎప్పటికి గుర్తింపు ఉంటుందని అన్నారు. పార్టీ గెలుపునకు వారంతా కృషి చేయా లని కోరారు. ఈ సందర్బంగా జిల్లా కాంగ్రెస్ వాణిజ్య సెల్ అధ్యక్షుడు కక్కిరేణి శ్రీనివాస్‌కవిత, మహిళా అధ్యక్షురాలు గట్టు జ్యోతి శ్రీనివాస్ దంపతులను ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మీలా సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పుల వేణారెడ్డి గోపగాని వెంకట నారాయణ, చకిలం రాజేశ్వరరావు, అంగిరేకుల నాగార్జున, వెంపటి సురేష్, గట్టు శ్రీను, ఆర్యవైశ్య ప్రముఖులు, బ్రాహ్మండ్లపల్లి మురలీధర్, ఉప్పల సంపత్ కుమార్, వెంపటి యాదేశ్వర్‌రావు, కర్నాటి కిషన్, గుండా రమేష్, శ్రీ రంగం గణేష్, నూనె సత్యనారాయణ, ఈగా దయాకర్, తోట శ్యాం ప్రసాద్, దేవరశెట్టి సత్య నారాయణ, గోపారపు రాజు, మాశెట్టి ఉపేందర్, చల్లా లక్ష్మీకాంత్, రాచర్ల కమలాకర్, బొమ్మిడి అశోక్, బజ్జూరి శ్రీనివాస్, వీరవెల్లి విజయశంకర్, మిట్టపల్లి రమేష్, సోమా సుమన్,మహిళా నాయకురాలు గుండా శ్రీదేవి, బ్రాహ్మండ్లపల్లి తరంగిణి, కౌన్సిలర్లు వెలుగు సంతోషి, షాహీనాభేగం, వల్దాస్ దేవేందర్, బచ్చు పురుషోత్తం, బండారు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధిని చూసి పార్టీలో చేరికలు : మంత్రి జగదీష్‌రెడ్డి

భానుపురి, మేజర్‌న్యూస్: సూర్యాపేట నియోజకవర్గం అభివృద్దిని చూసి టీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని రాష్ట్ర విధ్యుత్, ఎస్సీ అభివృద్ది శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రలోని స్థానిక తాళ్లగడ్డలో కాంగ్రెస్ సినీయర్ నాయకులు కెక్కిరేణి సత్యనారాయణ, చివ్వెంల మండల నాయకులు, పెన్‌పహడ్ మండలం పొట్లపహడ్ గ్రామం యంపిటీసి రాజ్యలక్ష్మి, వివిద పార్టీలకు చెందిన సుమారు యాబె మంది రాజీనామ చేసి మంత్రి జగదీష్‌రెడ్డి వారికి టీఆర్ఎస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం మూడున్నర సంవత్సరాలలో చేసిన అభివృద్దిని చూసి నాయకులు, ప్రజలు స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రందాలయ సంస్ద చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వై. వెంకటేశ్వర్లు, రాష్ర కార్యదర్శి బడుగుల లింగయ్యయాదవ్, గన్నారెడ్డి, జెడ్‌పిటీసి పి. కోటేశ్వరరావు, యంపిపి భుక్య పద్మ, కౌన్సిలర్లు ఆకుల లవకుశ, బైరు దుర్గయ్య, జ్యోతి కరుణాకర్, తండు శ్రీనివాస్‌గౌడ్, గుణగంటి వంశి, బైరబోయిన శ్రీనివాస్, నాయకులు గందూరి ప్రకాష్, ఉప్పల ఆనంద్, కెక్కిరేణి నాగయ్య, బూరబాల సైదులు, శెనగాని రాంబాబు, నెమ్మది బిక్షం, కృష్ణ, వైన్ రావు, రాపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

మిలిటెంట్ ఉద్యమాల ద్వారానే పార్టీ విస్తరణ

- వామపక్ష ప్రజాతంత్రశక్తుల ఐక్యత అవసరం
- మోడీ పాలనలో మతోన్మాదం పెరిగింది
- తెలంగాణలో కుటుంబపాలన
- రానున్న కాలం మరింత గడ్డుకాలం
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి



(ఖమ్మం-సూర్యబ్యూరో) : మిలిటెంట్ ఉద్యమాల ద్వారానే పార్టీ విస్తరణ జరగాలని సిపిఐ రాష్ర్ట కార్యదర్శి చాడా వెంకటరెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా సిపిఐ 21 మహసభలకు హాజరైన ఆయన ప్రతినిధుల సభలో పాల్గొని రాజకీయ నివేధిక ఇచ్చారు. దేశంలో రాష్ట్రంలో పాలకులు ప్రజా ఉద్యమాలను అణిచేందుకు గతంలో ఎన్నడు లేని విధంగా పూనుకుంటున్నారని ధ్వజ మెత్తారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ కార్యకర్తలు చిత్తశుద్దితో పనిచేయాలని పిలుపు నిచ్చారు. సైద్దాంతిక అవగాహన బహుముక లక్ష్యాలతో ముందుకు పోవాలని అన్నారు. నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో సంఘపరివార్ శక్తులు దళితులు, బడుగు బలహీన వర్గాలపై దాడులకు పూరుకుంటుందన్నారు. ప్రముఖ పత్రికేయురాలు గౌరీ లంకేశ్ లాంటి వారిని సంఘ పరివార్ శక్తులు అతి కిరాతకంగా చంపా యన్నారు. కన్హయ్య కుమార్ లాంటి విద్యార్థి నాయుడుపై దాడులను ఈ సందర్బంగా ఆయన గుర్తుచేశారు. గోసంరక్షణ పేరుతో దళితులను లక్ష్యంగా చేసుకుని సంఘ పరివార్ శక్తులు చేసిన ఘోరకృత్యాలను ఉదహరించారు. ఈ అకృత్యాలను అడ్డుకునేందుకు వామపక్ష ప్రజాతంత్రశక్తుల ఐక్యత అవసరం అని సిపిఐ బావిస్తుందన్నారు. నోట్ల రద్దుపేరుతో ఆర్దిక వ్యవస్ధను చిన్నాభిన్నంచేశారని , జిఎస్టీపేరుతో దొంగ దెబ్బద్వారా బారాలు మోపారని విమర్శించారు. బ్యాంకుల విలీనం ద్వారా కార్పొరేటు శక్తులకు మేలు చేకూర్చారని ధ్వజమెత్తారు. నీరవ్ మోడీ లాంటి వారు పంజాబ్ నేషనల్‌బ్యాంక్ ద్వారా 11400 కోట్లు అప్పు తీసుకోని విదేశాలకు పారిపోతే వారు పోయేందుకు సహకరించి ఇప్పుడు ఆ మోసాన్ని కప్పిపుచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కేసీఆర్ నియంత, కుటుంబ పాలన సాగిస్తున్నారని ధ్వజమెత్తారు. ఎన్నికలకు ముందు అనేక వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ వాటిని విస్మరించి ప్రజావ్యతిరేక పాలన సాగిస్తున్నారని విమర్శించారు. కోట్లాది మంది ప్రజాలు కోట్లాడి సాధించుకున్న తెలంగాణ నీరు, నిధులు, నియామకాలు ఎవరి దక్కు తున్నాయని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ఉద్యమాలపై కేసీఆర్ ఉక్కుపాదం మోపుతున్నారని దీనిపై వామపక్షలు ప్రజాతంత్ర శక్తులు ఐక్యతతో అడ్డుకోవాలని పిలుపు నిచ్చారు.

'ఆరోగ్యశాఖలో కాంట్రాక్ట్ విధానం రద్దు చేయాలి'



సూర్యాపేట, మేజర్‌న్యూస్: ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్ట్ విధానం వెంటనే రద్దు చేయాలని రాంరెడ్డి దామోదర ర్‌రెడ్డి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రం లోని జిల్లా వైద్యాదికారి కార్యాలయ ఎదుట పబ్లిక్ హెల్త్, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఐయన్‌టియూసి 3194 ఆధ్యర్వంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కాంట్రాక్ట్ ఉద్యోగుల పట్ల అవ లంబిస్తున్న మెండి వైఖరి విడనాడాలని కోరారు. కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యో గులకు రెగ్యులర్ ఉద్యోగుల నోటిఫికేషన్ భర్తిలో 45 మార్కుల వెయిటేజీని రెగ్యులర్ చేయాలన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం సమాన పనికి సమాన వేతనం కల్పించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రం లో కాంట్రాక్ట్ ఉద్యోగులతో వెట్టి చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య ఆరోగ్య శాఖలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమా ండ్ చేశారు. ధర్నాకు ప్రజా సంఘాల నాయకులు మందారి డేవిడ్ కుమార్, మందారి ప్రభాకర్, దర్మార్జున్, బుద్ద సత్యనారాయణ లు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సముద్రాల సూరి, జిల్లా అధ్యక్షులు మనోజ్‌రెడ్డి, కార్యదర్శి ఇందిరాల రామకృష్ణ, నాయకులు అంజయ్యగౌడ్, శోభా రాణి, విజయలక్ష్మి, అన్నమ్మ, నరేందర్‌రెడ్డి, ఆవుల వెంకటేశ్వర్లు, రాజేందర్, రవి, స్వరూపారాణి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ టిఆర్ఎస్‌కు భారీ షాక్



- కార్పొరేటర్ల రాజీనామా
- గంగుల,కార్పొరేటర్లు మధ్య వార్
- గతంలో జయశ్రీ, నేడు శ్రీలత రాజీనామా
- గంగుల తమను అణుగతొక్కుతున్నాడన్న ఆరోపణలు
- గంగుల ఇంటిముందు ఆత్మహత్య చేసుకుంటా
- వార్‌కు కారణం అవుతున్న భూ వ్యవహారాలు

(కరీంనగర్ -సూర్యప్రతినిధి) : కరీంనగర్‌లో అధికార టిఆర్ఎస్ పార్టీకి భారీషాక్ తగిలింది. కరీంనగర్ కార్పోరేషన్‌లో గత కొంత కాలంగా అధికార పార్టీలో కుమ్ములాటలు కొనసాగుతున్నాయి. గతంలో స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌కు ఒక కార్పోరేటర్‌కు మధ్య పెద్ద వార్ నడిచింది. ఎమ్మెల్యే తీరు కారణంగా 30వ వార్డు మహిళా కార్పోరేటర్ చొప్పరి జయశ్రీ కంటతడి పెట్టు కుంది. తనపై ఎమ్మెల్యే పగపట్టారని, తన డివిజన్‌లో అభివృద్ది జరుగకుండా అడ్డుతగులుతున్నాడని మండిపడ్డారు. ఆ ఘటన మరవక ముందే మరో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. అదే ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తీరు కార ణంగా మరో కార్పోరేటర్ కూడా రాజీనామా బాట పట్టారు. కరీంనగర్ కార్పోరే షన్‌లో అధికార టీఆర్ఎస్ పార్టీకి చెందిన 12వ డివిజన్ కార్పోరేటర్ మెండి శ్రీలత తన పదవికి రాజీనామా చేశారు. కార్పోరేటర్ పదవితోపాటు టిఆర్ఎస్ పార్టీకి కూడా రాజీనామా చేశారు ఆమె భర్త చంద్రశేఖర్ కూడా పార్టీకి రాజీ నామా చేశారు. ఈ సందర్బంగా ఆదివారం కరీంనగర్‌లో ఏర్పాటు చేసినా మీడియా సమావేశంలో శ్రీలత మాట్లాడుతు సంచలన విషయాలు వెల్లడిం చారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తమను చిన్నచూపు చూడడం, అభివృద్దికి నిధులు కేటాయించక పోవడం వల్లేరాజీనామ చేస్తున్నట్లు ప్రకటించారు. అంతే గాక ఓ భూమి వివాదంలో తన భర్త చంద్రశేఖర్‌ను ఎమ్మెల్యే కమలాకర్ పోలీసు కేసుల్లో ఇరికించారని ఆమె ఆరోపించారు. ఎమ్మెల్యే వేదింపులు అపక పోతే ఆయన ఇంటిముందు ఆత్మహత్య చేసుకుంటానని శ్రీలత హెచ్చరించారు. వరుసగా ఇద్దరు మహిళా కార్పోరేటర్లు మీడియా ముందుకొచ్చి బహిరంగం గానే స్థానిక ఎమ్మెల్యే గంగుల మీద ఆరోపణలు గుప్పించడంతో టిఆర్ఎస్ వర్గాల్లో కలకలం రేపుతుంది.

ఎమ్మెల్యే పదే పదే అధికార పార్టీ నేతలను టార్గెట్ చేయడం పట్ల పార్టీలో రకరకాల చర్చలు సాగుతున్నాయి. ఈ అంశం పార్టీ అధిష్టానం దృష్టికి వచ్చినట్లు తెలుస్తోంది. మరి ఈ వివాదాన్ని ఎలా పరిష్కరి స్తారన్నది తేలాల్సి ఉంది. గతంలో కరీంనగర్ కార్పోరేషన్‌లో శ్రీ లత అనే 30వ డివిజన్ కార్పొరేటర్ రాజీనామా చేశారు. అప్పుడు కూడా ఇలాంటి పరిస్థితే ఎదురైంది. ఆమెకు ఆమె మీద పోటి చేసి ఓడిపోయిన కార్పోరేటర్‌ను గంగుల కమలాకర్ చేరదీసి తనను పట్టించుకోకుండా అవమానించారని ఆరోపించారు. తన డివిజన్‌ను ఆర్థిక మంత్రి ఈటెల రాజేంథర్ దత్తత తీసుకుని 5కోట్ల రూపా యలను మంజురు చేసినా ఆ పనులుజరుగకుండా ఎమ్మెల్యే అడ్డుకున్నారని ఆరోపించింది. అందుకే తాను రాజీనామాచేసినట్లు ప్రకటించింది. గెలిచిన నాటి నుంచి ఇదే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేసింది.ఎట్టకేలకు ఆ వివాదాన్ని అధికార పార్టీ పెద్దలు జోక్యం చేసుకుని సద్దుమణిగేలా చేశారు. అయితే తాజాగా మరో వివాదం రేగడంతో అధికార పార్టీ ఇరకాటంలోకి నెట్టబడిందని చెబుతున్నారు.

'మహానుభావులందరికీ నా కృతజ్ఞతలు'



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం పరస్పర విరుద్ధ ప్రకటనల వల్ల ప్రజల్లో నెలకొన్న గందర గోళాన్ని తొలగించడానికి ఏర్పాటు చేసిన జెఎఫ్‌సి సమావేశాలను విజయవంతం చేసిన మహానుభావులందరికీ తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. పవన్ కల్యాణ్ ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రయత్నాన్ని ఆశీర్వ దించి ప్రోత్సహిస్తున్న తెలుగు వారందరికీ తన ధన్యవాదాలు తెలియజేస్తు న్నానని ఆయన పేర్కొన్నారు. రెండు రోజుల పాటు సాగిన ఈ సమావేశాల్లో లోతైన చర్చలు పారదర్శకంగా జరిగాయని పవన్ తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ విభజన సమయంలో ఇచ్చిన హామీలు, చేసిన చట్టాలు, ఆ తరువాత ఏర్పడ్డ బిజెపి ప్రభుత్వం ఇచ్చిన నిధులు, తెలుగు రాష్ట్రాలకు వచ్చిన నిధులు వంటి అంశాలపై కమిటీలో ఉన్న నిపుణులు విశ్లేషణ చేయడం ప్రారంభమైందని ఆయన తెలిపారు. జెఎఫ్‌సి కొన్ని ఉప కమిటీలను నియమించిందని, వారి వివరాలను త్వరలోనే ప్రకటిస్తామని పవన్ తెలియజేశారు. జెఎఫ్‌సికి అవసరమైన రాజ్యాంగ పూర్వక సలహాలను అందించేందుకు సుముఖత వ్యక్తం చేసి, ఈ సమావేశానికి హాజరైన జస్టిస్ గోపాల్ గౌడ్‌కు తన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని పవన్ ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

లవర్‌తో వీడియో కాల్ మాట్లాడుతూ ఆత్మహత్య

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : హైదరాబాద్ నగరంలోని కొంపల్లిలో విషాద ఘటన చోటు చేసుకుంది. శివశివానీ కాలేజీలో ఎంబిఎ రెండవ సంవత్సరం చదువుతున్న హనీషా చౌదరి ఉరేసుకుని ఆత్మహత్యకు చేసుకుంది. తన లవర్ దక్షిష్ పటేల్‌తో ఆమె వీడియో కాల్ మాట్లాడుతూ లైవ్‌లోనే ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోవడం గమనార్హం. కళాశాలకు చెందిన హాస్టల్ గదిలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని తుదిశ్వాస విడిచింది. స్థానిక సమాచారం మేరకు ఘటన స్థలికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు. మృతురాలు అనంతపురం జిల్లాకు చెందిన బుగ్గయ్య చౌదరి కుమార్తెగా పోలీసులు గుర్తించారు. గదిలో ఎవరూ లేని సమయంలో గడియ పెట్టి ఈ దారుణానికి పాల్పడింది. తలుపులు బద్దల కొట్టి హనీషాను సిగ్మా ఆసుపత్రికి తరలించగా అప్పటికే ప్రాణాలు కోల్పోయిందని వైద్యులు తెలియ జేశారు. ఆమె మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించి అనంతరం తల్లిదండ్రు లకు సమాచారం అందించారు. కాగా, కేసు నమోదు చేసిన పోలీ సులు అనేక కోణాల్లో విచారణ జరుపుతున్నారు. ఆమె ఫోన్‌లో ఉన్న కాల్‌డేటా ఆధారంగా పోలీసులు లవర్‌ను విచారించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. అయితే, ఈ కేసులో పోలీసులు ఎలా ముందుకు వెళతారో వేచి చూడాలి.

కాంగ్రెస్ పార్టీలోనే ఆర్యవైశ్యులకు పెద్దపీట

- ఆర్యవైశ్యులు సేవాభావంలో ముందుంటారు
- ఆత్మీయ సన్మాన సభలో ఆర్డీఆర్, ఉత్తమ్ పద్మావతి

సూర్యాపేట టౌన్, మేజర్‌న్యూస్: ఆర్యవైశ్యులు సేవభావంలో ముందుం టారని, అలాంటి ఆర్యవైశ్యులకు కాంగ్రెస్‌పార్టీ పెద్ద పీట వేస్తుందని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, కోదాడ శాసనసభ్యురాలు నలమాద పద్మా వతి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు గట్టుజ్యోతి, జిల్లా కాంగ్రెస్ వాణిజ్యసెల్ అధ్యక్షులు కక్కిరేణి శ్రీనివాసులకు జరిగిన సన్మాన సభకు ముఖ్య అతిధిగా విచ్చేసిన వారు మాట్లాడారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా వ్యాపారాలు చేస్తూ సమాజానికి మార్గదర్శకంగా ఆర్య వైశ్యులు ముందుంటారని అన్నారు. కోదాడ ఎంఎల్యేగా పోటీ చేసిన సమయం లో ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున మద్దతు ఇవ్వడంతో గెలిచానని ఆమె తెలిపారు. ఆర్య వైశ్యులు గాంధీ వారసులని, ఆయన నాయకత్వాన్ని అలవరచుకొని రాజకీయాల్లోకి రావాలని పిలుపు నిచ్చారు. స్వాతంత్ర్య పోరాట సమయంలో గాంధీజీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రజలందరిని ఏకదాటిపై తెచ్చిన ఘనత ఆర్యవైశ్యులకే దక్కిందన్నారు. మద్రాసు రాష్ట్రం నుంచి తెలుగు రాష్ట్రాన్ని తెచ్చు కోవడంలో ఆర్యవైశ్యులైనా పొట్టి శ్రీరాములు పాత్ర ఎప్పటికి మరువ లేనిదని తెలిపారు. గ్రామ స్థాయిలో బీద ప్రజలను ఆర్దికంగా, విద్యాపరంగా ఆదుకోవడంలో ఆర్యవైశ్యులే ముందుటారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆర్యవైశ్యు లకు పెద్దపీట వేస్తుందని, పీసీసీ పదవితో పాటు ముఖ్యమంత్రిగా రోశయ్యను నియమించిదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ప్రతి మంత్రి వర్గంలోనూ రోశయ్యను నియమించిందన్నారు. స్థానికంగా ఉన్న మీలా సత్యనారాయణకు రెండుసార్లు మున్సిపల్ చైర్మన్‌గా పద విని ఇచ్చి గౌరవిం చిందని గుర్తుచేశారు. రానున్న ఎన్నికల్లోనూ ఆర్యవైశ్యులకు ప్రముఖ స్థానం కల్పించేందుకు కృషిచేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే ఆర్యవైశ్యులకు సముచిత స్థానం ఉందని, ఎంతో శక్తివంతులని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఆర్యవైశ్యులకు ఎప్పటికి గుర్తింపు ఉంటుందని అన్నారు. పార్టీ గెలుపునకు వారంతా కృషి చేయా లని కోరారు. ఈ సందర్బంగా జిల్లా కాంగ్రెస్ వాణిజ్య సెల్ అధ్యక్షుడు కక్కిరేణి శ్రీనివాస్‌కవిత, మహిళా అధ్యక్షురాలు గట్టు జ్యోతి శ్రీనివాస్ దంపతులను ఘనంగా సన్మానించారు.



ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మీలా సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పుల వేణారెడ్డి గోపగాని వెంకట నారాయణ, చకిలం రాజేశ్వరరావు, అంగిరేకుల నాగార్జున, వెంపటి సురేష్, గట్టు శ్రీను, ఆర్యవైశ్య ప్రముఖులు, బ్రాహ్మండ్లపల్లి మురళీధర్, ఉప్పల సంపత్ కుమార్, వెంపటి యాదేశ్వర్‌రావు, కర్నాటి కిషన్, గుండా రమేష్, శ్రీ రంగం గణేష్, నూనె సత్యనారాయణ, ఈగా దయాకర్, తోట శ్యాం ప్రసాద్, దేవరశెట్టి సత్య నారాయణ, గోపారపు రాజు, మాశెట్టి ఉపేందర్, చల్లా లక్ష్మీకాంత్, రాచర్ల కమలాకర్, బొమ్మిడి అశోక్, బజ్జూరి శ్రీనివాస్, వీరవెల్లి విజయశంకర్, మిట ట్టపల్లి రమేష్, సోమా సుమన్,మహిళా నాయకురాలు గుండా శ్రీదేవి, బ్రాహ్మండ ్లపల్లి తరంగిణి, కౌన్సిలర్లు వెలుగు సంతోషి, షాహీనాభేగం, వల్దాస్ దేవేందర్, బచ్చు పురుషోత్తం, బండారు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'బిజెపితో కలసి ఉంటేనే బాబు సిఎం అవుతారు'



విజయవాడ : భారతీయ జనతా పార్టీ (బిజెపి)తో కలసి ఉంటేనే చంద్రబాబు నాయుడు మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ఆంధ్రప్రదేశ్ బిజెపి ఎమ్మెల్సీ మాధవ్ సంచ లన వ్యాఖ్యలు చేశారు. మాధవ్ ఆదివారం మీడియాతో మాట్లాడుతూ, బిజెపితో కలసి ఉండాలో లేదో టిడిపి వారే నిర్ణయించు కోవా లని అన్నారు. మిత్ర ధర్మానికి టిడిపి తూట్లు పొడుస్తోందని ఆయన ఆరోపించారు. విజయవాడలో జరిగిన బిజెపి పదాధికారుల సమావేశంలో ఎటువంటి గొడవటూ జరగలేదని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కాగా, ఈ సమావేశంలో బిజెపి నేత లక్ష్మీపతి రాజా, కంభంపాటి హరిబాబు మధ్య వాగ్వాదం జరిగినట్లు వార్తలు వచ్చిన విషయం విదితమే.

పోరాడితే దేవుడైనా దిగిరావాల్సిందే



రాజమహేంద్రవరం : రాజకీయాలకు అతీతంగా పార్టీలన్నీ కలసి పోరాటం చేస్తే కేంద్రమైనా, ఆకాశంలో ఉన్న దేవుడైనా దిగిరావలసిందేనని ఎంపి మురళీమోహన్ అన్నారు. తూర్పు గోదావరి జిల్లా బొమ్మూరులో పర్యటించిన మురళీమోహన్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశిస్తే రాజీనామాలు చేస్తామని చెప్పారు. రాజీనామా లేఖలు జేబులోనే ఉంచు కుంటామని ఆయన తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం పార్టీలన్నీ ఏకం కాకపోతే చరిత్ర హీనులవుతారని మురళీమోహన్ అన్నారు.

సైన్స్ పరిజ్ఞానంతో సమాజాభివృద్ధి సాధ్యం

రూ 25 కోట్లతో విశాఖలో సైన్సు మ్యూజియం స్థాపన

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : సైన్స్‌తో సమాజాభి వృద్ధి సాధ్యం అవుతుందని రాష్ట్ర అటవీ శాఖ మంత్రి శిద్ధా రాఘవరావు అన్నారు. ఆదివా రం రాజమహేంద్రవరం రూరల్ మండలం బొమ్మూరు నం దు 15.20 కోట్ల రూపాయ లతో నిర్మించనున్న సబ్ రిజ నల్ సైన్సు కేంద్రానికి మంత్రి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 నెలల్లో సైన్స్ కేంద్రాన్ని నిర్మించుటకు అన్నీ చర్యలు తీసు కుంటామన్నారు. అదనంగా అక్కడ సైన్స్ హబ్ ఏర్పాటుకు మరో ఒక్క కోటి 60 లక్షలు మంజూరు చేయించగలమని తెలిపారు. అదే విధంగా విశాఖపట్టనం నందు రూ 25 కోట్లతో సైన్స్ మ్యూజియం నిర్మాణం చేపట్టుటకు అన్నీ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రకాశం జిల్లాలో మరో సైన్స్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. తిరుపతిలో రూ 500 కోట్లతో సైన్స్ సిటి ఏర్పాటు చేయు నున్నట్లు తెలిపారు. సైన్స్ సెంటర్ల ద్వారా విద్యార్థులు ఎంతో విజ్ఞా నం పెరుగు తుందని అన్నారు. రాష్ట్రంలో లోటులో ఉన్నప్పటికీ ఎక్కడ అభివృద్ధి ఆగకుండా వేగవంతం చేస్తున్నా మన్నా రు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం సబ్-కలెక్టర్ సీఎం సాయికాంత్ వర్మ, నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజియం డైరెక్టర్ (కల్‌కత్తా) ఎస్ కుమార్, మాగంటి రూప, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంకేతిక మండలి ప్రాజెక్టు అధికారి జెడి రావు, తహశీల్దార్ కె పోశయ్య, ఎండి రమణరెడ్డి లు పాల్గొన్నారు.



గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కరిస్తాం



రాష్ట విద్యుత్, ఎస్సీ కులాల అభివృద్ధి శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి


సూర్యాపేటప్రతినిధి, మేజర్‌న్యూస్: ఆర్ఎంపీ, పీఎంపీ గ్రామీణ వైద్యుల సంఘానికి జిల్ల కేంద్రంలో స్థలాన్ని కేటాయించడంతో పాటు భవనాన్ని నిర్మించి ఇస్తానని రాష్ట్ర విద్యుత్, ఎస్సీ కులాల అభివృద్ధి శాఖా మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం పబ్లిక్ క్లబ్‌లో జరిగిన ఆర్ఎంపీ, పీఎం గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం సూర్యాపేట జోనల్ మహాసభకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని, ఏ సమస్యకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని తెలిసిన వ్యక్తి సీఎం కేసీఆర్ అన్నారు. ఇప్ప టికే ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామిలన్నీ పూర్తి చేసిన ప్రభుత్వంగా దేశం లో రికార్డు సృష్టించామన్నారు. కళ్యాణ లక్ష్మి పథకాలు, ప్రజలకు హామీ ఇవ్వన ప్పటికి సమస్య పరిష్కారం కోసం ప్రవేశపెట్టామని తెలిపారు. ఆర్ఎంపీ, పీఎం పీ సమస్యలు పెద్దవి కావని వేలాది కోట్ల ఆర్ధిక ఇబ్బందుల్లో ఉన్నావి కాదన్నారు. ఆర్ఎంపీలు, పీఎంల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉన్నప్పటికి కోర్డులో కేసుల కారణంగా వెనకడుగు వేస్తున్నట్లు తెలిపారు. త్వరలో కోర్డు చిక్కులు విడి తీసి కబురును అందుకుంటారని అన్నారు. ఇందుకోసం కొంత ఓపిక అవసరమని తెలిపారు. ఓపికతోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్న తెలంగాణలో ప్రజలంతా సుఖంగా జీవించేందుకు సీఎం కేసీఆర్ ఆహర్నీలు పనిచేస్తూ సంక్షేమానికి పాటు పడుతున్నారని తెలిపారు. జోనల్ అధ్యక్షుడు రాజ బాబురెడ్డి అద్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్, మార్కెట్ చైర్మెన్ వె. వెంకటేశ్వర్లు, ఎంపిపి జానయ్య, ప్రముఖ వైదులు రాంమూర్తీ యాదవ్, సంఘ రాష్ట్ర అధ్యక్షులు వెంకన్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, పుప్పాల లక్ష్మీనర్సయ్య, పొలిశెట్టి రాజేందర్, రహమతుల్లా , బెల్లం కొండ డాండెగౌడ్, క్రిష్ణమూర్తి, ధరవత్ వెంకన్న, అనంతుల రవిగౌడ్, నాగెల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

బిజెపి పదాధికారుల సమావేశంలో సంచలన నిర్ణయాలు

టిడిపి వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి
ఎపిలో ఉన్న రెండు మంత్రి పదవులకు రాజీనామా చేయాలని నిర్ణయం

విజయవాడ : భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఆంధ్ర ప్రదేశ్ శాఖ విజయవాడలో ఆదివారం జరిపిన పదాధికారుల సమావేశంలో సంచలన నిర్ణ యాలు తీసుకున్నట్లు సమాచారం. బిజెపికి పదవు లు తృణప్రాయమని, ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్న రెండు మంత్రి పదవులకు రాజీనామా చేయాలని, ఈ విషయాన్ని పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకువెళ్లాలని సమావేశంలో తీర్మానం చేసినట్లు సమాచారం. మిత్ర ధర్మానికి తెలుగు దేశం పార్టీ (టిడిపి) తూట్లు పొడిచిందని, ఎపిలో బిజెపిని ముద్దాయిని చేసింది కనుక ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించవద్దని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాల సమాచారం. టిడిపి వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని, అందుకుగాను సిడిలు తయారు చేసి నియోజక వర్గాల్లో ప్రచారం చేయాలని, వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిపక్ష పాత్ర పోషించాలని, 2014లో టిడిపి ఇచ్చిన హామీలపై ఎపి బిజెవైఎం అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో అధ్యయన కమిటీ ఏర్పాటు చేయాలని కూడా తీర్మానించినట్లు సమాచారం.

నూర్‌బాషాలకు బిసి(ఈ) రిజర్వేషన్ కల్పించాలి



కోదాడ, మేజర్‌న్యూస్ : నూర్ బాషాలకు బిసి(ఈ) రిజర్వేషన్ కల్పిం చాలని నూర్ బాషా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ బాబూ జాని, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ పకీర్ సాహెబ్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఆది వారం సూర్యాపేట జిల్లా కోదాడ లో కోదాడ నుర్ బాషా సంక్షేమ ఆద్వర్యంలో నూర్ బాషా సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కోదాడ మదీనా సిమెంట్స్ యజమాని షేక్ మీరా అధ్యక్షతన జరిగిన వనభోజన కార్యక్రమంలో వారు ముఖ్య అథిధిగా పాల్గొని మాట్లాడారు. దూదేకుల కులస్థులు అనాదిగా అణగ దొక్కబడినారని ఆవేదన వ్యక్తం చేసారు. దూది ఏకుతూ, సన్నాయి మేళాలు వాయిస్తూ కూలి పనులు చేస్తూ నేటికి దుర్భర జీవితాలు గడుపుతున్నా రన్నారు. నూర్ బాషాలు ముస్లిం లలో అంతర్భగామేనన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 45 లక్షల మంది ముస్లిం లలో 25 లక్షల మంది నూర్ బాషాలేనన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ముస్లిం లకు వర్తింప జేయాలనుకున్న 12 శాతం రిజర్వేషన్‌ను తమకు వర్తింప జేయాలన్నారు. జస్టీస్ దాళ్వా సుబ్రమణ్యం కమిటీ , రంగనాథ్ మిశ్రా, సచార్ కమిటీ ల నివేదికలను అమలు చేయా లన్నారు. రాజ్యధికారంలొ దూదేకులకు ప్రాథినిధ్యం కల్పించాలన్నారు. నూర్ బాషా సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపా ధ్యక్షుడు షేక్ మీరా మాట్లాడుతు ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించని పక్షంలో ఈ నెలలో రాజధాని నగరంలో లక్ష మందితో దూదేకుల గర్జన నిర్వహిస్తామన్నారు. మునిసిపల్ ఛైర్మన్ అనిత నాగరాజు, ఎంబిసి ఛైర్మన్ వంటిపులి నాగరాజులు మట్లాడుతూ ఎంబిసి ద్వార టిఆర్ఎస్ ప్రభుత్వం సంచార జాతుల ఎంబిసిలైన దూదేకుల కులస్థుల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతు దూదేకుల సమస్యలపై జరిగే ప్రతి పోరాటానికి తన వంతు సహకరం అందిస్తానన్నారు. నూర్ బాషాల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ మీరా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జాన్ బీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు జానీ భాయ్, స్థానిక నాయకులు షేక్ అబ్దుల్ రహీం, షెక్ ఖాదర్ పాషా, షేక్ అహ్మద్ అలీ(ఎల్ఐసి ఏజెంట్) ఖాసీం పీరా, షేక్ మీరా, పీర్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 10న జాతీయ సర్వే దినోత్సవం

విజయవాడ, సూర్య బ్యూరో : సర్వే శాఖను రెవెన్యూ శాఖలో ప్రత్యేక విభాగంగా ఏర్పాటు చేసే ప్రతిపాదనల వల్ల ప్రజలకు ప్రభుత్వానికే నష్టమని ఎ.పి సర్వే ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు చిరంజీవిరావు, రౌతు రామకృష్ణలు తెలిపారు. ఆదివారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సర్వే ఉద్యోగుల సంఘం రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ సర్వేయర్లను సర్వే పనులకు బదులు ఇతర పనులకు వాడుకోవడం వల్ల అటు ప్రజలకు, ఇటు ప్రభుత్వానికి చాలా నష్టం వాటిల్లుతుందన్నారు. ఈ సందర్భంగా అన్ని జిల్లాల నుంచి వచ్చిన కార్యవర్గ సభ్యులు కొన్ని తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదించడం జరిగింది. అందులో ప్రధానంగా సర్వే శాఖను రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో ప్రత్యేక విభాగంగా ఏర్పాటు చేసే చర్యను ఖండిస్తూ తీర్మానం ఆమోదించారు. సర్వే శాఖకు ఉన్నతాధికారిని సంచాలకులుగా నియమించాలని, పనిభారాన్ని బట్టి నియామకాలు జరగాలని, 25 సంవత్సరాల నుండి ఎ.పీ సర్వేయర్ ఉద్యోగుల సంఘం ఇచ్చిన మెమోరాండాలపై రెవెన్యూ శాఖ చూపిస్తున్న చిన్నచూపు, అన్యాయంపై దశల వారీగా ఆందోళన చేపట్టాలని తీర్మానించారు.

ఏప్రిల్ 10న జాతీయ సర్వే దినోత్సవం ఘనంగా నిర్వహించాలని అందులో ముఖ్య అతిథులుగా మంత్రులను, ఉన్నతాధికారులను ఆహ్వానించి సర్వేయర్ల డిమాండ్లను వారి దృష్టికి తీసుకు వచ్చి పరిష్కారం పొందే విధంగా కార్యక్రమం చేయాలని తీర్మానించారు. సర్వే ఉద్యోగుల రాష్ట్ర సంఘం సమావేశానికి అసోసియేట్ ప్రెసిడెంట్ రఘురామరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ తోట రామకృష్ణ, కోశాధికారి పనకలశర్మ, సర్వే జె.ఎ.సీ కన్వీనర్ హరికృష్ణ, సర్వే గెటెడ్ సంఘం ప్రధాన కార్యదర్శి వై.ఆర్.కె రెడ్డి తదితరులు హాజరయ్యారు.




పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు జాతికి అంకితం

మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

విజయవాడ, సూర్య బ్యూరో : మారుమూల గిరిజన ప్రాంతాలలోని గిరిజన రైతులకు సాగు నీరు, త్రాగు నీరు అందించటంతో పాటు ఆయుకట్టు స్థిరీకరణకు పోగొండ రిజర్వాయర్ జలాశయము ఉపయోగపడుతుందని జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు. ఆదివారం జల వనరుల శాఖ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న 28 ప్రాజెక్టులను జాతికి అంకితం చేసేందుకు తగిన లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. దశాబ్ద కాలంగా ఆ ప్రాంతంలోని ప్రజలు పోగొండ ప్రాజెక్టుకోసం ఎదురు చూస్తున్నారని వారి కల సోమవారం ముఖ్యమంత్రి ప్రారంభంతో సాకారం కాబోతుందన్నారు. పోలవరం ప్రాజెక్టు సందర్శనకు ముఖ్యమంత్రి ఇప్పటికి 23 సార్లు ప్రాజెక్టు పనుల పరిశీలనకు వచ్చారన్నారు. వచ్చే డిసెంబర్, జనవరి నాటికల్లా పోలవరం గేట్లు పూర్తి చేసే లక్ష్యంతో పనులు చేస్తున్నామని, 2019 నాటికల్లా పోలవరం ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామన్నారు.

పోలవరం ప్రాజెక్టు పనులు ఇలా వేగవంతంగా ముఖ్యమంత్రి నాయకత్వంలో జరుగుతుంటే కాంగ్రెస్ నాయ కులు రాష్ట్ర విభజనను అడ్డగోలుగా విభజించి, పోలవరం ప్రాజెక్టు పనులు అడ్డుకునేలా మాట్లాడతున్నారన్నారు. కేంద్ర జలవనరుల శాఖ అధికారులతో మాట్లాడి 600 కోట్ల రూపాయలు తీసుకురావటం జరిగిందని, మిగతా నిధుల కోసం రివైజ్డ్ ఎస్టిమేట్స్‌తో రాష్ట్ర జలవనరుల శాఖ అధికారులు కేంద్ర జలవనరుల శాఖ అధికారులతో మాట్లాడుతున్నారన్నారు. లేపాక్షి ఉత్సవాల్లో భాగంగా హిందూపూర్ నియోజకవర్గానికి కృష్ణా జలాలలను అందిస్తామని, మే కల్లా హంద్రీనీవా ద్వారా మడకసిరకి నీళ్లు అందించి రాయలసీమను నీటి ఎద్దడి నుంచి కాపాడతామన్నారు. వచ్చే వర్షాకాలం సీజన్‌కల్లా 116 రోజుల పాటు జలసంరక్షణ కార్యక్రమం ద్వారా చెరువులు, కుంటలలో పనులు చేపట్టి పడిన వర్షాన్ని పడినట్లు భూమిలో ఇంకేలా చేస్తామన్నారు.



ఏపీ ప్రత్యేక హోదా సాధన సమితి సమావేశం

మార్చి 6న చలో ఢిల్లీ



విజయవాడ, సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా సహా విభజన చట్టంలోని హామీల అమలు కోసం ఐక్య ఉద్యమాలు, పోరాటాల ద్వారా కేంద్రాన్ని నిలదీయాలని, పార్టీల పరంగా ఎవరి ఎజెండాలు వారికున్నప్పటికీ రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై ముక్తకంఠంతో నినదించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. కేంద్రంలో నరేంద్రమోడీ పాలనకు చరమగీతం పాడేందుకు పార్లమెంటులో పెట్టే అవిశ్వాస తీర్మానానికి ఎంపీలంతా మద్దతివ్వాలన్నారు. ఇందుకు ఉద్యోగ, కార్మిక, ఉపాధ్యాయ, విద్యార్థి, యువజన సంఘాలతోపాటు వివిధ వ్యాపార, వాణిజ్య సంఘాలను కలుపుకొని ముందుకు వెళ్లడానికి ప్రత్యేక దా సాధన సమితి కార్యక్షేత్రంగా నిలవాలని ఆకాంక్షించారు రామకృష్ణ. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు మాట్లాడుతూ ఇప్పటికైనా అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించి ఢిల్లీకి తీసుకెళ్లాలని ఆయన చంద్రబాబుకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రఘువీరారెడ్డి మాట్లాడుతూ మార్చి 5వ తేదీ నుంచి ప్రారంభమయ్యే బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని సరిద్దిదాలని, లేదంటే విభజన చట్టంలో మార్పులైనా చేయాలన్నారు. వైసీపీ రాష్ట్ర నాయకుడు, మాజీ మంత్రి కె పార్థసారధి మాట్లాడుతూ పార్లమెంటరీ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం కలిగించాలంటే ఉద్యమాలను మరింత తీవ్రతరం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీలు పీజే చంద్రశేఖంరావు, కేఎస్ లక్ష్మణరావు, సినీనటుడు శివాజీ, సమితి అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్, జనసేన నేత పోతిన వెంకట మహేష్, లోక్‌సత్తా నేత భీశెట్టి బాబ్జి, ఆమ్ ఆద్మీపార్టీ రాష్ట్రనేత పి వెంకట రామారావు, సమాజ్‌వాదీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్‌యాదవ్, ఎంసీపీయూ రాష్ట్ర నేత శివయ్య, ఇండియన్ ముస్లిం లీగ్ నేత బషీర్ అహ్మద్, ఏపీజేఎఫ్ నేత కృష్ణాంజనేయులు, ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకుడు అమరయ్య, సీపీఐ కృష్ణాజిల్లా కార్యదర్శి అక్కినేని వనజ, న్యూడెమోక్రసీ నేతలు కె పోలారి, రామారావు, లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వై ఈశ్వరరావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర నేత లెనిన్‌బాబు, ఎస్ఎఫ్ఐ నేత సూర్యారావు, సీపీఐ నాయకులు ముప్పాళ్ల నాగేశ్వరరావు, దోనేపూడి శంకర్, కాంగ్రెస్ నాయకులు తులసిరెడ్డి, కొలనుకొండ శివాజీ, సుంకర పద్మశ్రీ, వైసీపీ నేతలు మల్లాది విష్ణు, వెల్లంపల్లి శ్రీనివాసరావు తదితరులు రౌండ్గటేబుల్ సమావేశానికి హాజరై ప్రసంగించారు.

ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి పనిచేస్తోంది

ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు



విజయవాడ, సూర్య బ్యూరో : ప్రభుత్వం తమ మొదటి ప్రాధాన్యంగా ప్రజల సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తూ వారి సంక్షేమానికి, అభివృద్ధికి పని చేస్తోందని, ప్రజలు తమ సహాయ సహకారాలు ప్రభుత్వానికి అందించినప్పుడే అభివృద్ధికి దోహదం చేస్తుందని ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు తెలిపారు. ఆదివారం విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడులో రైవస్ కాలువపై వంతెన నిర్మాణానికి భూమి పూజ చేసిన అనంతరం శిలాఫల కాన్ని ఆవిష్కరించే కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు మాట్లా డుతూ ప్రజలకు ఉపయోగపడే వంతెనల నిర్మాణం రైవస్ కాలువపై రూ.5.40 కోట్ల వ్యయంతో చేపట్టటం ఆనందదాయక మన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేయడానికి రూ. 5 వేల కోట్లతో చేపడుతున్నామన్నారు. మౌలిక వసతుల కల్పనలో భాగంగా రాష్ట్రంలో రోడ్లు, బ్రిడ్జిలు నిర్మించాల్సి ఉందని, అందులో భాగంగా గన్నవరం నియోజక వర్గంలో రైవస్ కలువ వంతెనతో పాటు బ్రహ్మలింగం చెరువు అభివృద్ధి పనులను 12 కోట్ల రూపాయలతో చేపడతామని తెలియజేశారు. జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ ఫిబ్రవరి 18న శంకుస్థాపన చేసిన వంతెన నిర్మాణాన్ని స్వర్గీయ ఎన్.టి.రామారావు జయంతి రోజైన 28న ప్రారంభించి, ఎన్టీఆర్ వంతెనగా నామకరణం చేస్తామన్నారు. రాబోయే తర తరాలకు ఉపయోగపడే విధంగా రామవరప్పాడు వంతెన నిర్మాణాన్ని పటిష్టం గా నిర్మిస్తామన్నారు. వంతెన నిర్మాణానికి మాజీ సర్పంచ్ సత్యనారా యణ 25 లక్షల రూపాయలు సేకరించి ఇవ్వడం మంచి పరిణామమన్నారు. మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు కొనకళ్ల నారాయణ మాట్లాడుతూ ఈ కాలిబాట వంతెన ప్రాంతంలో కొత్తగా రెండు వరుసల రహదారి నిర్మాణము కొరకు ప్రభుత్వము 6 కోట్ల రూపాయలు మంజూరు చేసిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రామవరప్పాడు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఈ వంతెన నిర్మాణాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం, తూర్పు పీ.సీ కమిటీ ఆధ్యక్షులు గుత్తా శివరామకృష్ణ, జలవనరుల శాఖ అధికారులు, స్థానిక సర్పంచ్ పీకా లకీ, ఎం.పీ.టి.సీలు, జడ్పీటీసీలు తదితరులున్నారు.

జంతు సంరక్షణ అందరి బాధ్యత

- మడ అడవులను కాపాడుకుందాం
- ఈ ఏడాది వనం-మనం లక్ష్యాలను అధిగమిస్తాం
- 2029 నాటికి ఏపీలో యాభై శాతం పచ్చదనం
- కోరింగలో రూ. 80 లక్షలతో జీవ వైవిధ్య పరిజ్ఞాన కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి శిద్ధా రాఘవరావు


తాళ్ళరేవు, మేజర్‌న్యూస్ః సహజ సిద్ధంగా ఏర్పడిన మడ అడవులను, వాటిలోని జంతు జాలాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర అటవీ , పర్యావరణ శాఖా మంత్రి శిద్ధా రాఘవరావు తెలిపారు. ఆదివారం తాళ్లరేవు మండలం కోరింగలో రూ 80 లక్షలతో నిర్మించిన జీవ వైవిధ్య పరిజ్ఞాన కేంద్రాన్ని మంత్రి రాఘవరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాసనమండలి ఉపాధ్యక్షులు రెడ్డి సుబ్రహ్మణ్యం, ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు, ఫారెస్ట్ చీఫ్‌కన్సర్వేటర్ జెయస్ఎన్ మూర్తి, డిఎఫ్ఓలు అనంత శంకర్, నందిని సలారియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాకినాడ అఖాతం వెంబడి నదీ ముఖ ద్వారాలలో అధిక విస్తీర్ణంలో సహజ సిద్ధంగా ఏర్పడిని మడ అడవుల ప్రత్యేకమైన ఆవరణ వ్యవస్థగా ఏర్పడి అనేక మైన జంతు జాలాలకు ఆవాసంగా ఉపయోగపడడమే కాక తీర ప్రాంతానికి రక్షణ రేఖగా ఎంతో విలువైన సేవలను అందిస్తూ దేశంలో ప్రసిద్ధి చెందినవన్నారు. అందుకే భారత ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని కోరింగ అభయారణ్యంగా గుర్తించి గెజిట్‌లో ప్రచురించి పరిరక్షిస్తుందని తెలిపారు. ఈ ప్రాంతంలో పారిశ్రామిక కార్యకలాపాలు , అదుపులేని మత్స్యవేట ఇతర వనరుల వినిమయం కూడా అధికంగా ఈ ప్రాంతంలో జరుగతూ ఈ పర్యావరణ వ్యవస్థను ప్రమాద కర పరిస్థితుల్లోకి నెట్టివేయడం వలన అరుదైన జంతు జాలాలు నశించి పోవడమే కాకుండా తీర ప్రాంతానికి రక్షణ తగ్గిపోవుచూ విపత్తులకు ఆస్కారం కలుగు తుందన్నారు. అంతే కాకుండా మత్స్యకారుల జీవనోపాధి కుంటుపడు తుందన్నారు. అందువలన ఈ పరిస్థితిని సరిదిద్దడానికి యుఎన్‌డిపి జిఇఎఫ్, రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహకారంతో ఏపి అటవీ శాఖ వివిధ పరిశోధన గ్రంథాలు, ప్రణాళికలు, అవగాహన పత్రికలు , జీవ వైవిధ్య విజ్ఞాన గ్రంథాలు తదితరవి తయారు చేశారన్నారు. వీటన్నిటిని అటవీ శాఖ యొక్క జీవ వైవిధ్య పరిజ్ఞాన కేంద్రంలో భద్రపరచి ప్రదర్శించుట జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా జీవ వైవిధ్య సంరక్షణపై తీర ప్రాంతంలో ఉన్న స్థానిక సంస్థల సభ్యులు, మహిళలు, యువతీ యువకులు, విద్యార్థులు మొదలగు వారికి వివిధ దృశ్య శ్రవణ పద్ధతుల ద్వారా అవగాహన చైతన్యం కల్పించుట ద్వారా ఈప్రాంత జీవ వైవిధ్యాన్ని కాపాడుతూ, జీవనోపాధుల అభివృద్ధికి దోహద పడుతుందన్నారు. 2029 నాటికి రాష్ట్రంలో 50 శాతం ప్రాంతంలో పచ్చదనాన్ని పెంపొందించాలన్నదే సీఎం చంద్రబాబు ధ్యేయమన్నారు. రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా 25కోట్ల మొక్కలు నాటడం జరిగిందన్నారు.

నాటిన మొక్కలను ప్రతి ఒక్కరు కాపాడాలన్నారు. దేశంలోని 29 రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్‌లో 2141 స్క్వేర్ కి.మీ మేర మొక్కలు నాటి ఆంధ్ర రాష్ట్రం అగ్రగామిగా నిలిచిందన్నారు. రాష్ట్రంలో అడవులను పరిరక్షించడంతో పాటు జంతు సంరక్షణను కాపాడాలన్నారు. కోరింగ వైల్డ్ లైఫ్ శాంచ రీను సందర్శించే వారికి గైడ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యమంత్రి ఎకో టూరిజానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. అటవీ శాఖలో అనేక సంస్కరణలు తీసుక రావడంతోపాటు మత్స్యకారుల జీవన విధానం, ఎకోటూరిజం, మడ అడవుల సంరక్షణ కొరకు ప్రత్యేక పాలసీని రూపొందించి అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇగ్రీ ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో మత్స్యకారులకు 20 ఎకో డెవలప్‌మెంట్ కమిటీ ద్వారా ఏర్పాటు చేసిన వివిధ ఉత్పత్తులను మంత్రి పరిశీలించారు. ప్రొటెక్షన్ సెంటర్‌ల సభ్యులకు సైకిళ్లను మంత్రి అందచేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ ఫారెస్ట్రీ డిఎఫ్ఓ ప్రసూన, కోరింగ సర్పంచ్ దడాల రాణి, ఎయంసి చైర్మన్ గంగా సూర్య నారాయణ , కాకినాడ ఆర్‌డిఓ ఎల్.రఘుబాబు, తహసీల్దారు జోసఫ్, స్థానిక నాయకులు , ఫారెస్ట్ రేంజి ఆఫీసర్‌లు బి.వి.దుర్గా ప్రసాద్, శ్రీసాయి, బీట్ ఆఫీసర్‌లు ఉంగరాల వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



నేడు పోగొండ జలాశయానికి శ్రీకారం

ప్రారంభించనున్న సిఎం చంద్రబాబు



ఏలూరు, సూర్య బ్యూరో: పశ్చిమ గోదావరిజిల్లా, బుట్టాయిగూడెం మండలం, చింతగూడెం ప్రాంతంలో పోగొండ జలాశయం నిర్మాణం జరిగింది. ఈ ప్రాజెక్టును ఈ నెల 19వ తేదీ సోమవారం ఉదయం సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారు. గిరిజన ప్రాంతాలలోని మారుమూల గిరిజన రైతులకు సాగు నీటి వసతి కల్పించాలనే సదాశయంతో గత ప్రభుత్వం ఈ పథకానికి శ్రీకారం చుట్టగా ఇవుడు తెలుగుదేశం ప్రభుత్వం దాని నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రారంభించబోతోంది. బైనేరు నది పాపికొండల వద్ద జన్మించి, 60కిలోమీటర్లు ప్రవహించిన తరువాత కొయ్యలగూడెం మండలంలోని రాజవరం వద్ద ఎర్ర కాలువలో కలుస్తుంది. బైనేరు వాగు యర్రకాలువ సబ్ బేసిన్ 14 లోకి వస్తుంది. పోగొండ జలాశయం బైనేరు వాగు 40వ కిలోమీటర్ వద్ద నిర్మించబడింది. ఈ పోగొండ ప్రాజెక్టు అంచనా విలువ రూ.129.480 కోట్లు. ఈ ప్రాజెక్టు నిర్మాణం వలన బుట్టాయిగూడెం మండలంలోని 4వేల ఎకరాలకు సాగు నీరు, కొయ్యలగూడెం మండలంలోని బందకట్టు ఆనకట్ట క్రింద గల 3652 ఎకరాల స్థిరీకరణ జరుగుతుంది. ఈ ప్రాజెక్టులో రిజర్వాయరు, కుడి ప్రధాన కాలువ, ఎడమ ప్రధాన కాలువ, ఒక వరుస వంతెన నిర్మించారు. వరద నీటిని బైనేరు వాగులో కలువుటకు ఏడు డ్రావులను నిర్మించారు. పోగొంగ జలాశయం నిర్మాణం వలన ఎగువన ఉన్న 4 గిరిజన గ్రామాలకు వెళ్ళే రహదారి ముంపునకు గురవడం వలన ఆ నాలుగు గ్రామాలకు రవాణా పునరుద్ధరించడానికి జలాశయం ఎగువన ఒక వంతెన నిర్మించారు. ఈ ప్రాజెక్టు కోసం 461.12 ఎకరాల భూమిని సేకరించారు. దీని వలన 65 శాతం గిరిజన కుటుంబాలు లబ్ధి పొందే అవకాశాలు ఉన్నాయి.

'న్యాయ పరిరక్షణకు దోహదపడాలి'




తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్: పరిష్కారం దొరకని సమస్యలు పరిష్కరించుకోవాలని కోర్టుకు వచ్చేవారికి న్యాయవాదులు చట్టపరిధిలో న్యాయం చేయగలిగితే అంతకు మించిన తృప్తి మరొకటి వుండదని ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తొడవునూరి అమర్‌నాథ్ గౌడ్ అన్నారు. ఆదివారం స్థానిక గమిణి పంక్షన్ ప్లాజాలో జస్టిస్ అమర్‌నాథ్‌గౌడ్‌కు పౌరసన్మానం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్ మరియు కౌన్సిలర్లు, బీసి సంఘ నాయకులు, స్థానిక న్యాయవాదులు అమర్‌నాథ్‌గౌడ్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జస్టిస్ అమర్‌నాథ్ గౌడ్ మాట్లాడుతూ ఎక్కడా పరిష్కారం దొరకని సమస్యలను కోర్టులు పరిష్కరిస్తాయన్నారు. మానవ సేవే మాధవ సేవగా భావించిన వారికి సంతృప్తినిస్తుందన్నారు. కష్టపడి పని చేస్తే ఫలితం ఉంటుందని న్యాయవాదులు వేసుకునే నల్లకోటు, నల్లగౌను వారి లక్ష్యాన్ని కాపాడేందుకు కృషి చేయాలని చెప్పారు. న్యాయవృత్తిని నమ్ముకుని పనిచేస్తే అభివృద్ధి చెందే అవకాశం వుంటుందన్నారు. క్లయింట్ తన భవిష్యత్తును న్యాయవాదులుపై పెట్టినప్పుడు వారికి న్యాయం చేసే విధంగా న్యాయవాదులు కృషి చేయాలన్నారు. న్యాయవాదులు క్లయింట్ ఇచ్చే ఫీజు కోసమే కాకుండా వారు గెలుపు ఓటములను ముందుగానే గ్రహించగలిగే విధంగా చూడాలని చెప్పారు. స్వచ్ఛంద సంస్థలు ద్వార ఓల్డేజ్ హోమ్‌లకు విరాళాలు ఇవ్వడం ద్వారా తమ కర్తవ్యాన్ని బాధ్యతతో నిర్వహించినట్లవుతుందన్నారు. ప్రజలు, పోలీసు యంత్రాంగం, అధికారులు ప్రజా ప్రతినిధులు జస్టిస్ అమర్ గౌడ్‌కు పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సన్మానం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి ఎస్ఎమ్ కరిముల్లా, రెండల అదనపు జుడిషియల్ మేజిస్ట్రేట్ మహ్మద్ ఫాతిమా ఇఫ్రాత్, మండల తాహశీల్ధార్ పాశం నాగమణి, కాపు కార్పోరేషన్ డైరక్టర్ యర్రా నవీన్, వైస్ చైర్మన్ కల్లాడి ప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్మన్ గమిణి సుబ్బారావు, ఏపి బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఆనంద్‌శేషూ, తెలంగాణ అసోసియేషన్ అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, గూడెం బార్ అసోషియేషన్ అధ్యక్షులు భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

చెరువులపై దళారుల కన్ను

- లక్షల రూపాయలు వెనకేసుకుంటూ ప్రభుత్వ ఖజానాకు చిల్లు
- నిర్లక్ష్యపు నీడలో నీటి పారుదల శాఖ అధికారులు

అన్నవరం (తూర్పుగోదావరి జిల్లా), మేజర్‌న్యూస్ : గ్రామాల్లోని చిన్నచిన్న చెరువులలోని మత్స్యసంపదను అంతా కొందరు దళారులు మింగేస్తున్నారు. వీటి ద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని పక్కదారి పట్టించి తమ జేబులు నింపుకుంటున్నారు. చిన్నపాటి నదులు, చెరువులు, నీటికాలువలు వంటి వాటికి ప్రభుత్వం నీటి సంఘాలను ఏర్పాటు చేసి వాటిపై పర్యవేక్షణ చేసేలా బాధ్యతలను అప్పగించింది. కానీ నీటి సంఘం ప్రతినిధులు దళారులతో కలిసి ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన ఆదాయాన్ని దారిమళ్లిస్తు న్నారు. చెరువులపై పెత్తనం చెలాయిస్తున్న కొందరు దళారులు తాము దోచు కుంటూ నీటిసంఘాల నాయకులకు,నీటిపారుదలశాఖ క్షేత్ర స్థాయి సిబ్బందికి మామూళ్లను ముట్ట



జెప్పుతున్నారు. అసలు ప్రాంతాల వారీగా చెరువులు, నదులు ఎక్కడున్నాయో? వాటి ద్వారా ఎంత ఆదాయం వస్తుందో? అన్న సందేహాలు జిల్లా స్థాయి అధికా రులకు రాకపోవడం గమనార్హం. అధికారుల కళ్ళుగప్పి దళారులు నెలనెలా చెరువుల ద్వారా లక్షలాదిరూపాయలు దోచేసుకుంటున్నారు. చెరువులపై పెత్తనం కూడా తమదే అన్నట్లు దళారులు వ్యవహరించడమే కాకుండా అధికా రులను సైతం శాసించేలా ఎదిగిపోవడాన్ని పలువురు విమర్శిస్తున్నారు. వివ రాలు ప్రకారం తూర్పుగోదావరి జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అన్నవరం గ్రామంలో పంపా రిజర్వాయర్, రిజర్వ్ చెరువు, అన్నారం చెరువులతో పాటు చిన్నపాటి నీటికాలువలు చాలావరకు ఉన్నాయి. వీటిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్న నెపంతో నీటిపారుదల శాఖ అధికారులు, నీటిసంఘం ప్రతినిధులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో కొందరు దళారులు ఈ చెరువులపై కన్నేసి సంపదను దోచుకుపోవడమే కాకుండా వాటిపై పెత్తనం సాగిస్తూ చెరువులలోని చేపలను ప్రతీరోజూ వలల ద్వారా పట్టి మార్కెట్లో వేలరూపాయలకు విక్రయిస్తున్నారు. చెరువుల్లోని చేపలను ఇతర వ్యక్తులు ఎవరూ అపహ రించుకు పోకుండా ఉండేలా చెరువుల దగ్గర చిన్నపాటి పూరిపాకలను వేసి కూలీలను పెట్టి పహారా కాయిస్తున్నారు. చెరువుల ద్వారా వచ్చిన ఆదాయాన్ని దళారులతోపాటు నీటిపారుదల శాఖలో పనిచేస్తున్న క్షేత్ర స్థాయి సిబ్బంది పంచుకుంటున్నారనే ఆరోపణలు ఎక్కువగా వినిపిస్తున్నాయి.అంతేగాక గ్రామ పరిధిలోని ముఖ్యమైన నాయకులతోపాటు మండల స్థాయి అధికారులకు తమదైన రీతిలో వాటాలు పంచుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లా స్థాయి ఉన్నతాధికారులు ఇటువంటి వాటిపై దృష్టిసారించకపోవడం వలనే దళారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు లేకపోలేదు. చెరువు ల ద్వారా ప్రభుత్వ ఖజానాకు జమకావాల్సిన ఆదాయం పక్కదారిపడుతోందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ఘనంగా శ్రీగంగాపార్వతీ సమేత శ్రీదర్భేశ్వరస్వామివార్ల పవళింపు సేవ

విజయవాడ, సూర్యబ్యూరో : మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా నగరంలోని శ్రీగంగా పార్వతీసమేత శ్రీ దర్భేశ్వరస్వామివార్ల ఆలయంలో శ్రీదర్భేశ్వర స్వామివారి పవళింపు సేవ కార్యక్రమం వైభవోపేతంగాజరిగింది. ఈ సందర్భంగా ఆలయ వంశపారంపర్య ధర్మకర్త రాంపిళ్ల జయప్రకాష్ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా రాంపిళ్ల జయప్రకాష్ మాట్లాడుతూ మహాశివరాత్రి ఉత్సవాలను శ్రీదర్భేశ్వరస్వామివార్ల ఆలయంలో ఘనంగా నిర్వహించామని చెప్పారు. దర్భేశ్వరస్వామివారి నగరోత్సవం సందర్భంగా కొత్తపేటలోని రాయల్ హోటల్ సెంటర్, పంజాసెంటర్, గణపతిరావు రోడ్డు, నెహ్రూబొమ్మసెంటర్, కోమలవిలాస్ సెంటర్‌ల మీదుగా శ్రీస్వామివారి ఊరేగింపు జరిగిందన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు మురళితో పాటుగా పలువురు అర్చకులు, పెద్దసంఖ్యలో భక్తులు శ్రీగంగా పార్వతీ సమేత శ్రీ దర్భేశ్వరస్వామివార్ల పవళింపు సేవలో పాల్గొన్నారు.

20 నుంచి 13 జిల్లాలలో ఎపి ఎంఆర్‌పిఎస్ సదస్సులు



విజయవాడ, సూర్య బ్యూరో : చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు గడిచినా ఎస్సీ వర్గీకరణ పై నేటికి స్పందించకపోగా మాదిగలను గ్రూపులుగా విడగొట్టి గొడవలు సృష్టిస్తున్నాడని ఎపి ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు, తెలుగు రాష్ట్రాల చైర్మన్ పేరుపోగు వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర నాయకులు మేదర సురేష్‌లు విమర్శించారు. ఆదివారం నగరంలో రాష్ట్ర నేత మేదర సురేష్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా పేరుపోగు వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో పేరుపోగు వెంకటేశ్వరరావు, మేదర సురేష్‌లు మాట్లాడుతూ కొంతమంది మాదిగ ద్రోహులతో సభలు జరిపినంత మాత్రాన ఎస్సీ వర్గీకరణ ఉద్యమం అగిపోతుందా అని చంద్రబాబుని ప్రశ్నించారు. 4 సంవత్సరాలుగా మాలలకు పదవులలో పెద్దపీఠవేసి ఎన్నికల సమీపిస్తుండగా మాదిగలు జపం చేసి కుట్రలు పన్నుతున్న చంద్రబాబు పెద్ద మాదిగ కాదని పెద్ద మోస గాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపినుండి మాదిగలు బైటకు రావాలని చెబుతున్న మందాకృష్ణ ఆ పార్టీని బ్లాక్ మెయిల్ చేయడం కోసమే నని, వెంకయ్య నాయుడు కాళ్ళుపట్టుకొన్న మందాకృష్ణ దిగజారుడు చర్యలవల్లే ఎస్సీ వర్గీకరణ ఏళ్ళు గడిచినా జరగలేదని ఎద్దేవా చేశారు. లిడ్గక్యాప్‌ను వునరుద్ధరించాలని, డప్పు కళాకారులకు పెన్షన్ ఇవ్వాలని, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, డా॥ బాబూ జగజ్జీవన్‌రామ్ స్మృతివనం వెంటనే ఏర్పాటుచేయాలనే డిమాండ్ల సాధనకై ఈనెల 20 నుండి 13 జిల్లాలలో సదస్సు లు నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ సమావే శంలో సింగంపల్లి శ్రీను, జె.మార్కు, పల్లె ప్రసాదు, పాలవాయిదాసు, పూనూరి జార్జి, చుక్కా నరేష్, బూదాల శ్రీను, ఆలేటి ఏసుపాదం, పరిమి చిన్నా లు పాల్గొన్నారు.

ఆలుమగలు.. అలకలు.. అపార్థాలు!!



పెళ్ళికి ముందు పలు సినిమాల్లో జంటగా నటించిన అభిషేక్ బచ్చన్, ఐశ్వర్య రాయ్ పెళ్లయ్యాక కూడా కలిసి నటిస్తూనే ఉన్నారు. ఇప్పుడు తెలుగులో వీరిని ఆదర్శంగా తీసుకొని నాగ చైతన్య సమంతా కూడా జట్టు కట్టేందుకు ప్లాన్ చేస్తున్నారని సమాచారం. గాఢంగా ప్రేమించుకొని.. పెళ్లయ్యాక అలకలు, అపార్థాలకు లోనయ్యే ఆలుమగల కథల్లో నటించి మెప్పించాలని చై-శామ్ అనుకుంటున్నారని సమాచారం. 'ఏ మాయ చేశావే'లో మొదటిసారి జత కట్టిన చైతన్య - సమంత.. ఆ తర్వాత 'ఆటో నగర్ సూర్య, మనం' చిత్రాల్లో కలిసి నటించారు. మొదటి సినిమా టైమ్‌లోనే ప్రేమలో పడిపోయిన వీరిద్దరూ.. మరో రెండు సినిమాల్లో కలిసి నటించాక.. తమ ప్రేమలోని గాఢతను గుర్తించి చివరికి పెళ్లి చేసుకున్నారు. పెళ్లయ్యాక కూడా హాట్ హాట్ ఫోటో షూట్స్‌తో తన క్రేజ్‌ని కాపాడుకుంటున్న సమంత.. తన భర్త నాగ చైతన్యతో నటించే సినిమాకి కూడా కావాల్సినంత క్రేజ్ తీసుకు రావడం ఖాయం. అన్నట్లు 'రాజు గారి గది-2'లో తన మామ గారితో కలిసి నటించిన సమంత.. మరొకసారి నాగార్జునతో ఓ సినిమా చేయనుందని తెలుస్తోంది!!

ఆ నలుగురూ కలిస్తే..??









కొత్త నీరొచ్చి కొత్త నీరొచ్చి పాత నీరు పోవడమన్నది హీరోలకు వర్తించదేమో మరి? ఆరు పదులు దాటిన చిరంజీవి, ఆరు పదులకి అత్యంత చేరువలో ఉన్న బాలకృష్ణ, నాగార్జున, వెంకటేష్ ఇప్పటికీ మాంచి జోరు మీదున్నారు.

'ఖైదీ నంబర్ 150'తో రీ ఎంట్రీ ఇచ్చిన చిరంజీవి రీసౌండింగ్ హిట్ తో సక్సెస్ కొడితే.. బాలయ్య తాజాగా 'జై సింహా'తో మరో హిట్ కొట్టి తన స్టామినా మరోసారి నిరూపించుకున్నారు. వెంకీ కూడా అంతే. 'గురు'తో ఘన విజయం అందుకున్న వెంకీ ఇప్పట్లో స్పీడు తగ్గించేది లేదని చెప్పకనే చెప్పుకున్నారు. ఇక నాగార్జున అయితే.. తన ఇద్దరబ్బాయిలూ హీరోలు అయిపోయినా.. రేపో మాపో తాత కానున్నా.. తాను మాత్రం ఇప్పటికీ కుర్రాడిగానే ఫీలవుతానని ఎప్పుడూ చెబుతుంటారు. తన ఏజ్ 30-35 మధ్య ఆగిపోయిందని ఆయన ఎప్పుడూ చెబుతుంటారు. ఈ నలుగురు హీరోలు ఇప్పటికీ తిరుగులేని స్టార్ డమ్ చేస్తున్నారు. తమ తమ సినిమాలతో యమా బిజీగా ఉన్నారు. తెలుగు సినిమాకి నాలుగు స్తంభాలుగా ఈ నలుగురూ ఓ సినిమా కోసం కలిస్తే.. నలుగురూ ఒకే సినిమాలో నటిస్తే ఎలా ఉంటుంది? ప్రస్తుతం తెలుగులో మల్టీ స్టారర్స్ హవా నడుస్తోంది. కాబట్టి ఈ నలుగురు సీనియర్ సూపర్ స్టార్స్ కి ఒకే సినిమాలో నటింపజేస్తే అద్భుతం అలవోకగా ఆవిష్కారం కావడం ఖాయం. ఈ నలుగురిలో ఏ ఒక్కరిలోనూ ఇప్పటివరకు సినిమా తీయని రాజమౌళి లాంటి దర్శకుడు ఇందుకు నడుం కడితే ఎంత బాగుంటుంది?

అమ్మడు అన్నదమ్ములిద్దరితోనూ ఆడుకుంటోంది!

హిందీలో తను నటించిన 'ఐయారి' ఆశాభంగం కలిగించడంతో మళ్ళీ దక్షిణాదిపై రకుల్ దృష్టి పెడుతోంది. ఇప్పటికే సూర్యతో ఒక సినిమా చేస్తున్న రకుల్, సూర్య తమ్ముడు కార్తీతోనూ ఓ సినిమాకి సైన్ చేసింది. అంటే కాదు తమిళంలో వరుస విజయాలతో దూసుకుపోతున్న శివ కార్తికేయన్ సినిమాలోనూ రకుల్‌ని తీసుకున్నారని తెలుస్తోంది. అలాగే తెలుగులో నాగార్జున-నాని కాంబినేషన్‌లో త్వరలో సెట్స్ కి వెళ్లనున్న సినిమా కోసం కూడా రకుల్‌ని అప్రోచ్ అయ్యారని.. అయితే రకుల్ తాత్సారం చేస్తోందని సమాచారం. అన్నట్లు రకుల్ హిందీలో అజయ్ దేవగన్‌తో చేస్తున్న సినిమా ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటోంది.







వీళ్లిద్దరూ మాంచి జోరు మీదున్నారు!



పూజ హెగ్డే, కైరా అద్వానీ ఇద్దరూ ఇప్పుడు మంచి జోరు మీదున్నారు. మహేష్ బాబుతో 'భరత్ అనే నేను' చిత్ర చేస్తున్న కైరాకి ఆ సినిమా విడుదల కాకుండానే అవకాశాలు వెల్లువెత్తుతున్నాయి. ఇక పూజ హెగ్డే గురించి చెప్పాల్సిన పని లేదు. వీరిద్దరూ ఎన్టీఆర్-త్రివిక్రమ్ తొలి కలయికలో వస్తున్న చిత్రంలో హీరోయిన్స్‌గా ఎంపికయ్యారు. ఈ చిత్రం మార్చి 23 నుంచి మొదలు కానుందని సమాచారం.



అంకితం.. నీకే అంకితం!!



ప్రనుష్క పరిణయం (ప్రభాస్-అనుష్కల పెళ్లి) జరిగితే అప్పుడు ఈ రికార్డు బద్దలవుతుందేమో తెలియదు కానీ.. ఇప్పటికైతే విరుష్క (విరాట్ కోహ్లీ-అనుష్క శర్మ) మాత్రమే ఇండియాలో అత్యంత ప్రజాదరణ కలిగిన జంట. పెళ్లయ్యాక కూడా ఈ జంట ఎప్పుడూ వార్తల్లోనే ఉంటున్నారు. తాజాగా దక్షిణాఫ్రికాపై చిరస్మరణీయ విజయం సాధించిన విరాట్ కోహ్లీ సదరు విజయాన్ని తన బెటర్ హాఫ్‌కి అంకితమిచ్చాడు. తన విజయాలకు తన అర్ధాంగి అనుష్కే కారణమని చెప్పడం ద్వారా విరాట్ తన భార్యపై తనకు గల ప్రేమను ప్రకటించుకోవడంతో పాటు.. అసంఖ్యాక అమ్మాయిల మనసులను హోల్‌సేల్‌గా గెలుచుకున్నాడు!



చావు భయంతో జైళ్లకు క్యూ కడుతున్న నేరస్థులు

లక్నో : ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ దెబ్బకు రాష్ట్రంలోని గూండాలు జైళ్లకు క్యూ కడుతున్నారు. ఫలితంగా జైళ్లన్నీ ఇప్పుడు వారితో నిండిపోతున్నాయి. గూండాలను అణచివేసేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు బాసులకు స్పష్టమైన ఆదేశాలు జారీ అయిన నేపథ్యంలో నేరస్థులు ఇలా తమంత తాముగా పోలీసులకు లొంగిపోతున్నారు. గత ఏడాది యోగి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటి వరకు మొత్తం 1,240 ఎన్‌కౌంటర్లు జరిగాయి. ఈ ఘటనల్లో 40 మంది నేరస్థులు హతం కాగా 305 మంది గాయపడ్డారు. నేరస్థులపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతూ కఠిన చర్యలకు పూనుకుంది. 2017 మార్చి 20న ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోగా, ఈ నెల 14 వరకు మొత్తం 2,956 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. నేరస్థులకు చెందిన రూ. 147 కోట్లు విలువ చేసే ఆస్తులను సీజ్ చేశారు. యూపీ డీజీపీ కార్యాలయం వెల్లడించిన వివరాల ప్రకారం, తమ తలలపై రివార్డులు ఉన్న 142 మంది నేరస్థులు లొంగిపోయారు. వారిలో 26 మంది నేరస్థులు బెయిలు పొందేందుకు సెక్యూరిటీ డిపాజిట్ కూడా కట్టలేక జైళ్లలోనే ఉండగా, 71 మంది నేరగాళ్ల బెయిల్ బాండ్స్ రద్దయ్యాయి. ఫలితంగా వారు తిరిగి జైలుకు వెళ్లారు. క్రిమినల్స్ మళ్లీ జైళ్లకు వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని, వారిని తాము అడ్డుకోవడం లేదని, ఎందుకంటే వారు లోపల ఉండడమే కరెక్ట్ అని యూపీ డీజీపీ ఓపీ సింగ్ పేర్కొన్నారు. నేరస్థులపై తీసుకుంటున్న చర్యలకు అనూహ్య స్పందన లభిస్తోందని ఆయన తెలిపారు.

పీఎన్‌బీ స్కామ్‌పై ప్రధాని నోరు విప్పరా?

- నిప్పులు చెరిగిన రాహుల్
- నీరవ్ మోడీతో సంబంధాలు లేవని స్పష్టీకరణ
- బ్యాంకింగ్ వ్యవస్థపై నమ్మకానికి తీసుకునే చర్యలు ఏమిటో చెప్పాలని డిమాండ్
- మీడియా సమావేశంలో ప్రధానిపై ధ్వజం



న్యూఢిల్లీ : బ్యాంకింగ్ రంగానికి షాకిచ్చిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) మోసంపై ప్రధాని నరేంద్ర మోడీ ఎందుకు మాట్లాడడం లేదని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ నిలదీశారు. ఈ మోసం ఎందుకు జరిగిందో వివరించాలని, దేశంలో బ్యాంకింగ్ వ్యవస్థపై ప్రజలకు విశ్వాసాన్ని కలిగించేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో కూడా చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ)ని రద్దు చేసిన తరువాత దాని స్థానంలో ఏర్పాటు చేసిన స్టీరింగ్ కమిటీ తొలి సమావేశం న్యూఢిల్లీలో శనివారం జరిగింది. సమావేశానంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పెద్ద నోట్ల చలామణీ రద్దు మొదలుకుని ప్రధాని తన చర్యల ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బ తీస్తున్నారని రాహుల్ మండిపడ్డారు. పీఎన్‌బీ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వజ్రాల వ్యాపారి నీరవ్ మోడీతో తనకు వ్యక్తిగత సంబంధాలు ఉన్నట్లు బీజేపీ చేస్తున్న ఆరోపణలను రాహుల్ ఖండించారు. విషయాన్ని పక్కదోవ పట్టించేందుకే వారు అలా తనపై బురద చల్లుతున్నారని ఆయన మండిపడ్డారు. విద్యార్థులకు పరీక్షలు ఎలా రాయాలో చెప్పడానికి ప్రధాని ఒకటిన్నర గంట సమయాన్ని వెచ్చించడానికి బదులుగా నీరవ్ మోడీపై ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నారు? దేశంలో బ్యాంకింగ్ వ్యవస్థపై నమ్మకం కలిగించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నారన్న సంగతిని దేశ ప్రజలకు ఆయన వివరించాలని రాహుల్ డిమాండ్ చేశారు. పీఎన్‌బీ కుంభకోణంపై రక్షణ, సామాజిక న్యాయ శాఖ మంత్రులు మాట్లాడుతున్నారనీ, అయితే ఇందుకు బాధ్యులైన ఆర్థిక శాఖ మంత్రి, ప్రధాని మాత్రం ఒక్క మాట కూడా మాట్లాడడం లేదని కాంగ్రెస్ సారథి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

నీరవ్ మోడీని వదిలి దుమ్మెత్తి పోసుకుంటున్న కాంగ్రెస్-బీజేపీ

- కేంద్ర మంత్రి నిర్మలపై పరువునష్టం దావా వేస్తానన్న అభిషేక్ సింఘ్వి
- రాజకీయ రంగు పులుముకున్న నీరవ్ కుంభకోణం
- పరస్పర ఆరోపణలకు దిగుతున్న కాంగ్రెస్-బీజేపీ
- నిర్మల వ్యాఖ్యలు తన పరువుకు భంగం కలిగించాయన్న అభిషేక్ సింఘ్వి



న్యూఢిల్లీ : నీరవ్ మోడీ వ్యవహారం చివరికి కాంగ్రెస్, బీజేపీ మధ్య పోరులా మారింది. పూర్తిగా రాజకీయ రంగు సంతరించుకున్న ఈ వ్యవహారం రెండు జాతీయ పార్టీల మధ్య పరస్పర ఆరోపణలకు కారణమైంది. నీరవ్ మోడీని వదిలి ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారు. అభిషేక్ సింఘ్వి, నీరవ్ మోడీ మధ్య బయటపడని సంబంధాలు ఉన్నాయన్న కేంద్ర మంత్రి నిర్మాలా సీతారామన్‌పై అభిషేక్ సింఘ్వి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తనపై నిరాధార ఆరోపణలు చేసిన మంత్రిపై సివిల్, క్రిమినల్ కేసులు వేయడానికి కూడా వెనుకాడబోనని హెచ్చరించారు. తనపై తప్పుడు ఆరోపణలు చేస్తే, మీడియాపై కూడా ఇలాంటి చర్యలే తీసుకుంటానని హెచ్చరికలు జారీ చేశారు. నీరవ్ మోడీతో తనకు కానీ, తన కుటుంబ సభ్యులకు కానీ ఎటువంటి సంబంధమూ లేదని స్పష్టం చేశారు. మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ, నీరవ్ మోడీ కుంభకోణం మొత్తం 2011లోనే జరిగిందని, ఆ పాపం యూపీఏదేనని అన్నారు. ఫైర్‌స్టోన్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ అనేది నీరవ్ కంపెనీల్లో ఒకటి అని, అద్వైత్ హోల్డింగ్స్ నుంచి దానిని కొనుగోలు చేశారని మంత్రి పేర్కొన్నారు. 2002 నుంచి అభిషేక్ సతీమణి అనితా సింఘ్వి ఆ కంపెనీలో వాటాదారుగా ఉన్నారన్నారు. అయితే, మంత్రి ఆరోపణలను అభిషేక్ ఖండించారు. బీజేపీ నీచ రాజకీయాలకు ఇది ఉదాహరణ అని దుమ్మెత్తి పోశారు. అద్వైత్ హోల్డింగ్స్, ఫైర్‌స్టోన్‌తో తనకు కానీ, తన కుటుంబ సభ్యులకు కానీ ఎటువంటి సంబంధమూ లేదని స్పష్టం చేశారు. బీజేపీ నిరాధార ఆరోపణలు చేస్తోందని అన్నారు. ఈ విషయంలో తన పరువుకు భంగం కలిగేలా వ్యాఖ్యలు చేసిన మంత్రిపై పరువు నష్టం దావా వేసే విషయాన్ని ఆలోచిస్తానని సింఘ్వి పేర్కొన్నారు.

నీరవ్ మోడీని రిజర్వ్ బ్యాంకు గవర్నర్‌ను చేయండి

- దేశాన్ని నాశనం చేసేందుకు అదొక్కటే మార్గం: శివసేన
- ఆధార్ లేకుండా అంత్యక్రియలు కూడా చేయడం లేదు
- నీరవ్ మోడీ మాత్రం అది లేకుండానే రూ. కోట్లు దోచుకెళ్లాడు
- పెద్దల ప్రమేయం లేకుండా ఇది జరిగే పని కాదు
- బీజేపీపై విరుచుకుపడిన శివసేన



ఈ పెద్దమనిషి (నీరవ్ మోడీ) గత నెలలో దావోస్‌లో ప్రధాని నరేంద్ర మోడీతో

ముంబయి : భారతీయ జనతా పార్టీపై శివసేన తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను వేల కోట్ల రూపాయలకు ముంచేసిన నీరవ్ మోడీని భారతీయ రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌గా నియమించాలని సూచించింది. దేశాన్ని సర్వనాశనం చేసేందుకు ఇప్పుడు అదొక్కటే మార్గమని ఎత్తిపొడిచింది. పీఎన్‌బీని నిండా ముంచిన నీరవ్ కుటుంబం గత నెల మొదట్లోనే విదేశాలకు చెక్కేశారని పేర్కొంది. కోట్లాది రూపాయలను నొక్కేసిన కలిసి ఫోటోలు దిగాడని పార్టీ పత్రిక సామ్నాలో రాసిన సంపాదకీయంలో పేర్కొంది. నీరవ్ మోడీ బీజేపీ సానుభూతిపరుడని, ఎన్నికల కోసం బీజేపీకి నిధుల సేకరణలో కీలక పాత్ర పోషిస్తున్నాడని శివసేన ఆరోపించింది. ఆయన ఒక్కడే బ్యాంకును దోచేశాడని తాము అనుకోవడం లేదని, బీజేపీ పెద్దల ప్రమేయంతోనే ఇదంతా జరిగిందని శివసేన ఆరోపించింది. ఎన్నికల్లో బీజేపీ గెలిచేందుకు నీరవ్ మోడీ చాలా సాయం చేశాడని పేర్కొంది. నీరవ్‌పై పోలీసుల కేసు ఉన్నప్పటికీ దావోస్‌లో ఆయన ప్రధాని మోడీని ఎలా కలుసుకోగలిగారో తెలియాల్సి ఉందని శివసేన పేర్కొంది. అసలు ఇంతకీ నీరవ్ ఆధార్ కార్డు బ్యాంకు ఖాతాలతో అనుసంధానం అయిందా అని ప్రశ్నించింది. ఆధార్ లేకుండా సామాన్యుడికి ఆసుపత్రిలో వైద్యం అందడం లేదని, చివరికి శ్మశానంలో అంత్యక్రియలు కూడా జరగడం లేదని, అటువంటిది నీరవ్ మోడీ తన ఖాతాకు ఆధార్ కార్డు అనుసంధానం చేయకుండానే అన్ని వేల కోట్లు దోచుకువెళ్లాడని ఆరోపించింది.

త్రిపుర ఎన్నికల్లో 76 శాతం పోలింగ్ నమోదు



అగర్తల: ఈశాన్య రాష్ట్రమైన త్రిపురలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. ఉదయం నుంచి పెద్ద ఎత్తున ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 60 శాసనసభ స్థానాలకు గానూ 59 స్థానాల్లో పోలింగ్ నిర్వహించారు. సీపీఎం అభ్యర్థి మృతితో చరిలంలో ఎన్నిక వాయిదా వేశారు. ఇక్కడ మార్చి 12న పోలింగ్ నిర్వహించనున్నారు. మార్చి 3న ఓట్ల లెక్కింపు జరగనుంది. అదే రోజున ఫలితాలు ప్రకటించనున్నారు. త్రిపుర శాసనసభ ఎన్నికల్లో 74 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు ప్రకటించారు. త్రిపుర రాష్ట్రంలో 25 ఏళ్లుగా అధికారంలో ఉన్న వామపక్ష ఫ్రంట్ మరోసారి అధికారాన్ని కైవసం చేసుకుంటామని ధీమాగా ఉంది. ప్రస్తుత ముఖ్యమంత్రి, సీపీఎం నేత మాణిక్ సర్కార్‌కు ఉన్న మంచి పేరు, ఇన్నేళ్లుగా అధికారంలో ఉన్నా ఒక్క ఆరోపణ కూడా లేకపోవడం సానుకూల అంశాలుగా ఆ పార్టీ చెప్పుకొంటూ ప్రచార హోరు సాగించింది. సీఎం మాణిక్ సర్కార్ సహ సీపీఎం జాతీయ నాయకులు సీతారాం ఏచూరి, బృందా కారత్‌లు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 సభలు నిర్వహించారు. బీజేపీ పెద్ద ఎత్తున ఇక్కడ ఎన్నిక ప్రచారం నిర్వహించింది. ప్రధాని నరేంద్ర మోడీ నాలుగు బహిరంగ సభలు నిర్వహించారు. ఎన్నో ఏళ్లుగా వామపక్షాలు అధికారంలో ఉండడంతో త్రిపుర వెనుకబడిపోయిందని, తాము నూతన త్రిపురను నిర్మిస్తామంటూ ప్రధాని మోడీ వరాలు కురిపించారు. ఈ క్రమంలో ఈ సారి సీపీఎం గెలుపు అంత సులభం కాదని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

స్వయంగా మరుగుదొడ్డిలో చెయ్యి పెట్టి శుభ్రం చేసిన బీజేపీ ఎంపీ జనార్దన్ మిశ్రా



భోపాల్ : ప్రజలకు ఆదర్శంగా నిలవాల్సిన ప్రజా ప్రతినిధుల్లో తాను కూడా ఒకరినని నిరూపించారు బీజేపీ ఎంపీ జనార్దన్ మిశ్రా. ఓ పాఠశాలను సందర్శించిన వేళ, అక్కడ బాగాలేని ఓ టాయిలెట్‌ను స్వయంగా శుభ్రపరచగా, ఆ దృశ్యాలు వైరల్ అవుతున్నాయి. మధ్య ప్రదేశ్‌లోని రివా నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆయన ఓ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడుతుండగా, తామంతా బహిర్భూమి నిమిత్తం బయటకు వెళుతున్నామని చెప్పారు. మరుగుదొడ్లు సక్రమంగా లేని కారణంగా వాటిని వినియోగించడం లేదని విద్యార్థులు చెప్పడంతో, పరిశీలించిన ఆయన ఓ చీపురు పట్టుకుని మరుగుదొడ్లను శుభ్రపరిచారు. తన ఎడమ చేతితో లోపల కూరుకుపోయిన చెత్తను బయటకు తీశారు. ఆయనపై ఇప్పుడు ప్రశంసల వర్షం కురుస్తోంది.

నీరవ్ నుంచి అభిషేక్ సింఘ్వి సతీమణికి

రూ. 1.5 కోట్ల విలువైన రత్నాలు

- చిక్కుల్లో కాంగ్రెస్ సీనియర్ నేత
- నీరవ్ మోడీ నుంచి కోట్లాది రూపాయల విలువైన వజ్రాలు
- ఆరోపణలు అవాస్తవమన్న అభిషేక్ సింఘ్వి



న్యూఢిల్లీ : పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ)ని నిండా ముంచేసిన నీరవ్ మోడీ వ్యవహారంలో మరో సంచలన విషయం బయటపడింది. కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ మను సింఘ్వి సతీమణి అనితా సింఘ్వికి నీరవ్ మోడీ నుంచి రూ. 1.5 కోట్లు విలువ చేసే రత్నాలు అందినట్టు దర్యాప్తు అధికారులు గుర్తించారు. అయితే, ఈ ఆరోపణలను అభిషేక్ కొట్టిపడేశారు. అందులో ఇసుమంతైనా వాస్తవం లేదన్నారు. 2014 మే 20న, ఆగస్టు 21న, 2015 జనవరి 17న అనిత సింఘ్వి కోట్ల రూపాయల విలువైన రత్నాలు కొనుగోలు చేసినట్టు తెలుస్తోంది. ట్యాక్స్ ఇన్వాయిస్‌లో అనితా సింఘ్వి పాన్ నంబర్‌ను ఉపయోగించడం ఈ ఆరోపణలకు మరింత బలాన్ని ఇస్తోంది. ఈ మొత్తం లావాదేవీలను చెక్ ద్వారా నిర్వహించినట్టు దర్యాప్తు అధికారులు చెబుతున్నారు. విచిత్రం ఏమిటంటే, ఈ మొత్తం లావాదేవీలను నీరవ్ మోడీ తన డైరీలో, ఆయన సిబ్బంది నిర్వహిస్తున్న కంప్యూటర్లలో లెక్కల్లోకి తీసుకోని పేమెంట్‌గా పేర్కొనడం. ఇలా మొత్తం రూ. 4.8 కోట్లు లెక్కలేని చెల్లింపుల జాబితాలో ఉన్నట్టు బయటపడింది. ఈ ఆరోపణలపై అభిషేక్ స్పందిస్తూ, తన భార్య నగలు కొన్నట్టు తన దృష్టికి రాలేదన్నారు. అయితే, ఆమె కొన్నట్టు ఎవరి కంప్యూటర్‌లోనో ఆధారాలు ఉన్నట్టు బయటకు వచ్చింది కాబట్టి నిజమే అయి ఉండవచ్చని వ్యాఖ్యానించారు. అయితే, అది ఎటువంటి స్టేట్‌మెంటో తనకు తెలియదని, తొలిసారి దీని గురించి వింటున్నానని పేర్కొన్నారు. తనపై బురద చల్లేందుకు కావాలనే ఇదంతా చేస్తున్నట్టు అనిపిస్తోందని అన్నారు.

మిస్టర్ ప్రెసిడెంట్! ఇది సిగ్గుచేటు

- ట్రంప్‌ను కడిగేసిన విద్యార్థిని
- ఎన్ఆర్ఏ నుంచి ట్రంప్ విరాళం తీసుకున్నారని ఆరోపణ
- ఎంత తీసుకున్నారో చెప్పమంటూ నిలదీస్తానని వెల్లడి
- సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన విద్యార్థిని గొంజాలెజ్



ఫ్లోరిడాలో శనివారం చేపట్టిన తుపాకీ వ్యతిరేక ర్యాలీలో ఆమె పాల్గొంది.


ఫ్లోరిడా : ఫ్లోరిడాలోని పార్క్‌లాండ్ హైస్కూల్ విద్యార్థులపై 17 ఏళ్ల నికోలస్ క్రూజ్ ఇటీవల విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో ప్రాణాలతో బయటపడిన విద్యార్థిని అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌పై తన కోపాన్ని వెళ్లగక్కింది. శక్తిమంతమైన నేషనల్ రైఫిల్ అసోసియేషన్ (ఎన్ఆర్ఏ)తో సంబంధాలు ఉన్నందుకు ఎమ్మా గొంజాలెజ్ అనే విద్యార్థిని దేశ రాజకీయ నేతలను తీవ్రంగా విమర్శించింది. ఎన్ఆర్ఏ నుండి విరాళాలు స్వీకరించే ప్రతి రాజకీయ నేతను చూసి సిగ్గుపడుతున్నాను అని ఆ బాలిక పేర్కొంది. కాల్పుల ఘటనను నిరసిస్తూ ట్రంప్ తన ఎన్నికల ప్రచారం కోసం ఎన్ఆర్ఏ నుండి లక్షలాది డాలర్లు విరాళంగా తీసుకున్నారని బాలికతో పాటు ర్యాలీలో పాల్గొన్న వారు తీవ్రంగా ఆరోపించారు. ఎన్ఆర్ఏ నుంచి రాజకీయ నేతలు విరాళాలు తీసుకోవడం 'సిగ్గు చేటు...సిగ్గుచేటు' అంటూ గొంజాలెజ్‌తో పాటు వారంతా శ్రుతి కలిపారు. నికోలస్ క్రూజ్ ఇతరులకు ఇబ్బంది కలిగించేవాడుగానూ, హింసాత్మక ప్రవర్తన ఉన్నవాడుగానూ చరిత్ర కలిగి ఉన్నప్పటికీ, కాల్పుల కోసం తుపాకీని చట్టబద్ధంగానే అతను కొనుగోలు చేయడంతో అమెరికా గన్ కల్చర్‌పై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిందితుడి మానసిక స్థితి సరిగా లేనందునే కాల్పులు జరిపాడని ట్రంప్ చెప్పడం గమనార్హం. 'ఒకవేళ అధ్యక్షుడు నా వద్దకు వస్తే జరిగిన కాల్పుల ఘటన గురించి ఆయనను నిలదీస్తా. ఎన్ఆర్ఏ నుంచి ఎంత డబ్బు తీసుకున్నారో చెప్పండంటూ ఆయనను ధైర్యంగా అడుగుతాను. అడగాల్సిన పని లేదు. అది ఎంత అనేది నాకు తెలుసు. ఆ మొత్తం ముప్పై మిలియన్ డాలర్లు' అంటూ గొంజాలెజ్ ఎంతో తెగువతో చెప్పింది. ఇలా ట్రంప్‌పై ఆమె నిప్పులు చెరగడంతో ప్రస్తుతం సోషల్ మీడియాలో అంతా గొంజాలెజ్ గురించే చర్చించుకుంటున్నారు.

'చాయ్, పకోడా మాటలు అందుకే'



లక్నో : మోడీ నేతృత్వంలోని బీజేపీ సర్కార్ సమస్యల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు చాయ్, పకోడాలను తెరపైకి తెస్తున్నదని ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ ఆరోపించారు. అభివృద్ధిపై చర్చ జరగడం ఇష్టం లేని కేంద్ర, రాష్ట్ర బీజేపీ ప్రభుత్వాలు చాయ్, పకోడా అంటూ ప్రజల దృష్టి మళ్లిస్తున్నాయని అన్నారు. గోరఖ్‌పూర్ లోక్‌సభ ఉప ఎన్నికలలో జాతికి మెరుగైన సందేశాన్ని పంపాలని ఆయన వోటర్లను కోరారు. యూపీ సీఎంగా ఎన్నికైన అనంతరం యోగి ఆదిత్యనాథ్ గోరఖ్‌పూర్ ఎంపీ పదవికి రాజీనామా చేయడంతో అక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. గోరఖ్‌పూర్ నుంచి యోగి ఆదిత్యనాథ్ వరుసగా అయిదు సార్లు ఎంపీగా గెలుపొందారు. సమాజ్‌వాదీ పార్టీ అభ్యర్థిపై యోగి పలు మార్లు విజయం సాధించడంతో అక్కడ బీజేపీ, ఎస్‌పీ మధ్యే గట్టి పోటీ నెలకొంది. కాంగ్రెస్ ఇప్పటికే ఉప ఎన్నికల్లో తమ పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థిని ప్రకటించింది. ఇక డిప్యూటీ సీఎంగా ఎన్నికైన కేశవ్ ప్రసాద్ మౌర్య ప్రాతినిధ్యం వహిస్తున్న ఫూల్పూర్ పార్లమెంట్ స్థానానికీ ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఇక్కడ నుంచి మనీష్ మిశ్రాను కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థిగా ప్రకటించింది.

వేడెక్కుతున్న వివాదం



బెంగళూరు : తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్‌పై కన్నడిగులు ఆగ్రహంతో రగిలిపోతున్నారు. కావేరీ జలాలపై ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై రజనీకాంత్ స్పందిస్తూ, తీర్పు తనను తీవ్ర నిరాశకు గురి చేసిందని, కోర్టు తీర్పు తమిళ రైతుల జీవనంపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రజనీ వ్యాఖ్యలపై కన్నడిగులు నిరసన వ్యక్తం చేస్తూ ఆయన దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. రామ్‌నగర్ జిల్లాలోని చన్నపట్నలో ఆందోళనకారులు రజనీకాంత్‌కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. ఆయన వ్యాఖ్యలు తమను తీవ్రంగా బాధించాయని పేర్కొంటూ, కన్నడిగులకు ఆయన క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. 'కావేరీ తీర్పు నన్ను తీవ్రంగా కలచివేసింది. తమిళ రైతుల జీవన విధానంపై ఈ తీర్పు తీవ్ర ప్రభావం చూపుతుంది. తీర్పుపై రివ్యూ పిటిషన్ వేసేందుకు తమిళనాడు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి' అని రజనీకాంత్ ట్వీట్ చేశారు. అయితే, ఆయన తన ట్వీట్‌లో కన్నడిగులను ప్రస్తావించలేదు. మరో తమిళ నటుడు కమల హాసన్ కూడా కావేరీ తీర్పుపై స్పందిస్తూ, ఇది తనను షాక్‌కు గురి చేసిందని వ్యాఖ్యానించారు. సుప్రీం కోర్టు తీర్పుపై కన్నడ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. స్వీట్లు పంచుకున్నారు.

'హస్తానికి వోటు వేస్తే మీకు రిక్తహస్తాలే'



భోపాల్ : బీజేపీ సీనియర్ నేత, మధ్య ప్రదేశ్ రాష్ట్ర మంత్రి యశోధర రాజే సింధియా ఆ రాష్ట్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. హస్తానికి వోటు వేస్తే ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు దక్కవని వోటర్లను ఓ రకంగా హెచ్చరించడం ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. కాంగ్రెస్ నేత రామ్ సింగ్ యాదవ్ మరణంతో రాష్ట్రంలోని శివపురి జిల్లాలో ఉన్న కొలారస్ నియోజకవర్గానికి వచ్చే వారంలో ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వోటర్లు కమలం గుర్తును కాదని హస్తం గుర్తుకు వోటు వేస్తే, కొత్తగా ప్రవేశపెట్టిన 'ప్రధాన్ మంత్రి ఉజ్వల యోజన' పథకం ఫలాలు దక్కవని ఆమె వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దాంతో ఆమె వోటర్లను భయపెట్టారంటూ ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించింది. ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో పాటు మంత్రి యశోధరా రాజేపై చర్యలు తీసుకోవాలని కోరింది. ఆమె వ్యాఖ్యలు ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించడమే అవుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అరుణ్ యాదవ్ అన్నారు.

'నాలో నరుడు, నరసింహుడూ ఇద్దరూ ఉన్నారు'



చెన్నై : తనలో నరసింహుడు కూడా ఉన్నాడని, కానీ తాను నరుడిగా మాత్రమే వచ్చానని, నరసింహుడిని బయటకు చూపడం లేదని తెలుగు రాష్ట్రాల గవర్నర్ ఇఎస్ఎల్ నరసింహన్ ఆశ్చర్యకర వ్యాఖ్యలు చేశారు. చెన్నైలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంలో నరసింహన్ చెప్పిన మాటలు ఆహూతులను ఆశ్చర్యపరిచాయి. ఇండియన్ స్పోర్ట్స్ మెడిసిన్ ఇన్‌స్టిట్యూట్ స్పార్క్ ట్రస్ట్ 13వ వార్షికోత్సవ వేడుకలకు హాజరైన నరసింహన్ 22 మందికి 'ప్రైడ్ ఆఫ్ ఇండియా' పురస్కారాలను అందజేశారు. టీ నగర్‌లోని కర్నాటక సంఘం ఆడిటోరియంలో ఇది జరగగా, ఎప్పుడూ గంభీరంగా కనిపించే నరసింహన్ ఉత్సాహంగా, ఉల్లాసంగా గడుపుతూ చేసిన ప్రసంగం ఆహూతులను అలరించింది. ట్రస్టు నిర్వాహకుడు డాక్టర్ కన్నన్ పుహళేంది మాట్లాడుతూ, 'గవర్నర్ అంటే గంభీరంగా ఉంటారని అనుకుంటాం, కానీ నరసింహన్ చాలా సరదాగా ఉన్నారు' అని అనగానే, మరోసారి మైక్ అందుకున్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఆపై ఆడిటోరియం చప్పట్లతో దద్దరిల్లింది.

ప్రతీ ఎల్‌వోయూకు కొంత కమిషన్



న్యూఢిల్లీ : పంజాబ్ నేషనల్ బ్యాంక్ జారీ చేసిన లెటర్ ఆఫ్ అండర్‌టేకింగ్ (హామీ పత్రం)ల ఆధారంగా వజ్రాభరణాల వ్యాపారి నీరవ్ మోడీ కంపెనీలు విదేశీ బ్యాంకు శాఖల నుంచి రూ. 11,400 కోట్ల మేర రుణాలు పొంది మోసం చేసిన విషయం తెలిసిందే. ఎల్‌వోయూ అన్నది దేశీయ వ్యాపార సంస్థలు విదేశాల్లో చెల్లింపుల కోసం తీసుకునే రుణ హామీ పత్రం. వీటిని విదేశీ శాఖల్లో సమర్పించి కొనుగోళ్లకు చెల్లింపులు చేస్తుంటారు. ముంబయిలోని పీఎన్‌బీ బ్రాడీ బ్రాంచ్ నుంచి ఈ ఎల్‌వోయూలను నీరవ్ మోడీ కంపెనీలు సంపాదించాయి. నిబంధనల ప్రకారం ఏ బ్యాంకు అయినా నిర్ణీత మొత్తం క్యాష్ మార్జిన్ ఉంటేనే ఎల్‌వోయూ జారీ చేస్తాయి. కానీ, నీరవ్ మోడీ కంపెనీ ఉద్యోగులు ఎటువంటి క్యాష్ మార్జిన్ లేకుండానే ఎల్‌వోయూలను సంపాదించారు. ఇందుకు గాను ప్రతి ఎల్‌వోయూపై ఇంతేసి కమిషన్ ఫిక్స్‌డ్‌గా వసూలు చేసినట్టు విచారణలో నిందితులు తాజాగా బయటపెట్టారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా స్కామ్‌తో సంబంధం ఉన్న ఓ బ్యాంకు ఉద్యోగి, రిటైర్డ్ ఉద్యోగి, నీరవ్ మోడీ కంపెనీ ఉద్యోగిని సీబీఐ శనివారం అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. నిర్ణీత శాతం చొప్పున ఎల్‌వోయూల (వాటి విలువలో) జారీకి తీసుకున్నట్టు వీరు తెలిపారు. ఇలా వసూలు చేసిన కమిషన్‌ను ఈ స్కామ్‌లో భాగం ఉన్న బ్యాంకు ఉద్యోగులు అందరూ పంచుకునేవారమని వెల్లడించారు.

బీజేపీ ఎమ్మెల్యేకు షోకాజ్

డెహ్రాడూన్ : పార్టీ వ్యతిరేక వ్యాఖ్యలు చేసిన ఉత్తరాఖండ్ ఎమ్మెల్యేకు బీజేపీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఖాన్‌పూర్ ఎమ్మెల్యే అయిన ప్రణవ్ సింగ్ చాంపియన్ (పహిల్వాన్ కావడంతో అలా పిలుస్తారు) తమ ప్రభుత్వం అవినీతిని అరికట్టడంలో విఫలమవుతోందని ఓ బహిరంగ సభలో వ్యాఖ్యలు చేయడంతో కలకలం రేగింది. ముఖ్యంగా ముఖ్యమంత్రి త్రివేంద్ర సింగ్ రావత్‌ను లక్ష్యంగా చేసుకుని ప్రణవ్ తీవ్ర విమర్శలు చేశారు. రావత్ ప్రభుత్వం అవినీతిపరులకు రక్షణగా నిలుస్తున్నదని, అవినీతి వ్యతిరేక పోరాట వాగ్దానాన్ని తుంగలో తొక్కేసింది అని వ్యాఖ్యానించారు. ఆ వీడియో క్లిప్ వైరల్ కాగా అధిష్ఠానం సీరియస్ అయింది. ఈ నేపథ్యంలో ఆయనకు పార్టీ నోటీసులు జారీ అయ్యాయి.

ఏడాదంతా టీమిండియాకు వన్డేలే

న్యూఢిల్లీ వచ్చే ఏడాది ప్రపంచప్ జరగబోతున్న నేపథ్యంలో ఆ లోపు భారత్ పెద్ద ఎత్తున వన్డే మ్యాచ్‌లు ఆడబోతోంది. ఏడాది కాలంలో దాదావు 30 వన్డే మ్యాచ్‌ల్లో భారత్ తలపడనుందని అంచనా. వచ్చే 12 నెలల్లో భారత్ మొత్తం 63 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడనుండగా, అందులో దాదావు సగం వన్డేలే. దక్షిణాఫ్రికా పర్యటన ముగిసిన అనంతరం భారత్.. వచ్చే నెలలో శ్రీలంక, బంగ్లాదేశ్‌లతో ముక్కోణవు వన్డే సిరీస్ ఆడుతుంది. ఐపీఎల్ తర్వాత ఐర్లాండ్‌తో రెండు టీ20ల సిరీస్, వెంటనే బెంగళూరులో అఫ్గానిస్థాన్‌తో టెస్టు మ్యాచ్ ఆడతారు. తర్వాత సుదీర్ఘ ఇంగ్లాండ్ పర్యటన ఉంటుంది. ఆ పర్యటనలో 5 టెస్టులు, 3 వన్డేలు, 3 టీ20లు ఆడతారు. అక్టోబర్లో వెస్టిండీస్‌తో భారత్ రెండు టెస్టులు, ఐదు వన్డేలు, మూడు టీ20ల సిరీస్‌కు ఆతిథ్యమిస్తుంది. దానికంటే ముందు ఆసియా కప్ వన్డే టోర్నీ ఉంటుంది. దాని తేదీలు, వేదిక ఇంకా ఖరారవలేదు. నవంబరు-డిసెంబరు నెలల్లో ఆస్ట్రేలియాలో పర్యటించనున్న భారత్.. నాలుగు టెస్టులు, మూడు వన్డేలు, మూడు టీ20లు ఆడుతుంది. ఆ తర్వాత మొదలయ్యే న్యూజిలాండ్ పర్యటనలో ఐదు వన్డేలు, ఐదు టీ20లు ఉంటాయి. ఆపై ఆస్ట్రేలియా భారత్‌కు వచ్చి ఐదు వన్డేలు, రెండు టీ20లు ఆడుతుంది. సీజన్ చివర్లో సొంతగడ్డపై భారత్.. జింబాబ్వేతో మూడు టీ20ల సిరీస్‌లో తలపడనుంది.



టీమ్ ఇండియా ధాటికి సౌతాఫ్రికా చిత్తు

- అరుదైన రికార్డును బద్దలుకొట్టిన ధోని
- బౌండరీ వద్ద బుమ్రా సూపర్ ఫీల్డింగ్
- శిఖర్ ధావన్ బ్యాటుతో, భువనేశ్వర్ బంతితో..

జొహాన్నెస్‌బర్గ్: సౌతాఫ్రికాతో జరిగిన తొలి టి20లో భారత్ 28 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. భారత్ విధించిన 204 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన సౌతాఫ్రికా దూకుడుగా ఆడలేకపోయింది. నిర్ణీత 20 ఓవర్లలో సౌతాఫ్రికా 9 వికెట్లు కోల్పోయి 175 పరుగులు మాత్రమే చేయగలిగింది. భారత బౌలర్ల దాటికి సఫారీలు విలవిలలాడిపోయారు. భువనేశ్వర్ కుమార్ 5 వికెట్లు పాండ్యా, చహల్, ఉనద్కట్ చెరొక వికెట్ తీశారు. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ ఐదు వికెట్ల నష్టానికి 203 పరుగులు చేసింది. రోహిత్ శర్మ 21, శిఖర్ ధావన్ 72, రైనా 15, కోహ్లీ 26, పాండే 29, ధోనీ 16, పాండ్యా 13 పరుగులు చేశారు. 204 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన సౌతాఫ్రికా ఆటగాళ్లను భువనేశ్వర్ కుమార్ వణికించాడు. మొత్తం ఐదు వికెట్లు తీశాడు. టీం ఇండియా మాజీ కెప్టెన్, మిస్టర్ కూల్ ఎంఎస్ ధోనీ మరో అరుదైన రికార్డును బద్దులుకొట్టాడు. ఇప్పటికే ఎన్నో రికార్డులను తిరగరాసిన ధోనీ తాజాగా టీ20ల్లో అత్యధిక క్యాచ్‌లు పట్టిన వికెట్ కీపర్‌గా నిలిచాడు. వాండరర్స్ వేదికగా సౌతాఫ్రికాతో జరిగిన తొలి టీ-20లో హెన్‌డ్రిక్స్ క్యాచ్ అందుకున్న ధోని ఈ క్యాచ్‌లో 20 ఓవర్ల మ్యాచ్‌ల్లో మొత్తం 134 క్యాచ్‌లు అందుకున్న కీపర్‌గా రికార్డు సృష్టించాడు. గతంలో ఈ రికార్డు శ్రీలంక క్రికెట్ దిగ్గజం కుమార సంగక్కరా పేరిట ఉండేది. సంగక్కరా మొత్తం 194 ఇన్నింగ్స్‌లో 133 క్యాచ్‌లు అందుకోగా.. ధోని 262 ఇన్నింగ్స్‌లో 134 క్యాచ్‌లు అందుకోని ఆ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. కాగా ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 203 పరుగులు చేసింది. అనంతరం భారత బౌలర్లు చెలరేగిపోవడంతో సౌతాఫ్రికా 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 175 పరుగులు మాత్రమే చేయడంతో భారత్ 28 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ విజయంతో మూడు టీ-20ల సిరీస్‌లో భారత్ 1-0 తేడాతో ఆధిక్యంలో ఉంది. భారత్‌తో జరుగుతున్న తొలి టీ-20 మ్యాచ్‌లో భారత పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఒక్కసారిగా సూపర్‌మ్యాన్‌లా మారిపోయాడు. పాండ్యా వేసిన ఆరో ఓవర్‌లో దక్షిణాఫ్రికా ఆటగాడు మిల్లర్ షార్ట్ ఆన్ మీదుగా భారీ షాట్ కొట్టాడు. అది కచ్చితంగా సిక్స్ వెళ్లాల్సిన షాట్.. కానీ అక్కడే ఫీల్డింగ్ చేస్తున్న బుమ్రా ఒక్కసారిగా గాల్లోకి ఎగిరి బంతిని ఆపాడు.. తాను బౌండరీ లైన్‌లోకి పడే ముందే బంతికి బయటకు విసిరాడు. ఇదంతా రెప్పపాటులో జరిగిపోయింది. అయితే బంతి తన వద్దకు రాకముందే బుమ్రా బౌండరీ లైన్‌ను తగలడంతో కొత్త లా ప్రకారం దాన్ని సిక్స్‌గా అంపైర్ ప్రకటించారు. దీంతో బుమ్రా కష్టానికి ఫలితం లేకుండా పోయింది. అయినప్పటకీ బుమ్రా చేసిన ఈ అద్భుతమైన ఫీట్‌పై ప్రశంసల వర్షం కురుస్తోంది. చాలా కష్టపడి ఓ బౌండరీ ఆపేందుకు ప్రయత్నించిన అతన్ని సోషల్‌మీడియాలో పెద్ద ఎత్తున అభినందిస్తున్నారు. శిఖర్ ధావన్ బ్యాటుతో తర్వాత భువనేశ్వర్ కుమార్ బంతితో చెలరేగడంతో కోహ్లీసేన అద్భుత విజయం సాధించింది. వాండరర్స్ వేదికగా జరిగిన తొలి టీ20లో ఆతిథ్య దక్షిణాఫ్రికాను 28 పరుగుల తేడాతో చిత్తుగా ఓడించింది. 204 పరుగుల భారీ లక్ష్య ఛేదనకు దిగిన ఆ జట్టును టీమిండియా బౌలర్లు 175 పరుగులకు పరిమితం చేశారు. భువనేశ్వర్ కుమార్ 5/24 టీ20 కెరీర్‌లోనే అత్యుత్తమ గణాంకాలు నమోదు చేశాడు. అంతకుముందు ధావన్ అర్ధశతకం సాధించాడు.










మీ వంటకాలు మాకొద్దు : కోహ్లీ సేన



జోహన్నెస్‌బర్గ్ : దక్షిణాఫ్రికా పర్యటనలో ఉన్న టీమిండియా ఆ దేశ స్థానిక వంటకాలపై అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ వంటకాలు మేం తినలేమని, మాకు భారతీయ వంటకాలు కావాలని కోరడంతో దక్షిణాఫ్రికా బోర్డు భారతీయ రెస్టారెంట్ నుంచి ఫుడ్ తెప్పించే ఏర్పాటు చేసింది. ఇన్ని రోజులు ఇరు జట్లకు ఒకే క్యాటర్స్ ఆహారం అందించింది. అయతే కోహ్లి సేన భారతీయ ఫుడ్ ఇష్టపడటంతో ప్రిటోరియాలోని భారత్‌కు చెందిన గీత్ రెస్టారెంట్ నుంచి రుచికరమైన ఆహారం అందేలా చర్యలు తీసుకుంది. లోకల్ క్యాటర్ అందిస్తున్న ఫుడ్‌పై ఆటగాళ్లు సంతృప్తికరంగా లేకపోవడంతో దక్షిణాఫ్రికా బోర్డు మా రెస్టారెంట్‌ను ఎంపిక చేసింది. ఆటగాళ్లు మా ఆహారాన్ని ఇష్టంగా తీసుకుంటున్నారు. కేవలం భారత ఆటగాళ్ల, సిబ్బందికి మాత్రమే మా హోటల్ ఆహారాన్ని అందిస్తున్నాం అని రెస్టారెంట్ మేనేజర్ తెలిపారు. మిగతా వేడుకల్లో స్థానిక చెఫ్‌లను కాకుండా భారతీయ చెఫ్‌లను ఉపయోగిస్తున్నామని దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డ్ స్పష్టం చేసింది.

పోరాడి ఓడిన భారత మహిళల క్రికెట్ జట్టు



జొహానెస్‌బర్గ్: వరుసగా మూడో మ్యాచ్ నెగ్గి టీ20 సిరీస్‌ను కైవసం చేసుకోవాలన్న టీమిండియా ఆశలు నెరవేరలేదు. కీలకమైన మూడో టీ20లో దక్షిణాఫ్రికా చేతిలో భారత మహిళల క్రికెట్ జట్టు పోరాడి ఓడింది. ఐదు వికెట్ల తేడాతో హర్మన్‌ప్రీత్ సేన ఓటమి చవి చూసింది. భారత్ నిర్దేశించిన 134 పరుగుల లక్ష్యాన్ని ఆతిథ్య దక్షిణాఫ్రికా మరో 6 బంతులు మిగిలుండగానే విజయం సాధించింది. ఐదు టీ20ల సిరీస్‌లో భారత ఆధిక్యాన్ని 2-1కి తగ్గించింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా 17.5 ఓవర్లకు 133 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్ మిథాలీ రాజ్ (0) విఫలమైంది. సారథి హర్మన్‌ప్రీత్ కౌర్ (48; 30 బంతుల్లో 6x4, 2x6), స్మృతి మంధాన , వేద కృష్ణమూర్తి రాణించారు. దూకుడుగా ఆడారు. అయితే ఇస్మాయిల్ బౌలింగ్ ధాటికి టెయిలెండర్లు, మిడిలార్డర్ అంతగా రాణించలేదు. లక్ష్య ఛేదనకు దిగిన దక్షిణాఫ్రికా దూకుడుగా ఆడింది. సన్ లూస్, క్లో ట్రైయన్, డేన్ వాన్ నికెర్క్ వేగంగా ఆడి జట్టుకు విజయం అందించారు. చివర్లో టీమిండియాకు అవకాశాలు వచ్చినా అప్పటికే ఆలస్యమైంది. భారత్ మరో 20 పరుగులు చేసుంటే అవకాశాలు ఉండేవి. పూజా 2, రాజేశ్వరి గైక్వాడ్, అనుజ పాటిల్, పూనమ్ యాదవ్ తలో వికెట్ తీశారు.

పీసీబీ అంబాసడర్‌గా అక్తర్




ఇస్లామాబాద్ : పాక్ మాజీ క్రికెటర్ షోయబ్ అక్తర్ పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) బ్రాండ్ అంబాసిడర్‌గా నియమితులయ్యారు. పీసీబీ ఛైర్మన్ నజామ్ సేథీతో కలిసి అక్తర్ పనిచేయనున్నారు. అక్తర్‌ను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమిస్తున్నట్లు ఛైర్మన్ వెల్లడించారు. షోయబ్ అక్తర్‌ను ఛైర్మన్‌కు క్రికెట్ వ్యవహారాల సలహాదారుడు, పీసీబీ బ్రాండ్ అంబాసిడర్‌గా నియమిస్తున్నట్లు నజమ్ సేథీ ట్విటర్‌లో వెల్లడించారు. దీనికి వెంటనే అక్తర్ స్పందిస్తూ.. మీతో కలిసి పనిచేయడానికి ఎదురుచూస్తున్నా.. పాక్ క్రికెట్‌ను పీసీబీ మరో స్థాయికి తీసుకువెళ్తుందని ఆశిస్తున్నా. బ్రాండ్ అంబాసిడర్‌గా నాకు అవకాశం లభించడం గౌరవంగా భావిస్తున్నా. ఆటగాడిగా పాక్ జట్టుకు నేను ఏవిధంగా సేవలు అందించానో అదే రీతిలో ఇక్కడ పనిచేస్తాను అని అక్తర్ ట్వీట్ చేశారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044-

సూర్య
కలర్స్
LIFE IS A RAINBOW
features@RAINBOW
సూర్య
హైదరాబాద్
సోమవారం
19 ఫిబ్రవరి 2018

విశ్వనాథామృతం

అజరామరాలు.. కాశీనాథుని చిత్రాలు



తెలుగుచలనచిత్ర దర్శకులలో ఎవరికీ దక్కని అరుదైన పురస్కారం దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు కళాతపస్వి కె.విశ్వనాథ్‌గారికి దక్కింది. విశ్వనాథ్ సినిమాలు ఆణిముత్యాలు.. అజరామరాలు. ఆచంద్రతారార్కాలు..తెలుగుసినిమా ఉన్నంతవరకూ నిలిచిపోయే అద్భుత కళాఖండాలు.. సినిమాను కళలా చూడడమే కాకుండా సమాజంపట్ల ఓ బాధ్యతగా చూసారు . కాబట్టే సప్తపది,శుభోదయం, శుభలేఖ, శంకరాభరణం, సాగరసంగమం లాంటి చిత్రాలను తీయగలిగారు. తెలుగు సంస్కృతీ సాంప్రదాయాలను ప్రతిబింబించేలా తీసిన కాశీనాథుని సినిమాలు ప్రపంచ యవనికపై ఇప్పటికీ,ఎప్పటికీ మకుటమాణిక్యాలే. కళామతల్లి పదమంజీరాలే....ఈరోజు కళాతపస్వి పుట్టినరోజు సందర్భంగా సూర్య కలర్స్ తరఫున కూనిరెడ్డి శ్రీనివాస్ జరిపిన ప్రత్యేక ఇంటర్వ్యూ... మా పాఠకుల కోసం ..

కూనిరెడ్డి : మీరు దర్శకత్వం వహించిన చిత్రాలు అనేకం ప్రజాదరణ పొందడమే కాకుండా కళాఖండాలుగా పేరు ప్రఖ్యాతులు సాధించాయి.ఈనాటి దర్శకులలో అటువంటి స్పృహ కనిపించడంలేదు ఎందుకంటారు?

కళాతపస్వి : నాటి కన్నా నేటి సినిమా సాంకేతికపరంగా ఎంతో అభివృద్ధి చెందింది. అలాగే దర్శకులు కూడా అద్భుతమైన ప్రతిభ కనబరుస్తున్నారు. ఈనాటి దర్శకుల సత్తాను తక్కువ అంచనా వేయలేము. నేడు చాలామంది దర్శకులకు ఊహాశక్తి, మేధాశక్తి, కళలపట్ల ఆసక్తి, తీసే శక్తి సమృద్ధిగా ఉన్నాయనే నేను నమ్ముతాను...

కూనిరెడ్డి : మరి ఇరవై ఏళ్లు గడిచినా మీరు తీసిన చిత్రాల సరసన నిలిచే సినిమా ఒక్కటీ ఏ దర్శకుని నుంచి రాకపోవడానికి కారణం ఏమిటంటారు?

కళాతపస్వి : కారణాలు అనేకం. ఆనాడు మాకున్న స్వేచ్ఛ ఈనాటి దర్శకులకు లేకపోవడం వల్లకావచ్చు. ఒక దర్శకుడిగా నాకు కథలో కాని, నటుల ఎంపికలో కాని నా నిర్మాతలు నాకిచ్చిన స్వేచ్ఛవలనే అటువంటి సినిమాలు రావడానికి కారణం.

కూనిరెడ్డి : అప్పటికీ, ఇప్పటికీ వచ్చిన ఈ మార్పును మీరు ఎలా చూస్తారు?

కళాతపస్వి : కాలం.. కాలమహిమ..మారుతున్న కాలంతో పాటు మనంకూడా ప్రయాణించక తప్పదు. సినిమా అనేది ఒక కళ..కళలా చూస్తూనే సమాజం పట్ల కొంత బాధ్యత నిర్మాతలకు ఉండేది. కొద్దిపాటి వ్యాపార దృక్పథం కూడా. అయితే ఇప్పటి పరిస్థితులను గమనిస్తే సినిమా బడ్జెట్టు 50 నుంచి 100కోట్లకు పెరిగిపోవడంతో తప్పనిసరిగా నిర్మాతకు నష్టం కలగకూడదనే అభిప్రాయం దర్శకుడికి ఉండటం వలన పోటీసినిమాలు రావడం సహజం. కానీ నేటి దర్శకులకు సృజనాత్మకత లేదంటే నేను ఒప్పుకోను. నాకన్నా అద్భుతమైన సినిమాలను నిర్మించే సత్తా ఉన్న యువదర్శకులు అనేకమంది తెలుగు చిత్రసీమలో ఉన్నారు.

కూనిరెడ్డి : మీరు తీసిన సినిమాలు అటు కళాత్మకంగా ఉంటూ ఇటు కలెక్షన్ల పరంగా కూడా సక్సెస్ సాధించాయికదా.. మరి అటువంటి ప్రయత్నం నేడు జరగడం లేదెందుకని?

కళాతపస్వి : కావచ్చు. కానీ సినిమా అనేది ఒక్క దర్శకుడి నిర్ణయంమీదనే లేదు. నిర్మాత డబ్బుతోను, హీరో కెరీర్‌తోనూ ముడిపడివుంటుంది. కళాత్మకసినిమాలు తీయాలనే ఉంటుంది, నటించాలనేఉంటుంది. కానీ ఎక్కడో చిన్న అనుమానం మొలుస్తుంది. ప్రేక్షకుల ఆదరణకు నోచుకుంటుందా.. అనాటి ప్రేక్షకుల నాడికి నేటికీ చాలా తేడా ఉన్నదికదా..ఇలా అనేక అనుమానాల నడుమ సాహసం చేయలేక పోవచ్చు.

కూనిరెడ్డి : విశ్వనాథ్‌గారూ.. మీరు తీసిన సినిమాల్లో సాహిత్యానికి పెద్దపీట వేస్తుంటారు.. స్వాతికిరణం సినిమాలో "సున్నిపిండిని నలిచి చిన్నారిగా మలిచి సంతసాన మునిగిందా సంతులేని పార్వతి..సుతుడన్న మతిమరిచి శూలాన మెడవిరిచి పెద్ద రికం చూపే చిచ్చుకంటి పెనిమి టి.." ఆ సందర్భంలో ఆపాట ఎంత అర్థాన్ని ఇస్తుందో.. ఆ పాట పుట్టుక చెబుతారా...?

నేడు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత కళాతపస్వి కె.విశ్వనాథ్‌పుట్టినరోజు

కళాతపస్వి : నిజానికి ఆ రచ యిత గొప్పతనం అది. సిరివెన్నె ల సీతారామశాస్త్రిగారు ఆ సందర్భంలో ఆపదాలు పొందికతో పాటను అల్లడం ఆయన సాహి తీవైభవం అని చెప్పాలి. సీతా రామశాస్త్రి రాసిన అత్యద్భు తమైన పాటల్లో ఇదొకటి. సాహితీశిఖరం సిరివెన్నెల సీతారామశాస్త్రి.

కూనిరెడ్డి : సాహిత్యాభిలాష మెండుగా ఉన్న అనేక మంది దర్శకులున్నారు. కానీ మీ సిని మాలలో సాహిత్యం మరే ఇతర సినిమాలలో అదే రచ యితలైనా అంత హృద్యంగా రాకపోవడంపై ఏమంటారు?

కళాతపస్వి : అంతా ఆ పరమేశ్వరుని కృప అంటాను. సన్నివేశాన్ని, ఆపాత్రల పరిస్థితిని వివరించి కథకు అనుసంధానించి పాటను రాయమని కోరితాను. అందుకు తగ్గట్టుగా వేటూరి, సీతారామశాస్త్రి లాంటి వారు వారి ప్రతిభతో నాపాటలకు జీవంపోశారు అంతే.

కూనిరెడ్డి : స్వాతిముత్యం సినిమాలో నిర్మల చనిపోయిన సన్నివేశంలో అందరూ విలపిస్తుంటే.. కమల్‌హసన్ మాత్రం తనకు కలిగిన గాయాన్ని చూసుకుంటూ రాధికను ఉద్దేశించి చిట్టీ..ఆకలివేస్తుంది అన్నంపెట్టు అంటాడు... ఆపాత్ర చిత్రీకరణలో అదొక శిఖరసన్నివేశం.. అంతసున్నితమైన ఆలోచన ఎలా మీ మనసుకు తట్టింది?

కళాతపస్వి : ఏమనిషైనా ఒక బాధకు ఏడుస్తాడు.. తొలిరాత్రికి ఉబలాటపడతాడు.. కానీ స్వాతిముత్యంలో కమల్‌హసన్ ఆ బాధలకీ, ఉబలాటాలకీ దూరం అని చెప్పడమే నాఉద్దేశ్యం. ఆపాత్రకు కమల్ పూర్తి న్యాయం చేయడం సినిమాకు మంచి పేరును సంపాదించిపెట్టింది.

కూనిరెడ్డి : సూత్రధారులు సినిమాలో కలక్టరు అయిన కొడుకు ఊరేగింపుగా వస్తుంటే తల్లి సుజాత తన భర్త అక్కినేనిని గదిలోనికి తీసుకెళ్లి తలుపు గడియపెట్టి 'ఎంత మంచి కొడుకును ఇచ్చావయ్యా' అంటూ నుదుటిపై ముద్దు పెట్టుకుంటుంది.. ఇలాంటి ఆనందాన్ని అలా పంచుకుంటే బాగుంటుందని ఎలా అనిపించింది మీకు?

కళాతపస్వి : కొడుకు ప్రయోజకుడు అవ్వగానే కొడు కుని దగ్గరకు తీసుకుని ఆనందంతో పొంగిపోవడం అనేది సహజంగా జరిగేవే.. కానీ అటువంటి కొడుకు ను ఇచ్చిన భర్తను ఎందుకు మెచ్చుకోకూడదు అనిపిం చింది.. అంతే...





కళాతపస్వితో కూనిరెడ్డి

అరుదైన రికార్డులు, రివార్డుల కళాతపస్వి

శంకరాభరణం, సప్తపది, సాగరసంగమం, స్వాతిముత్యం, శ్రుతిలయలు, స్వరాభిషేకం సినిమాలకు వివిధ శాఖలలో జాతీయ అవార్డులు పొందాయి. ఆరుసినిమాలకు జాతీయ అవార్డులు పొందిన ఏకైక తెలుగు దర్శకుడిగా చరిత్ర సృష్టించారు కళాతపస్వి. ఎన్టీఆర్, ఏఎన్ఆర్,కృష్ణ, శోభన్‌బాబు, కృష్ణంరాజు ఆనాటి అందరి పెద్ద హీరోలతోనూ సినిమాలు చేసి తరువాతి తరం చిరంజీవి, వెంకటేష్‌లతో హిట్‌లు అందించి రెండు తరాల హీరోలతో పనిచేసిన ఘనత వహించిన దర్శకుడు విశ్వనాథ్.



నలభై ఏళ్ల సీతామాలక్ష్మి *(1978 – 2018)*

విశ్వనాథుని సీతామాలక్ష్మి సినిమా ఓ ఆణిముత్యం. అనేక ప్రశంసలు పొందింది. అవార్డులు,రివార్డులు స్వీకరించింది. విశ్వనాథుని చిత్రాలలో సీతామాలక్ష్మి ఒక ప్రత్యేకమైన సినిమా. సినిమా నేపథ్యంలో వచ్చిన సినిమా. అన్ని సూపర్‌హిట్ పాటలతో అలరించిన సినిమా. తాళ్లూరి రామేశ్వరిని హీరోయిన్‌గా పరిచయం చేసిన సినిమా. వేటూరిగారి రచన, మామ మహదేవన్ స్వరాలు వెరసి అద్భుతాలు సృష్టించిన పాటలు. మావిచిగురు తినగానే, నువ్విట్టా నేనిట్టా, పదేపదే పాడుతున్నా, సీతాలు సింగారం, ఏపాట నేపాడనూ పాటలు ప్రపంచంలో ప్రతీ తెలుగువారి మనసును దోచుకున్న గీతాలు. ఇప్పటికీ నలభైఏళ్ల సీతామాలక్ష్మి పాటలు వింటూ తన్మయం చెందని తెలుగువారుండరు. చంద్రమోహన్, తాళ్లూరిరామేశ్వరి,తులసి వీళ్లనటన మరువలేనిది. అన్ని రకాల ప్రేక్షకుల్ని మెప్పించిన సినిమా. సినిమా ఆద్యంతం ఎంతో ఉత్కంఠతో సాగిన సినిమా. ఇన్ని విలువలు కలిగిన సినిమాకు ఎన్నో మెప్పులు పొందడం ఏమంత అతిశయోక్తికాదు. ఆ గొప్పతనం అంతా కాశీనాథుని విశ్వనాథునికి దక్కుతుంది. కొత్తదనానికి స్వీకారం చుట్టి అప్పటివరకూ మూసకథలతో వస్తున్న సినిమాలకు స్వస్తి చెప్పి సినిమా గతిని ఓ మలుపు తిప్పిన చిత్రరాజం సీతామాలక్ష్మి.

కె.విశ్వనాథ్ దర్శకత్వం వహించిన సినిమాలు

తెలుగులో 40 సినిమాలు..
హిందీలో 10 సినిమాలు..
తమిళంలో 2 సినిమాలు..
మళయాళంలో 1 సినిమాకు దర్శకత్వం వహించారు.

50 సినిమాలకు పైగా దర్శకత్వం చేసి అర్ధ శత చిత్రాల దర్శకుల జాబితాలో చేరిన ఘన కీర్తి పొందిన దర్శకదిగ్గజం, కళాతపస్వి కె.విశ్వనాథ్. దర్శకత్వ బాధ్యతలను నిర్వహిస్తూ నటనలో కూడా రాణించిన ఏకైక దర్శకుడు పద్మశ్రీ కె. విశ్వనాథ్. స్వీయ దర్శకత్వంలో నటించడం చాలా మంది దర్శకులు చేయడం పరిపాటి. కానీ ఫలానా పాత్రకు విశ్వనాథ్ గారు మాత్రమే న్యాయం చేయగలరనే నమ్మకంతో ఇటు తెలుగు, అటు తమిళ సినిమాలలో అనేక భారీ హిట్ చిత్రాలలో నటించి మెప్పించిన రఘుపతివెంకయ్య అవార్డు గ్రహీత మన కాశీనాథుని విశ్వనాథ్.





